విప్రోలో 450 మంది ఫ్రెషర్ల తొలగింపు

లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 170 | విజయవాడ, ఆదివారం 22 జనవరి 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 22 January 2023 | Rs

సామ్యవాద రాజ్య వ్యవస్థాపకుడు, కమ్యూనిస్టు మహాశయుడు విఐ లెనిన్ వర్ధంతి సందర్భంగా విజయవాడలోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు

(వార్త 2లో)

దండిగా నిల్వలు

దొరకని ఎరువు

- రబీలో వింత పరిస్థితి
- అంతర్జాతీయంగా ధరలు తగ్గుముఖం
- సబ్సిడీలకు కేంద్రం కోత పెడుతుందన్న భయం
- సరఫరాను డౌన్‌సైజ్ చేస్తున్న కంపెనీలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఎరువుల విషయంలో రబీలో వింత పరిస్థితి నెలకొంది. నిల్వలు దండిగా ఉన్నాయని ఒక వైపు ప్రభుత్వం చెబుతుండగా ఇంకో వైపు అదనుకు రైతులకు కావాల్సిన ఎరువు అందుబాటులో ఉండట్లేదు. రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)లో తగినంతగా అన్ని ఎరువుల నిల్వలూ ఉన్నాయని చెబుతుండగా, క్షేత్ర స్థాయిలో చాలా చోట్ల అందుకు పూర్తి భిన్నంగా నిల్వలు నిండుకున్నాయి. రబీ పంటల సాగు జనవరి మూడోవారం పూర్తయినా ఏమంత పుంజుకోలేదు. ఈ మారు సేద్యం ఆలస్యమైంది. ఇప్పటికి 56 శాతం విస్తీర్ణంలోనే పంటలు సాగయ్యాయి. పంటల సాగు అస్తుబిస్తుగా ఉండగా ఎరువులకు కటకట ఏర్పడటం కొత్త ధోరణి.

రాయితీ తగ్గిస్తే నష్టం

కరోనా ప్రభావంతో రెండేళ్ల నుంచి అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ఉత్పత్తికి ఉపయోగించే ముడి వస్తువుల ధరలు పెరిగాయి. మన దేశం చాలా మట్టుకు ముడిసరుకులను, డిఎపి వంటి ఎరువుల్లో ఎక్కువ భాగాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. మన ప్రభుత్వ, సహకార సంస్థల్లో ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ ఆ సంస్థల సామర్థ్యాన్ని తగ్గించి, మూసేసిన వాటిని తెరవకుండా, కేంద్ర ప్రభుత్వం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతోంది. దాంతో ఎరువుల ధరలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ధరలకనుగుణంగా కేంద్రం సబ్సిడీలు భరించట్లేదు.

ఒక్క యూరియాకే ఒక మేరకు సబ్సిడీ, ధరల నియంత్రణ ఉంది. డిఎపికి ఒక స్థాయిలో సబ్సిడీ కొనసాగిస్తోంది. కాంప్లెక్స్‌లకు పోషకాధారిత సబ్సిడీ (ఎన్‌బిఎస్) అమలు చేస్తూ, పెరిగిన ధరలతో సమానంగా కాకుండా ఎప్పటికప్పుడు నిష్పత్తి కొలతల ఆధారంగా రాయితీ నిర్ణయిస్తోంది. సబ్సిడీలను కంపెనీలకు నేరుగా ఇవ్వకుండా నగదు బదిలీ (డిబిటి) తెచ్చి ఏ రోజు అమ్మకాలకు ఆ రోజు సబ్సిడీ నిధులను కంపెనీలకు జమ చేస్తోంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా ధరలు తగ్గుముఖం పట్టడంతో ఎరువుల ధరలు తగ్గే సూచనలు కనిపిస్తున్నాయని, ఏప్రిల్ నాటికి ఇప్పుడున్న ధరల కంటే తగ్గుతాయని మార్కెట్ అంచనాలున్నాయి. ధరలు తగ్గడంతో కేంద్రం తానిచ్చే సబ్సిడీలను తగ్గించుకునే అవకాశం ఉంది. అధిక ధరలకు దిగుమతి చేసుకొని, ఉత్పత్తి చేస్తే, ఒకవేళ ప్రభుత్వం సబ్సిడీ తగ్గిస్తే, తాము నష్టపోవాల్సి వస్తుందని కంపెనీలు సరఫరాను తగ్గిస్తున్నాయని తెలుస్తోంది. అందుకే కృష్ణపట్నం, కాకినాడ, ఇత్యాది పోర్టుల్లో నిల్వలు పెట్టి కూడా సరిగ్గా సరఫరా చేయట్లేదని సమాచారం.

ఆర్‌బికెలదో సమస్య

ఆర్‌బికెలలో ఎరువులు విక్రయిస్తున్నారు. ప్రతి కేంద్రంలో కనీసం 5 టన్నుల స్టాక్స్ ఉండాలని నిర్దేశించారు. కాగా ఎపి మొత్తం ఎరువుల వినియోగంలో ఆర్‌బికెలలో అమ్మేది మహా అయితే 10-20 శాతం. యూరియా కేటాయింపుల్లో ఎక్కువ వాటా ఆర్‌బికెలు తీసుకోవడంతో ప్రైవేటు వ్యాపారులు గుర్రుగా ఉన్నారు. డిఎపి, కాంప్లెక్స్ ధరలు పెరగడంతో రైతులు ఏదోక ఎరువు వేయాలని తక్కువకు లభించే యూరియా బాట పడుతున్నారు. ఇంతకాలం కంపెనీల ఒత్తిడితో ఏ ఎరువుకు డిమాండ్ ఉంటే దానికి అవసరం లేకపోయినా ఇతర ఎరువులను కంపెనీలు రైతులకు బలవంతంగా అంటగడుతున్నాయి. యూరియాకు డిమాండ్ ఉండటంతో ఇతర ఎరువులను లింక్ పెట్టి లాభాలు సంపాదించాలని చూస్తున్నాయి. ప్రభుత్వం ఆర్‌బికెలలో యూరియా అమ్ముతుండటంతో ఎరువులకు కృత్రిమ కొరత సృష్టించి రేట్లు పెంచేస్తున్నారు. ఇదిలా ఉండగా, పై నుంచి సరైన పర్యవేక్షణ లేక ఆర్‌బికెలలో డిబిటి సరిగ్గా నడవట్లేదు. అమ్మకాల తాలూకు అమౌంట్ మార్క్‌ఫెడ్‌కు సకాలంలో చేరట్లేదు. దాంతో కంపెనీలు ఆర్‌బికెలకు ఎరువులను సరిగ్గా సరఫరా చేయట్లేదు.

నేతాజీ వామపక్షవాది!

- లబ్ధిపొందేందుకు ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి కుట్ర
- బోస్ కుమార్తె అనిత

కోల్‌కతా : నేతాజీ వామపక్ష వాది అని, ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి ఆలోచనా ధోరణితో ఎన్నటికీ ఆయన సిద్ధాంతాలు కలవబోవని నేతాజీ కుమార్తె అనితా బోస్ స్పష్టం చేశారు. ఈనెల 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని కోల్‌కతా నగరంలో ఘనంగా నిర్వహించాలన్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నిర్ణయం నేపథ్యంలో ఆమె స్పందించారు. తన తండ్రి పేరుతో లబ్ధిపొందేందుకే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ సైద్ధాంతిక భావజాలం, నేతాజీ లౌకికవాద భావాలు, సమగ్రతా తత్వం ఈ రెండూ వేర్వేరు ధృవాలని, అవి ఎన్నటికీ కలవబోవని ఆమె పేర్కొన్నారు. సిద్ధాంతాలకు సంబంధించినంత వరకు చూసినట్లైతే, నేతాజీ భావజాలంతో బాగా కలిసేది కాంగ్రెస్ భావజాలమేనని ఆమె అన్నారు. నేతాజీ పేర్కొన్నట్లుగా అన్ని మతాలను గౌరవించాలన్న ఆలోచనను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతిబింబించడం లేదని ఆమె విమర్శించారు. ఆయన హిందూ మతస్తుడైనా ఇతర విశ్వాసాలను గౌరవించే వారన్నారు. వివిధ మతాలకు చెందిన వారి మధ్య ఫలప్రదమైన సహకారం వుండాలని ఆయన ఎప్పుడూ అభిలషించేవారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు ఎన్నడూ ఈ ధోరణిని ప్రదర్శించలేదన్నారు. "ఒక్క మాటలో చెప్పాలంటే వారు మితవాదులు, నేతాజీ వామపక్ష వాది." అని అనితా బోస్ జర్మనీ నుండి పిటిఐతో ఫోన్‌లో మాట్లాడుతూ చెప్పారు.

'జెన్‌కో' పోరాటానికి ఏడాది

- పరిరక్షణ కోసం ఎంతటి పోరాటమైన చేస్తాం
- బహిరంగ సభలో వక్తలు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

జెన్‌కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటం ఏడాదికి చేరుకుంది. పరిరక్షణ పోరాటం శనివారం నాటికి 365 రోజులకు చేరుకుంది. ఏడాది కాలంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నా స్పందించని ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం కార్మికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలోని శ్రీ దామోదర సంజీవయ్య థర్మల్ విద్యుత్తు కేంద్రం ప్రధాన గేటు వద్ద ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఎపి జెన్‌కో గేటు వద్ద మానవహారం నిర్వహించారు. ఎపి జెన్‌కో థర్మల్ ప్రాజెక్టును కాపాడుకుంటామని, ప్రయివేటీకరణ నిర్ణయం నిలుపుదల చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, నిర్వాసితులకు పరిహారం అందించాలని, స్థానికులకు మిగతా 2లో

జెన్‌కో కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న నాయకులు

జీవితాంతం పోరాడుతూనే ఉంటా

- డిసిడబ్ల్యు ఛైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్
- దాడి కేసులో నిందితుడికి బెయిల్!

న్యూఢిల్లీ : ఎవరూ తన గొంతు నొక్కలేరని, జీవితాంతం పోరాడుతూనే ఉంటానని ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్ ట్వీట్ చేశారు. తన గురించి బిజెపి నేతలు చేస్తున్న ట్వీట్లపై శనివారం ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "నా గురించి నీచమైన అసత్యాలు చెప్పడం ద్వారా నన్ను భయపెట్టాలనుకున్న వారికి ఒక విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నాను. ఈ చిన్న జీవితంలో చాలా పెద్ద పనులే చేశాను, నాపై చాలా దాడులే జరిగాయి. అయినా అవేవీ నన్ను నిలువరించలేకపోయాయి. దాడి జరిగిన ప్రతిసారీ నాలో జ్వాల రేగుతుంది, నన్ను మరింత బలోపేతం చేస్తుంది. ఎవరూ నా వాణిని అణచివేయలేరు, జీవితాంతం పోరాడుతూనే వుంటా" అని స్వాతి ట్వీట్ చేశారు. స్వాతిపై దాడి కేవలం డ్రామా అని, నిందితుడు ఆప్ సభ్యుడని, ఢిల్లీ పోలీసులను అప్రతిష్టపాల్జేసే ఉద్దేశంతోనే బూటకపు స్టింగ్ ఆపరేషన్‌కు పాల్పడ్డారని బిజెపి నేత షాజియా ఇల్మి ట్వీట్ చేశారు. దీనిపై స్వాతి ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మహిళల భద్రత అనే తీవ్రమైన అంశంపై ఇలాంటి చవకబారు రాజకీయాలు సరైనవేనా అని ట్విట్టర్‌లో ప్రశ్నించారు.

నిందితుడికి బెయిల్

మహిళల భద్రతపై క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళ్లిన ఢిల్లీ మహిళా కమిషన్ (డిసిడబ్ల్యు) ఛైర్‌పర్సన్ స్వాతి మాలీవాల్‌పై దాడి చేసిన కేసులో నిందితుడు హరీష్ చందర్‌కు ఒక్క రోజు వ్యవధిలోనే ఢిల్లీ కోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. ఈ నెల 19న ఆమెను వేధింపులకు గురిచేసి, కారు అద్దాల్లో చేయి ఇరికించి 15 మీటర్ల మేర ఈడ్చుకెళ్లడంతో నిందితుడిపై స్వాతి ఫిర్యాదు చేయగా, కేసు నమోదైంది. దేశవ్యాప్తంగా ఈ కేసు సంచలనం సృష్టించినప్పటికీ కేంద్ర హోం శాఖ పరిధిలో ఉన్న పోలీసులు కావాలనే బెయిల్ ఇచ్చేందుకు వీలైన కేసులు నమోదు చేశారని పలువురు విమర్శిస్తున్నారు. సెక్షన్ 354 (మహిళలపై దాడులు లేదా నేరపూరిత శక్తిని ఉపయోగించడం) మినహా నిందితుడిపై నమోదైన మిగిలిన అభియోగాలన్నీ బెయిల్ ఇచ్చేందుకు వీలైనవని సాకేత్ కోర్టు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సంఘమిత్ర తెలిపారు.

రావిపూడి కన్నుమూత

ప్రజాశక్తి- ఇంకొల్లు రూరల్ (బాపట్ల జిల్లా)

హేతువాద, ఉద్యమ నేత రావిపూడి వెంకటాద్రి (101) శనివారం తుది శ్వాస విడిచారు. వయోభారంతో చీరాలలో ఆయన కన్నుమూశారు. ఆదివారం ఉదయం ఇంకొల్లులోని రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్‌లో సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచనున్నారు. అనంతరం ఆయన స్వగ్రామం నాగండ్లలో అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. 1922లో బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో జన్మించిన రావిపూడి 1940లో త్రిపురనేని రామస్వామి రచించిన సాంబుకవాదాన్ని చదివి హేతువాద ఆలోచనల వైపు మళ్లారు. సైన్స్, మతం, హేతువాదం, మార్క్సిజం, భౌతికవాదం, నాస్తికత్వం, ఇతర విషయాలపై తెలుగులో విస్తృతంగా రచనలు రాశారు. హేతువాది తెలుగు మాస పత్రికను స్థాపించి ప్రస్తుతం ఆ పత్రికకు చైర్మన్‌గా ఉన్నారు. హేతువాదం అనే శీర్షికతో హేతువాదంపై పుస్తకం రాసిన మొదటి రచయిత ఆయనే. రావిపూడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆయన భార్య గతంలోనే చనిపోయారు.

అందరినీ మోసం చేసి.. కొందరికే అభివృద్ధి!

- బిజెపిపై కాంగ్రెస్ ఛార్జిషీట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అందరినీ మోసం చేసి, ఎంపిక చేసిన కొందరికే అభివృద్ధి ఫలాలను మోడీ ప్రభుత్వం అందజేస్తోందని కాంగ్రెస్ ఛార్జిషీట్‌లో పేర్కొంది. రాహుల్ గాంధీ ఆధ్వర్యాన గత ఏడాది సెప్టెంబర్ 7న మొదలై ఈ నెల 30తో ముగియనున్న 'భారత్ జోడో యాత్ర' సందేశాన్ని ఇంటింటికి చేరవేసేందుకు కాంగ్రెస్ పార్టీ 'హాథ్ సే హాథ్.. జోడో అభియాన్' ప్రచారాన్ని చేపట్టనుంది. ఇందుకు సంబంధించిన లోగోతో పాటు, కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలపై ఛార్జిషీట్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎఐసిసి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, పార్టీ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్) జైరామ్ రమేష్ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది తొమ్మిది రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని బిజెపిని లక్ష్యంగా చేసుకున్న కాంగ్రెస్ 'హాథ్ సే హాథ్ జోడో యాత్ర' పేరుతో ఈనెల 26 నుంచి రెండు నెలల పాటు చేపట్టబోయే ప్రజా కార్యాచరణ వివరాలను తెలిపారు. "ప్రజలను అంధకారంలో ఉంచి, తన వ్యాపార మిత్రులకు లబ్ధి చేకూర్చడమే మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న పాలనా నమూనా. తొమ్మిదేళ్లలో భారతీయులు అబద్ధపు హామీలను, చెలరేగుతున్న మత ఉద్రిక్తతలను చూశారు. రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరిగింది. జవాబుదారీతనం అసలే లేదు." అని ఛార్జిషీట్‌కు సంబంధించి కాంగ్రెస్ ట్విట్టర్‌లో పేర్కొంది. బిజెపిపై విమర్శలను సవివరంగా ఆ పోస్టులో వెల్లడించింది. "సబ్ కా సాత్, సబ్ కా వికాస్" అంటూ బిజెపి ఇచ్చిన నినాదాన్ని మారుస్తూ కాంగ్రెస్ "కుఛ్ కా సాత్, 'కుఛ్ కా వికాస్ (ఎంపిక చేసిన కొద్దిమందికే అభివృద్ధి) అని వ్యాఖ్యానించింది. "సబ్‌కే సాత్ విశ్వాస్‌ఘాత్" (ప్రతి ఒక్కరినీ మోసం చేయడం) బిజెపి నైజం అని పేర్కొంది. "ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడానికి మోడీ ఢిల్లీకి ఒక వ్యాపారవేత్త ప్రైవేట్ జెట్‌లో వెళ్లారు. 2014 నుంచి ఆ వ్యాపారవేత్త సంపద 50 రెట్లు పెరిగింది" అని తెలిపింది. మొత్తంగా దేశ సంపదలో 64శాతం దేశంలో అగ్ర భాగంలో వున్న 10శాతం మంది సంపన్నుల వద్దే పోగుపడిందని విమర్శించింది. మోడీ మిత్రులకు చెందిన దాదాపు రూ.72 వేల కోట్ల రుణాలు రద్దు చేశారని, అదేసమయంలో రైతులకు చెందిన ఒక్క రుణం కూడా రద్దు కాలేదని కాంగ్రెస్ గుర్తు చేసింది. నిరుద్యోగం, రైతుల ఇబ్బందులు, భద్రతా పరంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పెరుగుతున్న దారిద్ర్యం, వీటన్నింటికీ బిజెపి ప్రభుత్వం, దాని పాలనే కారణమని విమర్శించింది. ఆకలి సూచీ, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సూచీ సహా పలు అంతర్జాతీయ ర్యాంకింగ్‌లలో మోడీ హయాంలో మనదేశం దిగజారిందని కాంగ్రెస్ విమర్శించింది. దేశ సరిహద్దుల్లో చైనాతో ఉద్రిక్తతలపై విమర్శిస్తూ, 20వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని వారు స్వాధీనం చేసుకోగా, ఎవరూ అతిక్రమించలేదని ప్రధాని చెప్పారని పేర్కొంది.

మోడీ ప్రభుత్వ విధానాలపై కాంగ్రెస్ ఛార్జిషీట్‌ను విడుదల చేస్తున్న జైరామ్ రమేష్, కెసి వేణుగోపాల్ తదితరులు

30న కేంద్ర కార్మిక సంఘాల భేటీ

- కేంద్ర విధానాలపై పోరాటమే లక్ష్యం
- ఐక్య కార్యచరణ రూపొందిస్తాం
- విలేకరుల సమావేశంలో తపన్‌సేన్

శ్యామల్ చక్రవర్తి నగర్ నుంచి
ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటమే లక్ష్యంగా ఈ నెల 30 వ తేది కేంద్ర కార్మికసంఘాలు సమావేశం కానున్నట్లు సిఐటియు అఖిలభారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ తెలిపారు. సిఐటియు అఖిలభారత మహాసభ సందర్భంగా బెంగళూరులోని శ్యామల్ చక్రవర్తి నగర్ (ప్యాలెస్ గ్రౌండ్) మీడియా పాయింట్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీలో జరగనున్న ఈ సమావేశంలో ఐక్య కార్యచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు మేలు చేకూర్చేలా రైల్వే, ఇన్సూరెన్స్, విద్యుత్తు, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణకు పూనుకుంటోందని అన్నారు.

దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేయనున్నట్లు చెప్పారు. వ్యవసాయ వ్యతిరేక నల్లచట్టాలను తిప్పికొట్టిన రైతాంగం స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కార్మికుల పనివిధానంలోనూ తేడా వచ్చిందని, పర్మినెంట్ కార్మికుల స్థానాల్లో కాంట్రాక్టు, ట్రైనీ ఎంప్లాయిమెంట్ విధానం అమల్లోకి వచ్చిందని తెలిపారు. లేబర్ కోడ్ల రద్దు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని, పిడిఎస్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఐక్యపోరాటాలు రూపొందించనున్నట్లు తెలిపారు. నయా ఉదారవాద, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు సమరశీల పోరాటం చేస్తుందని చెప్పారు. కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ ఐదో తేదీన ఢిల్లీలో మజ్దూర్‌కిసాన్ ఏక్తా మార్చ్‌ని జయప్రదం చేయాలని కోరారు. యుఎస్‌ఎ, యూరప్ తదితర దేశాల్లో ప్రయివేటీకరించబడిన సంస్థలను తిరిగి ప్రభుత్వ రంగంలోకి మార్చాలని ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సోషలిస్టు ప్రభుత్వాలు ఏర్పడే చోటసామ్రాజ్యవాదం వాటిని కూల్చేసే ప్రయత్నాలు చేస్తోందన్నారు. చైతన్యవంతమైన ప్రజలు సామ్రాజ్యవాద ఎత్తుగడలను తిప్పికొడుతున్నారన్నారు.

విస్తారంగా చర్చలు

శనివారం నాడు మహాసభ ప్రతినిధులు నాలుగు కమిషన్లుగా ఏర్పడి వివిధ అంశాలపై చర్చించారు. ఆధునిక ఉత్పాదక రంగంలో కార్మికులను సంఘటితం చేయడం, భారతదేశంలో కార్మికుల అంతర్గత వలసలు, నయా ఉదారవాదం-కోవిడ్ సంక్షోభం, వ్యవస్థీకరణ సవాళ్లు, ఉపాధి విధానంలో వచ్చిన మార్పులు, కార్మికుల ఇక్కట్లు, కార్మికవర్గంపై మతోన్మాద ప్రభావం అనే అంశాలపై ఈ కమిషన్లు చర్చలు జరిపాయి. ఈ చర్చల్లో 200 మందికి పైగా పాల్గొన్నారు. మరోవైపు మహాసభ చర్చల్లో వివిధ రాష్ట్రాల, ఫెడరేషన్లకు చెందిన 58 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని తపన్‌సేన్ తెలిపారు.

న్యూజిలాండ్ ప్రధానిగా క్రిస్ హిప్‌కిన్స్

వెల్లింగ్టన్ : న్యూజిలాండ్ దేశ కొత్త ప్రధానమంత్రిగా క్రిస్ హిప్‌కిన్స్ ఎన్నిక దాదాపు ఖరారైంది. ప్రస్తుత ప్రధాని జెసిండా ఆర్డెన్స్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికార లేబర్ పార్టీ నాయకుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా పార్టీకి చెందిన ఎంపీ, మాజీ మంత్రి హిప్‌కిన్స్ మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఆయన నామినేషన్‌కు ఆదివారం జరిగే సమావేశంలో పార్టీ ఎంపీలు మద్దతు తెలియజేయాల్సి వుంది. బరిలో ఎవరూ లేకపోవడం, ఒకే ఒక నామినేషన్ రావడంతో తదుపరి ప్రధానిగా 44 ఏళ్ల హిప్‌కిన్స్ ఎన్నికైనట్లు లేబర్ పార్టీ ప్రకటించింది. దీంతో ఆయన దేశ 41వ ప్రధానిగా త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 14న జరుగనున్న సాధారణ ఎన్నికలకు ఆయన సారథ్యం వహించనున్నారు.

లోటు ప్రభుత్వమే భరిస్తుంది

- అభ్యంతరాలను లోతుగా పరిశీలిస్తాం : జస్టిస్ నాగార్జున రెడ్డి
- ముగిసిన ఎపిఇఆర్‌సి అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన లోటును ప్రభుత్వమే భరిస్తుందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి) చైర్మన్ జస్టిస్ సివి నాగార్జున రెడ్డి వెల్లడించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదించిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై మూడు రోజుల పాటు ఆన్‌లైన్‌లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ శనివారంతో ముగిసింది. ఏఆర్‌ఆర్‌పై వచ్చిన అభ్యంతరాలు, అభిప్రాయాలపై డిస్కంల సిఎండిలు కె సంతోషరావు, జె పద్మజనార్ధన రెడ్డి సమాధానం చెప్పారు. అనంతరం రాష్ట్రప్రభుత్వ ప్రకటనను ఇంధన శాఖ ఉపకార్యదర్శి బివిఎపి కుమార్ రెడ్డి చదివి వినిపించారు. ముగింపు సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ అభ్యంతరదారుల కోరిక మేరకు ఆదాయలోటును భరించేందుకు ప్రభుత్వమే ముందుకొచ్చిందన్నారు. అభ్యంతర దారులు లేవనెత్తిన అంశాలన్నింటినీ లోతుగా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. కమిషన్ పరిధిలో లేనివాటిపై తమ సలహాలు, సూచనలు అందిస్తామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ఇక నుంచి కూడా వర్చువల్ విధానంలో జరుగుతుందని, ఇందులో మరో మాటకు తావులేదని స్పష్టం చేశారు. భౌతిక విధానం కంటే వర్చువల్ విధానమే మెరుగైందనే అభిప్రాయానికి కమిషన్ వచ్చిందన్నారు.

సబ్సిడీ విద్యుత్ భరిస్తాం: ఇంధన శాఖ ఉప కార్యదర్శి

విద్యుత్ చట్టం-2003కు లోబడి ఆయా రంగాల వినియోగదారులకు సబ్సిడీపై విద్యుత్‌ను అందించేందుకు అవసరమైన నిధులను అందించేందుకు రాష్ట్రప్రభుత్వం మిగతా 2లో

శాసన, న్యాయ వ్యవస్థ మధ్య సామరస్యం ఉండాలి

- స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసన, న్యాయ వ్యవస్థల మధ్య సామరస్య సంబంధాలు ఉండాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఈ నెల 11, 12 తేదీల్లో రాజస్థాన్‌లో జరిగిన అఖిల భారత శాసనసభాధిపతుల సమావేశంలో ఆయన ప్రసంగ పాఠాన్ని స్పీకర్ కార్యాలయం శనివారం విడుదల చేసింది. శాసన, న్యాయ వ్యవస్థలు స్వీయ నియంత్రణతో, దిద్దుబాటుతో ముందుకెళ్తే స్నేహపూర్వక సంబంధాలు కష్టమేమీ కాదని ఆయన పేర్కొన్నారు. 'అధికారాల విభజన సూత్రం' అనేది రాజ్యాంగ మౌలిక స్వభావంలోనే ఉందని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాన్ని మూడు విభాగాలుగా విభజించి, ఒక విభాగం మరోదాని అధికారాల్లోకి చొరబడకుండా రాజ్యాంగంలో స్పష్టమైన నిర్దేశాలు ఉన్నాయని తెలిపారు. న్యాయస్థానాలు తీసుకొనే కొన్ని నిర్ణయాలు రాజ్యాంగం నిర్దేశించిన 'అధికార విభజన సూత్రాన్ని' మించిన ఉండటాన్ని అర్థం చేసుకోవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. కానీ న్యాయస్థానాలు ప్రవేశపెట్టిన 'సమ్మిళిత సభా పరీక్ష (కాంపోజిట్ ఫ్లోర్ టెస్ట్)' అనే సూత్రం ద్వారా జోక్యాన్ని నివారించిన ఉదంతాలు అనేకమున్నాయని గుర్తు చేశారు. స్వేచ్ఛను పరిరక్షించేదిగా, పౌరుల హక్కులను కాపాడేదిగా న్యాయవ్యవస్థను స్వతంత్రయుతంగా, నిష్పాక్షికంగా ఉంచేందుకు రాజ్యాంగం తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. అయితే రాజ్యాంగ పరిధికి లోబడి పార్లమెంటుకు, రాష్ట్రాల శాసనసభలకు ఉన్న 'సర్వోన్నత' పరిధి విషయంలో గందరగోళం ఉండాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

విశాఖ ఎక్స్‌ప్రెస్‌కు విశేష స్పందన

- దక్షిణ మధ్య రైల్వే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సికింద్రాబాద్ - భువనేశ్వర్ - సికింద్రాబాద్ -విశాఖ ఎక్స్‌ప్రెస్ కోచ్ కంపోజిషన్ మార్పుచేసి వాటి స్థానంలో ఎల్‌హెచ్‌బి కోచ్‌లను జత చేయడంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని దక్షిణ మధ్య రైల్వే శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. జనవరి 19న 145 శాతం, 20న 148 శాతం, 21న 143 శాతం మేర సీట్ల భర్తీ నమోదైనట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి ఇప్పటికే 60 శాతం రిజర్వేషన్ బుకింగ్ పూర్తయిందని పేర్కొంది. ఎల్‌హెచ్‌బి కోచ్‌ల్లో ప్రయాణ అనుభవం బాగుందని ప్రయాణీకుల నుంచి భారీ ఎత్తున ప్రశంసలు అందుతున్నాయని తెలిపింది.

లోటు ప్రభుత్వమే భరిస్తుంది

మొదటి పేజీ తరువాయి

కట్టుబడి ఉందని ఇంధన శాఖ ఉప కార్యదర్శి బిఎవిపి కుమార్ రెడ్డి రాష్ట్రప్రభుత్వ ప్రకటనను చదివి వినిపించారు. విద్యుత్ నష్టాలు తగ్గించేందుకు, వ్యవస్థ ఆధునీకరణ కోసం కేంద్రప్రభుత్వం ప్రకటించిన ఆర్‌డిఎస్-ఎస్ పథకానికి రూ.13,413కోట్లతో ఆమోదించిన్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన టెండర్లు పిలిచినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. హిందూజా కంపెనీకి అదనంగా చెల్లించే రూ.1200కోట్ల అంశం ప్రభుత్వ పరిశీలనలోనే ఉందని ఇపిడిసిఎల్ సిఎండి సంతోషరావు చెప్పారు.

కార్పొరేట్ల కోసమే స్మార్ట్ మీటర్లు

కార్పొరేట్ల కంపెనీలు లాభపడేందుకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తోందని పలువురు విమర్శించారు. ఆదానీ కోసం వినియోగదారులపై భారం వేయడం సమంజసం కాదని. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి అన్నారు. మీటర్ల ఏర్పాటు వినియోగదారులకు లాభమా, డిస్కంలకు లాభమో తెలియాలంటే ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ అధ్యయన నివేదికను బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. మీటర్ల విషయంలో రైతులపై ఒత్తిడి చేయడం సరికాదన్నారు.

డిస్కంలు పెంచిన ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. టిడిపి అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ మీటర్లు బిగించే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గ్రామసభల అనుమతి లేకుండా పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్‌ప్లాంట్లు మంజూరు చేయొద్దని, కృష్ణపట్నం ప్లాంట్‌ను ప్రైవేటీకరించొద్దని కోరారు. సెకీ ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఇఆర్‌సి కార్యదర్శి రాజబాపయ్య, సభ్యులు ఠాకూర్ రామసింగ్, పి.రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పడిపోయిన నిమ్మ ధర

- 75 కిలోల బస్తా రూ.2,300
- ధరలు లేక రైతుల దిగాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గత మాసం వరకూ ఆశాజనకంగా ఉన్న నిమ్మ ధర ఒక్కసారిగా పడిపోయింది. పంట చేతికొచ్చే సమయంలో ధర పడిపోవడంతో నిమ్మ రైతులు ఆందోళన చెందుతున్నారు. డిసెంబర్‌లో శుభకార్యాలు, మంచి ముహూర్తాలు ఉండడంతో నిమ్మకు భారీగా డిమాండ్ పెరిగింది. ఒకానొక దశలో కేజీ నిమ్మ ధర రూ.60 నుంచి రూ.80 వరకూ పలికింది. ప్రస్తుతం కేజీ నిమ్మ రూ.30 కూడా పలకడం లేదు. దాదాపుగా సగానికిపైగా రేటు పడిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సాధారణంగా నిమ్మ రైతులు సంక్రాంతి సీజన్‌లో చివరి పంటను కోస్తారు. ఈ సమయంలో ప్రతి ఏడూ నిమ్మకు మంచి డిమాండ్ ఉంటుంది. వీటితో అప్పులు తీర్చుకుని తిరిగి పెట్టుబడులు పెట్టుకుని ఏప్రిల్ నాటికి పంటను సిద్ధం చేసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు 100 నుంచి 120 బస్తాల వరకూ నిమ్మ దిగుబడి వస్తుంది. బస్తాకు 75 కిలోల నిమ్మకాయలు ఉంటాయి. నిమ్మ రైతుల్లో ఎక్కువ మంది కౌలు రైతులే ఉన్నారు. నిమ్మ సాగుకు ఎకరం ఒక్కంటికే ఏడాదికి రూ.60 వేల వరకూ కౌలు చెల్లించాల్సి వస్తోంది. మరో రూ.60 వేల వరకూ పెట్టుబడి అవుతోంది. అంటే కౌలు రైతులకు దాదాపు రూ.1.20 లక్షల వరకూ ఖర్చవుతోంది. గతేడాది అకాల వర్షాలు, డిసెంబర్, జనవరిలో పొగమంచు కారణంగా దిగుబడి చాలా వరకూ తగ్గిపోయింది. ఎకరాకు 50 బస్తాలకు మించి దిగుబడి రావట్లేదు. ప్రస్తుతం 75 కేజీల బస్తా మార్కెట్‌లో రూ.2,300 పలుకుతోంది. అంటే కేజీ రూ.30.60 పడుతోంది. ఈ లెక్కన రైతులకు పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంది.

తగ్గిన నిమ్మ విస్తీర్ణం

తూర్పుగోదావరి జిల్లాలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ, నల్లజర్ల తదితర మండలాల్లో పది వేల ఎకరాల్లో నిమ్మ సాగు జరిగేది. అకాల వర్షాలకు నిమ్మ తోటల్లో పూత పూర్తిగా రాలిపోగా, రెండేళ్లుగా కరోనా కారణంగా ఎగుమతులులేక నిమ్మ రైతులు పూర్తిగా నష్టపోయారు.

నిమ్మకాయలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

ధరలు లేకపోవడం, దిగుబడులు పడిపోవటంతో అప్పులు తీర్చేందుకు పంటలు వదిలేసుకున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా నిమ్మ తోటలు వేసే వారు కరువయ్యారు. దీంతో, గతంలో నిమ్మను సాగు చేసిన రైతులు ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లారు. దీంతో, రెండేళ్లలో మూడు వేల ఎకరాల్లో విస్తీర్ణం తగ్గిపోయింది. ప్రస్తుతం ఏడు వేల ఎకరాలకే పరిమితమైంది. జిల్లాలో 2,796 మంది రైతులు ఈ సాగుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. సుమారు 200 మంది దళారులు నిమ్మ దిగుబడులను కొనుగోలు చేసి ఇక్కడి నుంచి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు, అక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు.

మార్కెట్లో డజను నిమ్మ రూ.60

మార్కెట్లో మాత్రం నిమ్మ ధర ఏ మాత్రమూ తగ్గలేదు. డజను నిమ్మకాయలు క్వాలిటీ, సైజును బట్టి రూ.50 నుంచి రూ.60 వరకూ అమ్ముతున్నారు. సాధారణ రకం నిమ్మకాయలు సైతం డజను రూ.40కి పైగానే ఉంది.

ఏటా నష్టాలే....

ఎనిమిది ఎకరాలు నిమ్మ తోటను కౌలుకు తీసుకుని చేశాను. 2019, 2020లో కరోనాతో ఎగుమతులు లేక పూర్తిగా నష్టపోయాను. 2022 ప్రారంభంలో ధరలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ దిగుబడులు లేవు. ఈ ఏడాది ధరా లేదు, దిగుబడీ లేదు. ఎకరానికి వంద బస్తాల దిగుబడి రావాల్సి ఉండగా, ప్రస్తుతం మంచు కారణంగా 50 బస్తాలు మాత్రమే వస్తోంది. 75 కేజీల బస్తాకు కనీసం రూ.3,500 వస్తేనే గిట్టుబాటు అవుతుంది.

- బత్తిన రాంబాబు, నిమ్మ రైతు, చాగల్నాడు, రాజా నగరం మండలం

సాగు విస్తీర్ణం తగ్గింది

జిల్లాలో రెండేళ్లుగా నిమ్మ సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతోంది. రాజానగరం, సీతానగరం, కోరుకొండ, నల్లజర్ల, దేవరపల్లి మండలాల్లో నిమ్మ సాగు జరుగుతోంది. నిమ్మ రైతులు క్రమంగా ఆయిల్ ఫామ్, జీడిమామిడి వంటి పంటలను సాగుకు మళ్లారు. దీనివల్లే సాగు విస్తీర్ణం తగ్గుతోంది.

- వి.రాధాకృష్ణ, జిల్లా ఉద్యాన అధికారి, తూర్పుగోదావరి జిల్లా

గుంటూరులో కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు చేపట్టిన 108 ఉద్యోగులు

108 ఉద్యోగుల రిలే దీక్షలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ 108 ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో రిలే దీక్షలు చేపట్టారు. 108 ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన శనివారం ఈ కార్యక్రమం చేపట్టారు.

తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తొలగించిన వారికి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని నినాదాలు చేశారు. శ్రీకాకుళం కలెక్టరేట్ ఎదుట రిలే దీక్ష చేపట్టారు. ఎఇఎంఎస్‌లు సంస్థ వచ్చిన తరువాత తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరాహారదీక్ష చేపట్టారు. 108 సిబ్బంది సమస్యను పరిష్కరిస్తామని 2019లో సిఎం హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు హామీలను నెరవేర్చలేదని యూనియన్ నాయకులు తెలిపారు. ఇప్పటికైనా తమ సమస్యలపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్‌లో దీక్షలు చేపట్టారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్‌లో రిలేదీక్షలు చేపట్టారు. శిబిరాన్ని సిఐటియు మండల అధ్యక్షులు ఇ.మస్తాన్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, మండల కార్యదర్శి సిలార్ మసూద్ మద్దతు తెలిపారు. విశాఖ, అనకాపల్లి జిల్లా కేంద్రాల్లోనూ, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణంలోనూ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

గోరంట్ల సిఐని సస్పెండ్ చేయాలి

- ఎపి వ్యవసాయకార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గిరిజనులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులపై చేయి చేసుకున్న గోరంట్ల సిఐని సస్పెండ్ చేయాలని, గిరిజనులకు ఇచ్చిన అసైన్డ్ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకున్న మెట్టు గోవిందరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సత్యసాయి జిల్లా పాల సముద్రంలో గిరిజన కుటుంబాలకు చెందిన భూమిని అధికార పార్టీ నాయకులు ఎపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి అసైన్డ్ చట్టానికి విరుద్ధంగా ఆక్రమించుకుని అనుభవిస్తున్నాడని, ఈ భూమిని గిరిజనులకు ఇవ్వాలని తమ సంఘం అనేక రోజులుగా ఆందోళనలు చేస్తోందని పేర్కొన్నారు. హైకోర్టు కూడా గిరిజనులకే ఇవ్వాలని ఆదేశించినప్పటికీ కోర్టు తీర్పును ధిక్కరించి పేదలపై గోవిందరెడ్డి అక్రమ కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 20న సంఘం జిల్లా కార్యదర్శి ఎం పెద్దన్నతో పాటు ఆ భూములకు చెందిన మరో ఏడుగురు ఆ భూములను పరిశీలించడానికి వెళ్తున్న సమయంలో గోరంట్ల సిఐ సుబ్బారాయుడు తమ సిబ్బందితో వచ్చి జిల్లా కార్యదర్శి పెద్దన్నను, మరో ఏడుగురిపై చేయి చేసుకుని అరెస్టు చేశారన్నారు. సివిల్ తగాదాల్లో ఎటువంటి జోక్యంలేని పోలీసులు అధికార పార్టీ నాయకులకు ఏజెంట్లుగా మారి పేదలకు తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. తక్షణమే గోరంట్ల సిఐని సస్పెండ్ చేయాలని ఎపి వ్యవసాయకార్మిక సంఘం డిమాండ్ చేసింది.

శ్రమజీవుల రాజ్యం రావాలి

- లెనిన్ వర్ధంతి సభలో వామపక్ష నేతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దోపిడీ, అసమానతలు, ఆర్థిక సంక్షోభాలు లేని కష్ట జీవుల రాజ్యం రావాలని, ఇందుకోసం అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. సోషలిస్టు రాజ్య స్థాపకులు వ్లాదిమిర్ లెనిన్ 99వ వర్ధంతి సభ మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి శాంతి, ఐక్యత సోషలిజం, కమ్యునిజంతోనే సాధ్యమన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు పి మధు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ఫాసిస్టు వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లోని గ్రామాల్లో పర్యావరణ విరుద్ధమైన విద్యుత్ కేంద్రాలు నిర్మాణం చేపడుతూ ముంపునకు గురిచేయబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబేద్కర్ పేరుతో భారీ విగ్రహం పెడుతూ ఆయన సిద్ధాంతాన్ని భూస్థాపితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సి,ఎస్టి సంక్షేమం కోసం ఉన్న సబ్ ప్లాన్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

మార్క్సిజం, లెనినిజం మహత్తర సిద్ధాంతమని చెప్పారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు ఎం రామకష్ణ మాట్లాడుతూ బిజెపి పాలకులు దేశ వ్యాప్తంగా ప్రజల మధ్య మతం, కులం పేరుతో విభేదాలు సష్టిస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించే మేధావి వర్గం పై అక్రమ కేసులు పెడుతూ జైళ్లలో నిర్బంధం చేస్తున్నారని పేర్కొన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ సోమవారం విజయవాడలో జరగనున్న క్యూబా సంఘీభావ సభకు వామపక్షాలు నాయకులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ముందుగా లెనిన్ విగ్రహానికి పుష్ప గుచ్ఛాన్ని ఉంచి నివాళలర్పించారు.

సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి హెచ్ బాబురావు, వై వెంకటేశ్వరరావు, జల్లి విల్సన్, జి. ఓబులేసు, రాష్ట్ర నాయకులు డివి కృష్ణ, వై.చెంచయ్య, ప్రోగ్రెసివ్ ఫోరమ్ కార్యదర్శి చంద్రరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర వివరాలు కోరిన పోలీస్ శాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుంచి యువగళం పేరుతో నిర్వహించనున్న పాదయాత్ర వివరాలను ఆదివారం లోపు అందించాలని పోలీస్ శాఖ టిడిపిని ఆదేశించింది. పాదయాత్రకు అనుమతి కోరుతూ ఈ నెల 9న డిజిపికి ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ లేఖపై స్పందిస్తూ పాదయాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలను ఇవ్వాలని వర్ల రామయ్యకు డిజిపి కె రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం లేఖ రాశారు. ఈ నెల 22న ఉదయం 11 గంటలకు డిజిపి కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరై కానీ, లిఖితపూర్వకంగా కానీ యాత్ర వివరాలు అందించాలన్నారు. పాదయాత్ర ఏ జిల్లాలో ఎప్పుడు, ఎక్కడ కొనసాగుతుందో సమయం, ప్రాంతం, తేదీలతో కూడిన పూర్తి షెడ్యూల్ సమర్పించాలని కోరారు. సమగ్ర రూట్ మ్యాప్ ఇవ్వాలని తెలిపారు. పాదయాత్రలో పాల్గొనే వారి వివరాలు, వాహనాల ప్లేట్ నంబర్లు సహా సమగ్ర వివరాలు ఇవ్వాలన్నారు. పాదయాత్రలో రాత్రిబస చేసే ప్రాంతాల పేర్లు, జిల్లాల వారీగా స్థానిక ఫోన్ నెంబర్లు ఇవ్వాలని తెలిపారు.

అర్థంపర్థం లేని ప్రశ్నలు: రామయ్య

పాదయాత్రకు సంబంధించిన అర్థంపర్థం లేని ప్రశ్నలతో డిజిపి వివరాలు కోరారని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిపి ప్రశ్నలకు సమాధానంగా శనివారం లేఖ రాశారు. గతంలో అనేక మంది నాయకులు పాదయాత్రలు చేశారని, ఎన్టీ రామారావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్, వైఎస్ షర్మిల పేర్లను ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులు పాదయాత్రలు చేపడుతున్నా గతంలో ఎన్నడూ ఇలాంటి ప్రశ్నలు అడగలేదని పేర్కొన్నారు. సమగ్రమైన రూట్ మ్యాప్‌ను నాలుగు రోజులకొక్కసారి స్థానిక పోలీసులకు సమర్పిస్తామన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

- ఆర్థికశాఖ వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ఆర్థికశాఖ పేర్కొంది. ఈ మేరకు శనివారం ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పేరున ఒక ప్రకటన విడుదలైంది. రాష్ట్ర విభజన , కోవిడ్-19తో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపినప్పటికీ ప్రభుత్వం జీతాలు, పింఛన్లు సకాలంలో చెల్లించేలా అనేక చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపింది. సగటున 90 నుంచి 95 శాతం జీతాలు, పెన్షన్ బిల్లులు నెల చివరి పనిదినం రోజున ఆమోదిస్తున్నామని ఆర్థికశాఖ పేర్కొంది. ఆర్‌బిఐ/సెలవులను అనుసరి కొన్ని సందర్భాల్లో తదుపరి నెల 5లోపు విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు.

ఫ్లెక్సీల నిషేధ గడువు పొడిగించాలి

- టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధ గడువును పొడిగించాలని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయం చూపకుండా నిషేధం విధించడంతో లక్షలాది మంది కుటుంబాలతో నడిరోడ్డున పడ్డారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింటింగ్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న యాజమానులు, ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ రంగానికి చెందిన వారితో కనీసం చర్చించకుండా ఆగమేఘాలపై నిషేధం విధిస్తున్నట్లు జివో 65 తీసుకురావడం అనాలోచిత చర్య అని విమర్శించారు. కొన్ని హామీలిస్తూ జివో 75ను ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని నెరవేర్చకుండానే సడలింపు గడువు ముగిసిపోయిందని తెలిపారు. ఈ సడలింపులు, హామీలను నెరవేర్చాలని సిఎం వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. క్లాత్ ప్రింటర్ మిషన్‌గా అప్‌గ్రేడ్ చేసుకునేందుకు ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీ మరిచిపోవడంతో బ్యాంకర్లు లోన్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఫ్యాబ్రిక్ క్లాత్ అందుబాటులో లేదని, మిషన్లు అప్‌గ్రేడ్‌కు అవకాశం లేదని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితిలో నిషేధానికి మరింత సమయం ఇవ్వాలని కోరుతున్న ఫ్లెక్సీ యూనియన్ డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలించాలని కోరారు. మిషన్ల అప్‌గ్రేడ్ చేసుకోవడానికి బ్యాంకు రుణాలు ఇప్పించాలని కోరారు.

దీక్షలో కూర్చున్న పోరాట కమిటీ నాయకులు, ఉక్కు కార్మికులు

'ఉక్కు' ప్రజా గర్జనకు తరలిరండి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ఉక్కు నగరంలోని తృష్ణా మైదానంలో ఈ నెల 30న జరగనున్న ఉక్కు ప్రజాగర్జన సభకు ప్రజలు, కార్మికులు కుటుంబాలతో తరలిరావాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారంనాటికి 709వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ సిఅసిసిపి విభాగం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తున్న వారి సంఖ్య పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు ప్రజామోదం లేదనడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. బిజెపి అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వంలో జరిగిన కుంభకోణాలపై గగ్గోలు పెట్టి, అధికారంలోకి వచ్చాక బడా కార్పొరేట్లకు దేశ సంపదను ఇష్టానుసారంగా దోచిపెడుతోందని విమర్శించారు. లాభాల్లో నడుస్తున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కుట్రపూరితంగా ఉత్పత్తిని తగ్గించారన్నారు. ఇప్పటికైనా అటువంటి చర్యలను మానుకోవాలని, ఉత్పత్తి పెంచే దిశగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని, బిఎఫ్-3ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో నాయకులు జె.రామకృష్ణ, వరసాల శ్రీనివాసరావు, నీరుకొండ రామచంద్రరావు, వై.మస్తానప్ప, తదితరులు పాల్గొన్నారు.

గుళ్లపల్లి బాబూరావు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న పి.మధు, సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు, పి.మురళీకృష్ణ తదితరులు, గుళ్లపల్లి బాబూరావు (పాతచిత్రం)

వామపక్ష అభిమాని గుళ్లపల్లి బాబూరావు కన్నుమూత

- మధు, సిహెచ్.బాబూరావుతోపాటు పలువురు ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి - విజయవాడ

వామపక్ష అభిమాని, అభ్యుదయవాది, నాగేంద్ర ప్రింటింగ్ ప్రెస్ అధినేత గుళ్లపల్లి బాబూరావు (80) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. విజయవాడ గాంధీనగర్ పివి.రాజు వీధిలోని ఆయన స్వగృహంలో అనారోగ్యం కారణంగా మరణించారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు పద్మజ, సుబ్రహ్మణ్యేశ్వరి ఉన్నారు. గాంధీనగర్‌తోపాటు సింగ్‌నగర్ ప్రాంతంలో రెండు ప్రముఖ ప్రింటింగ్ ప్రెస్‌లు నిర్వహిస్తున్న ఆయన మొదటి నుండీ వాహపక్ష అభిమానిగా, అభ్యదయవాదిగా ఉన్నారు. తుదిశ్వాస వరకు వామపక్షాలకు ఎంతో అండగా నిలిచారు. తన ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్న కార్మికులతో యజమానిగా కాకుండా కుటుంబ సభ్యుడిగా ఎంతో సహాయ సహకారాలు అందించారు. శనివారం మధ్యాహ్నం కృష్ణలంక స్వర్గపురిలో బాబూరావు అంత్యక్రియలు జరిగాయి.

పలువురు నేతల నివాళి

గుళ్లపల్లి బాబూరావు భౌతికకాయాన్ని సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వై.వెంకటేశ్వరరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. అభ్యుదయవాదిగా మెలిగిన గుళ్లపల్లి బాబూరావు వామపక్ష ఉద్యమాలకు ఎంతో అండగా నిలిచారని కొనియాడారు. ఆయన మరణం వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, ప్రజాశక్తి చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు కాట్రగడ్డ స్వరూపరాణి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, నాయకులు డాక్టర్ గంగాధర్, ఎంబివికె బాధ్యులు పి.విజయ, నాయకులు వై.సుబ్బారావు, ప్రముఖ అంతర్జాతీయ పొటోగ్రాఫర్ టి.శ్రీనివాసరెడ్డి, శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు, భవానీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అధినేత గుత్తికొండ రమేష్, రాజేంద్రప్రసాద్ తదితరులు ఆయనకు నివాళులర్పించారు.

గుంటూరు తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల సాయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో జనవరి 1న జనతా వస్త్రాల పంపిణీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో మతి చెందిన వారి కుటుంబ సభ్యులకు మన్నవ మోహన్ కృష్ణ ట్రస్ట్ ప్రకటించిన రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.3.34 లక్షల చొప్పున తొక్కిసలాటలో మతి చెందిన షేక్ బీబీ, గోపిదేశీ రమాదేవి, సయ్యద్ ఆసియా కుటుంబ సభ్యులకు మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఇతర టిడిపి నాయకులు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ.. భవిష్యత్తులోనూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

'జెన్‌కో' పోరాటానికి ఏడాది

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ చేసిన నినాదాలు ఈ సందర్భంగా మారుమ్రోగాయి. అనంతరం ఎపి జెన్‌కో జెఎసి, పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహనరావు మాట్లాడుతూ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి ఇదే మాదిరి కొనసాగితే జెన్‌కో నుంచి మహా పాదయాత్ర నిర్వహిస్తామని, జెన్‌కో ముట్టడికి సైతం వెనకాడేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మూడో యూనిట్‌ను జాతికి అంకితం చేసి రూ.21 వేల కోట్ల విలువైన మూడు యూనిట్లనూ అదానీకి అంకితం చేసేందుకు పూనుకోవడం సిగ్గుచేటని, ఇది ప్రజల ఆస్తిని దోచిపెట్టడమేనని అన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎపి జెన్‌కోను సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని విమర్శించారు. ఈ సంస్థను నష్టాల్లోకి నెట్టి ప్రయివేటీకరణకు పూనుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఉద్యమాలను అణచివేసేందుకే జిఒ నెంబర్-1ని తీసుకొచ్చారని విమర్శించారు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకూ ఈ ఉద్యమాన్ని కొనసాగించాలన్నారు. సిపిఐ జిల్లా నాయకులు పి.శంకర్ కిషోర్, నందయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు సిఎస్ సాగర్, కె రాంబాబు, ఐఎఫ్‌టియు (న్యూ) నాయకులు కె.లక్ష్మీరెడ్డి, పి.యానాదయ్య, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, సిపిఎం నాయకులు గడ్డం అంకయ్య, నక్క రాధయ్య, టిడిపి నాయకులు యు.సురేంద్రబాబు, హరికృష్ణ, రసూల్, కాంతారావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుమన్, పి.రామయ్య తదితరులు ప్రసంగించారు..సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఎపి జెన్‌కో ఇంజినీర్ల అసోసియేషన్ నాయకులు గుమ్మడి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

కేంద్ర సాయం రైతులకు దూరం!

- ఎఒ పోర్టల్‌లో కనిపించని నూతన దరఖాస్తులు
- కృష్ణా జిల్లాలో రైతు భరోసా లబ్ధిదారులు 1,40,165 మంది
- పిఎం కిసాన్ లబ్ధిదారులు 44,665 మంది మాత్రమే

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకానికి నూతనంగా దరఖాస్తు చేసుకోవడం రైతులకు పెద్ద సమస్యగా మారింది. మీ-సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా పిఎం కిసాన్ వెబ్‌సైట్లో నమోదు చేసుకున్న రైతుల పేర్లు మండల వ్యవసాయ అధికారుల లాగిన్‌లో కనిపించడం లేదు. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం చిట్లూర్పు గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు సమీపంలోని మీ-సేవా కేంద్రం ద్వారా పిఎం కిసాన్ పథకానికి నూతనంగా దరఖాస్తు చేసుకున్నారు. ఆన్‌లైన్ స్టేటస్‌లో పరిశీలిస్తే సబ్ డిస్ట్రిక్ట్/బ్లాక్ లెవెల్ పెండింగ్ అని చూపుతోంది. మళ్లీ దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తే ఆల్‌రెడీ అప్‌లోడ్ చూపుతూ దరఖాస్తును వెబ్‌సైట్ స్వీకరించడం లేదు. మండల వ్యవసాయ అధికారిని సంప్రదిస్తే, రైతుల వివరాలు లాగిన్‌లో కనిపించడం లేదని చెప్పారు. ఈ రైతులు ముగ్గురే కాదు... ఈ మండలంలోనే కాదు జిల్లాలోని పలు మండలాల్లోనూ, రాష్ట్ర వ్యాప్తంగానూ నూతనంగా దరఖాస్తు చేసుకున్న రైతుల్లో అత్యధికులు ఈ పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. కొన్ని మండలాల్లో ఇటువంటి దరఖాస్తులు 50 వరకూ ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పలువురు రైతులు కేంద్ర సాయానికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. దీంతో, ఈ పథకం ద్వారా ఎలా లబ్ధిపొందాలో తెలియక నూతనంగా దరఖాస్తు చేసుకుంటున్న రైతులు ఆందోళన చెందుతున్నారు.

వైఎస్ఆర్ రైతు భరోసాలో మూడో వంతు మందికే...

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలతో విత్తనాలు, ఎరువుల ధరలు, ట్రాక్టర్ కిరాయిలు బాగా పెరిగిపోయాయి. వ్యవసాయం గిట్టుబాటు కాక, పంటల సాగుకు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక రైతులు అప్పుల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.7,500, పిఎం కిసాన్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.6 వేలు రైతులకు కొంత మేర ఊరట ఇస్తున్నాయి. మొదట్లో రైతు భరోసా జమవుతున్న రైతుల్లో అత్యధిక మంది పిఎం కిసాన్ యోజన ద్వారా లబ్ది పొందారు. అయితే, ఆ తర్వాత వివిధ కారణాలను సాకుగా చూపి కేంద్రం అత్యధిక మంది రైతులను ఈ పథకానికి దూరం చేసింది. కృష్ణా జిల్లాలో వైఎస్ఆర్ రైతు భరోసా పథకం ద్వారా 1,40,165 మంది రైతుల ఖాతాలో డబ్బులు జమయ్యాయి. నిబంధనలు, వడపోతల కారణంగా పిఎం కిసాన్ యోజన పథకం మాత్రం కేవలం 44,665 మంది (మూడో వంతు) రైతులకు మాత్రమే పరిమితమైంది. ఈ రైతులకు సైతం సకాలంలో పిఎం కిసాన్ యోజన నిధులు వారి ఖాతాల్లో జమ కావడం లేదు. సంక్రాంతి నాటికి మూడో విడత డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిన కేంద్రం ఆ తర్వాత వాయిదా వేసింది. మళ్లీ ఎప్పుడు విడుదల చేసేదీ ఇంకా ప్రకటించలేదు.

పది నెలల బాలుని కిడ్నాప్

పల్నాడు జిల్లా నరసరావుపేటలో కలకలం

ప్రజాశక్తి - నరసరావుపేట (పల్నాడు జిల్లా)

భానుప్రకాష్ (ఫైల్)

ఏడాదైనా నిండని బాలుని కిడ్నాప్ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శనివారం కలకలం సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం... బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం బండివారిపాలేనికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బండి వాసు తన భార్య సాయిలక్ష్మి, నాలుగేళ్ల కుమార్తె మోక్ష, పది నెలల కుమారుడు భానుప్రకాష్‌తో కలిసి నరసరావుపేట పట్టణంలోని రామిరెడ్డిపేట బ్యాంకు కాలనీ 2వ లైనులో రెండేళ్లగా నివాసం ఉంటున్నారు. వర్క్ ఫ్రం హోం ప్రాతిపదికన పని చేస్తున్నారు. శనివారం సెలవు కావడంతో తన కుమార్తెను తీసుకుని ద్విచక్ర వాహనంపై సొంతూరుకు సాయంత్రం బయలుదేరాడు. భార్య సాయిలక్ష్మి తన కుమారుడు భానుప్రకాష్‌ను స్నానం చేయించే నిమిత్తం నూనె రాసి హాలులో ఉంచి తాను వేరే పని నిమిత్తం లోపలికి వెళ్లింది. కొద్దిసేపటి తర్వాత వచ్చి చూస్తే బాబు లేకపోవడంతో వాసుకు ఫోన్ చేయగా, ఆయన వెంటనే వెనక్కు వచ్చారు. దంపతులిద్దరూ చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డిఎస్‌పి చినభాస్కరరావు ఆధ్వర్యంలో పోలీసులు గాలించినా ఆచూకీ తెలియరాలేదు. చిక్కు వెంట్రుకలు కొనడానికని కొందరు శుక్రవారం వచ్చి అనుమానాస్పదంగా సంచరించారని, వారే బాలుడిని కిడ్నాప్ చేసి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. ఆటోలో ఇద్దరు కంగారుగా వెళ్లారని మరికొందరు చెబుతున్నారు. సిసి కెమెరాలను పరిశీలిస్తామని డిఎస్‌పి చెప్పారు. తమకు ఎవరితోనూ వివాదాలు లేవని, కిడ్నాప్‌పై ఎవరిపైనా అనుమానాలు లేవని బాబు తండ్రి వాసు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9986574992 ఫోన్ చేసి తెలియజేయాలని వేడుకుంటున్నారు. కిడ్నాప్ నేపథ్యంలో బాధిత కుటుంబీకులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

'గగన్ విహార్'లో ఎలక్ట్రిక్ కారు దగ్ధం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నాంపల్లిలోని గగన్‌విహార్ ప్రభుత్వ కాంప్లెక్స్‌లో నిలిపి ఉంచిన ఎలక్ట్రిక్ కారులో మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదం శనివారం రాత్రి 10 గంటల సమయంలో సంభవించింది. కారు ముందు భాగం ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు కమ్మేయడంతో పక్కనే పార్కింగ్ చేసిన మరో రెండు కార్లకు మంటలు వ్యాపించాయి. కాంప్లెక్స్ సిబ్బంది సమాచారంతో వెంటనే అక్కడకు చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపుచేశారు. మొజంజాహి మార్కెట్ - నాంపల్లి మార్గంలో రహదారి పక్కనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి ప్రాంతంలో కిలోమీటర్ల మేర ట్రాపిక్ నిలిచిపోయింది. ప్రత్యామ్నాయ మార్గాల్లో పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు.

23 నుంచి అలుగోలులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి- నెల్లిమర్ల (విజయనగరం జిల్లా)

మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎల్‌వి రమణ, ఎంఇఒ అంబళ్ల కృష్ణారావు తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 13 బాలురు, 13 బాలికల జట్లు పాల్గొంటాయని తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే పోటీలను జయప్రదం చేయాలని కోరారు.

ఎమ్మెల్యేకు స్వల్ప అస్వస్థత

ప్రజాశక్తి- సీతంపేట

మండలంలోని దోనుభాయిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వి. కళావతి అస్వస్థతకు గురయ్యారు. అప్పటికే ఆమె జ్వరంతో బాధపడుతుండడంతో ఒక్కసారిగా కుప్పకూలారు. సమీపంలోని దోనుబాయి పిహెచ్‌సికి తరలించగా వైద్యాధికారి భానుప్రతాప్ వైద్య సేవలందించారు. కొద్దిసేపటికి కోలుకున్న తర్వాత కార్యకర్తలు ఆమెను పరామర్శించారు.

జీడి పంట నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి- పాచిపెంట (పార్వతీపురం మన్యం జిల్లా)

గత రెండేళ్లుగా నష్టపోయిన జీడిపంట సాగు చేసే గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఎపి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఈతమానువలసలో గల జీడిపంటను పరిశీలించి, అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత రెండు, మూడు ఏళ్లుగా జీడి పంట దిగుబడి తగ్గి గిరిజనులకు ప్రధాన జీవనాధారమైన జీడి పంట దెబ్బతినడంతో ఆదాయాల తగ్గిపోయి, జీవనం కష్టంగా మారిందన్నారు. ఆ రోజుల్లో జీడిపిక్క-బతుకు పక్కా అని ధైర్యంగా జీడి పంట వేసుకొని బతికిన గిరిజనులు నేడు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది జీడిపంట పూర్తిగా దెబ్బతిందని, పరిహారం కోసం పార్వతీపురం ఐటిడిఎ వద్ద పలుమార్లు ఆందోళనలు చేయగా, పంట నష్టపరిహారం గుర్తించి ఆదుకుంటామని హామీ ఇచ్చినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో సుమారు 50 వేల ఎకరాలు జీడి పంట సాగు చేస్తున్న గిరిజనుల బతుకులు దుర్భరమయ్యాయని అన్నారు. గత మూడేళ్లుగా జీడి పంట దిగుబడి తగ్గిపోవడంతో పాటు చీడ, పీడ, తెగుళ్ల బారినపడి జీడి మొక్కలు పూర్తిగా దెబ్బతింటున్నాయని అన్నారు. తెగుళ్ల కారణంగా నష్టపోయిన గిరిజనులను ఆదుకోవడంపై ఎటువంటి అవగాహన కలిగించడం లేదని అన్నారు. ఈ పంటల్లో మొట్టమొదట ఉలవలు, చోడి, గంటి, జొన్న, సాములు, కొర్రలు, కందులు వంటి పోషక విలువలు కలిగిన పంటలు పండించి జీవించేవారమని, ఐటిడిఎ సహకారంతో అందరూ జీడి పంట వేయడం ఈ రకమైన పంటలను కూడా లేకుండా తినడానికి కూడా కష్టంగా మారిందని అన్నారు. చిరకాల పంటలైనా కొండ చీపుర్లు, కరక్కాయలు, ఇండిపిక్కలు, చింతపండు వంటి అటవీ ఉత్పత్తులు సీతాఫలాలతో పాటు పండించి బతికిన గిరిజనులు జీవనాధారం కోల్పోయారని అన్నారు. ఈ పంటలను కూడా ఐటిడిఎ నిర్లక్ష్యం, జిసిసి వారు కొనుగోలు చేయకపోవడం గిట్టుబాటు లేక బతుకు తెరువు కోల్పోతున్న గిరిజనులు వలసలు బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనాకలెక్టర్, ఐటిడిఎ పిఒ స్పందించి జీడిపంట నష్టపరిహారం చెల్లించి, గిరిజనులను ఆదుకోవాలని కోరారు. పరిశీలనలో గిరిజన సంఘం నాయకులు సుంకు జన్ని, కొండలరావు, నూకయ్య తదితరులు ఉన్నారు.

ముందే వచ్చిన జాతర..!

- కొత్త శోభ సంతరించుకున్న శంబర
- ముమ్మరంగా ఏర్పాట్లు

ప్రజాశక్తి- మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా)

ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత శంబర పోలమాంబ అమ్మవారి జాతర ముందే వచ్చిందన్న రీతిగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గతం కంటే ఒక వారం ముందే ఏర్పాట్లు ప్రారంభించడం ఈ ఏడాది చెప్పుకోదగ్గ విషయం. గత రెండేళ్ల కరోనా మహమ్మారి భయంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఈ ఏడాది భక్తులకు అన్ని విధాలా అనుకూలంగా ఉండడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే ఆస్కారం ఉన్నందున అందుకు తగిన రీతిలో దేవాదాయ శాఖ ఏర్పాట్లను ముమ్మరం చేస్తుంది. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడి మొట్టమొదటి గిరిజన జాతర కావడంతో జిల్లా ఉన్నతాధికారులంతా జాతర విజయవంతమయ్యేలా ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో పోలమాంబ అమ్మవారి జాతర చదురుగుడి వద్ద జరగనుంది. దేవాదాయ శాఖ ఇఒ రాధాకృష్ణ, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పి.దాలి నాయుడు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్న తరుణంలో పటిష్టంగా క్యూలైన్ల ఏర్పాటు చేశారు. 10, 50 రూపాయల క్యూలైన్లతో పాటు ఉచిత దర్శనం కూడా ఏర్పాటు చేశారు. ఇప్పటికే లడ్డూ ప్రసాదాలను కూడా శంబరలోనే ఏర్పాటు చేసి తయారు చేస్తున్నారు.

ఈ ఏడాది కొత్త నిర్ణయాలు

శంబరలో పెద్ద పోలమాంబ జాతర అనంతరం ఏర్పడిన స్వల్ప అల్లర్లను దృష్టిలో పెట్టుకుని పార్వతీపురం డిఎస్పీ సుభాష్ ఆధ్వర్యంలోని పోలీస్ శాఖ కఠినంగా నిర్ణయాలు చేపట్టారు. గ్రామంలోని కొందరి ఫిర్యాదుతో వైసిపిలోని రెండు వర్గాలు అలాగే టిడిపి వర్గానికి చెందిన 50 మందిని బైండోవర్ నమోదు చేశారు. అలాగే సిరిమాను తిప్పేందుకు వచ్చే వ్యక్తులకు ఇటువంటి కేసుల్లో ఉండకూడదని, అలాగే మద్యం సేవించకూడదన్న నిబంధన ఇప్పటికే జారీ చేశారు. ఇటీవల జరిగిన సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని జాతర సందర్భంగా చేపడతామని డిఎస్‌పి తెలిపారు. ఇదిలా ఉండగా సినిమాను తిప్పేందుకు ఈ ఏడాది వేలంపాట నిర్వహించారు. ఈ పాటలో అర్హత పొందిన వ్యక్తికే సినిమాను తిప్పే మొత్తం బాధ్యతను అప్పగించారు.

అయితే జాతర సందర్భంగా ఈ రెండు నిర్ణయాలు అమలు చేయడంపై భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. బైండోవర్ కేసులు సినిమాను తిప్పేందుకు వేలంపాట నిర్వహించడంపై పలువురు ఆక్షేపిస్తున్నారు. మరి కొంతమంది బైండోవర్ కేసులు వల్ల జాతర సాఫీగా జరిగేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పలు అభిప్రాయపడుతున్నారు.

దారి అవస్థలు తప్పినట్లే..

శంబరలో పోలమాంబను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు గతంలో కంటే ఈసారి రహదారితో ఇబ్బందులు తొలగినట్లే. శంబర- మామిడిపల్లి, అలాగే మక్కువ వయా కవిరిపల్లి మీదుగా శంబర వెళ్లే రహదారులను కొత్తగా నిర్మించడంతో ఆర్టీసీ బస్సులకు, వాహనదారులకు అనుకూలంగా ఉంది. అలాగే సిరిమాను తిరిగేందుకు శంబరలో ఆర్ అండ్ బి అధికారులు కొంతమేరకు సిసి రోడ్డు నిర్మాణం చేశారు. గోముఖీ నదిపై పైపులైన్ కాజ్‌వే నిర్మించి చెముడు మీదుగా వచ్చే ఇబ్బందులను తొలగించారు. క్యూలైన్ల సమీపంలో ఉన్న గోముకి వంతెనకు ఇరువైపున రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు

జాతర సందర్భంగా విద్యుత్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. విద్యుత్ శాఖ జెఇ దగ్గరుండి పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. అలాగే శంబరలో సిరిమాను తిరిగేందుకు ఎటువంటి ఆటంకం లేకుండా ఎత్తైన స్తంభాలను ఏర్పాటు చేశారు

సిసి కెమెరాలు డ్రోన్లు ఏర్పాటు

జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తోంది. అలాగే క్యూలైన్లు, గ్రామంలో రద్దీ ప్రాంతాలు కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే సిరిమాను తిరిగే ప్రాంతమంతా డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు.

YES BANK

బ్రాంచ్ ఆఫీస్ : నెం.1-8-387, HUDA లేను, అగ్రవన్ని ప్లాజా, 2వ అంతస్తు, off ఎస్.పి.రోడ్డు, సికింద్రాబాద్-500003. తెలంగాణా

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

CRN నెం.20480121, లోన్ ఖాతా నెం. 05878460001039

ఇందుమూలముగా YES బ్యాంక్ లిమిటెడ్ (అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ ("చట్టం") 2002, క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) 2002, రూల్సులోని చదువుకోవలసిన రూలు 3, చట్టంలోని అధికరణ 13(12) కింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ మెస్సర్స్ శ్రీసుబ్రమణ్యేశ్వర ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ : లేటు శ్రీ బొయెల్లా సుబ్బ రామయ్య (ఋణగ్రహీత), మరియు శ్రీమతి బొయెల్లా శ్రీదేవి (చట్టరీత్యా ప్రతినిధి, లేటు శ్రీ బొయెల్లా సుబ్బ రామయ్య గారి భార్య మరియు హామీదారు/సహ-ఋణగ్రహీత) వారిని డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయిలు పూర్తిగా వసూలు అగునంతవనకు మాచే చేయబడిన ఖర్చులు తేది 07.10.2022 నాటికి రూ.70,86,134/-(అక్షరాలా డెబ్బై లక్షల ఎనభై ఆరు వేల నూట ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) కాంట్రాచ్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలు, మొదలగు వాటిపై మరింత వడ్డీతో కలిపి చెల్లించమని కోరుతూ సెక్షన్ 13(2) ప్రకారం తేది.10.10.2022 న డిమాండ్ నోటీసు ను జారీ చేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు 2002 రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని ది.19.01.2023 న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని కోరునది ఏమనగా దిగువ పేర్కొనిన ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినట్లయితే తేది 07.10.2022 నాటికి రూ. 70,86,134/-(అక్షరాలా డెబ్బై లక్షల ఎనభై ఆరు వేల నూట ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)కాంట్రాచ్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, చార్జీలు, మొదలగు చెల్లించవలసిన ఇతర సొమ్ములు అన్నింటితో కలుపుకుని దిగువ తెలిపిన సొమ్ము కోసం నిబంధనలకు లోబడి YES బ్యాంక్ లిమిటెడ్ వసూలు చేయును.

దయచేసి గమనించండి ఏమనగా ముందు చెప్పబడిన చట్టంలోని అధికరణ 13(8) కింద అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందుగా ఏ సమయంలోనైనా, మాకు అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకుని మా బకాయిలు చెల్లించిన సందర్భంలో సెక్యూర్డ్ ఆస్తి మాచే అమ్మబడదు లేదా బదిలీ చేయబడదు మరియు ఆ సెక్యూర్డ్ ఆస్తి యొక్క అమ్మకం లేదా బదిలీ కోసం మాచే ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు.

స్థిరాస్తి వివరములు:

ఎ.ప్రస్తుత ఆస్తులు (స్టాక్స్ మరియు రుణ ఖాతాలు) మరియు కదిలే స్థిర ఆస్తులు, రుణగ్రహీతలు మరియు ప్రస్తుత మరియు భవిష్యత్తులో ఉన్న ఇతర ప్రస్తుత ఆస్తులు రెండింటికీ, తనఖా ద్వారా ప్రత్యేకమైన వసూలు.

బి. ఆంధ్రప్రదేశ్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు ఎస్.ఆర్.ఓ, గుంటూరు జిల్లా, గుంటూరు గ్రామం, వసంతరాయపురం చర్చ్ ఎదురుగా, డోర్ నెం.7-6-905/బి లో, అసెస్‌మెంట్ నెం.14836తో ఉన్న 96 చ॥గ॥లు (డోర్ నెం.190/ఎఫ్‌లో మొత్తం 2.48 సెంట్లు) అందు 516.48 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఉన్న ఆర్‌సిసి రూఫ్ గల గ్రౌండ్ ఫ్లోర్ భవనము యావత్తు ఆస్తి నకు హద్దులు: ఉత్తరం : పొదిలి వెంకయ్య మరియు ఇతరులు వదిలిన 4' వెడల్పు గల దారి, 62.3 చ॥అ॥లు, దక్షిణం : ముద్రబోయిన పోతురాజు గారి డాబా ఇల్లు స్థలం, 63.5 చ॥అ॥లు, తూర్పు : పొదిలి వెంకయ్య, ప్రసాద్ రావు మరియు ఇతరుల స్థలం, 14.6 చ॥అ॥లు, పడమర : 50' వెడల్పు గల మున్సిపల్ రోడ్ 14.3 చ॥అ॥లు.

తేది : 19.01.2023
స్థలం : హైదరాబాద్
సం/-(అధీకృత అధికారి)
YES బ్యాంక్ లిమిటెడ్

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయము: సాధన హౌస్, 2వ అంతస్తు, 570 పి.బి.మార్గ్, వర్లి, ముంబాయి-400018, ఇండియా

రీజనల్ కార్యాలయము : డోర్ నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008

బ్రాంచి కార్యాలయము: డోర్ నెం. 133-171, 1వ అంతస్తు, మెడ్‌ప్లస్ పైన, 3వ లైను, సాయినాథ్ కాలనీ, ఎంజీ ఇన్నర్ రింగ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇప్పటి నుండి చట్టం అని పిలువబడుతుంది) యొక్క 13 (2) విభాగం పరిధిలో డిమాండ్ నోటీసు

ఇందుమూలముగా మీకు సూచించునది ఏమనగా సాధన హౌస్, 2వ ఫ్లోర్, 570, పి.బి.మార్గ్, వర్లి, ముంబాయి-400 018 వద్ద కార్పొరేట్ కార్యాలయం కలిగియున్న సెక్యూర్డ్ క్రెడిటర్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పిలువబడునది) వారిచే మీ రుణ ఖాతా NPA గా ప్రకటించటమైనది మరియు మీరు MRHFL వారి మీ రుణ ఖాతాకు సంభందించి బకాయి మొత్తము, ఇంకను మీరు దిగువ తెలిపిన మొత్తములపై ఒప్పందపు రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ మరియు సందర్భానుసారమైన ఖర్చులు, చార్జీలు వగైరా చెల్లించవలసి ఉన్నది. కనుక మీరు ఈ నోటీసు తేది నుండి 60 దినములలోగా MRHFL వారికి పూర్తి బకాయి మొత్తము చెల్లించవలసినదిగా కోరటమైనది, అట్లు చెల్లించనిచో సదరు చట్టం 13 (4) విభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో MRHFL తగిన చర్యలు చేపడుతుంది. రుణగ్రహీతల వివరాలు మరియు సెక్యూర్డ్ ఆస్తుల వివరములు ఈ దిగువ సూచించటమైనది.

వ. నెం	రుణగ్రహీత పేరు/ సహ దరఖాస్తుదారు/ సహ రుణగ్రహీత	చిరునామా	బకాయి
1	రుణగ్రహీత వీర వెంకటరావు మేడిశెట్టి	T.S నెం: 709/1, పాత వార్డ్ నెం:3, కొత్త వార్డ్ నెం:5, బ్లాక్ నెం:12, డోర్ నెం:7-17-195/1/B, శ్రీ నగర్, 2వలైన్, గుంటూరు, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్-522002 మరియు డోర్ నెం:4-15-46/1, 6వ లైన్, భరత్ పేట, గుంటూరు (మునిసిపల్ కార్పొరేషన్), గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002	05.06.2022 నాటికి రూ.9,76,217.00
2	సహ దరఖాస్తుదారు/ సహ రుణగ్రహీత దుర్గా మహాలక్ష్మీ మేడిశెట్టి	T.S నెం: 709/1, పాత వార్డ్ నెం: 3, కొత్త వార్డ్ నెం:5, బ్లాక్ నెం:12, డోర్ నెం:7-17-195/1/B, శ్రీ నగర్, 2వలైన్, గుంటూరు, గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్-522002 మరియు డోర్ నెం: 4-15-46/1, 6వ లైన్, భరత్ పేట, గుంటూరు (మునిసిపల్ కార్పొరేషన్), గుంటూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002	

సెక్యూర్డ్ / తనఖా ఆస్తి షెడ్యూల్

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, శ్రీనగర్, 2వ లైన్, పాత మున్సిపల్ వార్డ్ నెం: 3, కొత్త వార్డ్ నెం: 5, బ్లాక్ నెం: 12, T.S నెం: 709/1, డోర్ నెం. 7-17-195/1/B, అసెస్‌మెంట్ నెం: 151938లో 50 చదరపు గజాల స్థలం అందలి RCC హౌస్‌కు సరిహద్దులు: తూర్పు: భూక్య లోక్ నాయక్ గారి ఆస్థి, దక్షిణం: కూరపాటి రాధాకృష్ణ మూర్తి గారి ఆస్థి, పడమర: మల్లుల రజినీదేవి గారి ఆస్థి, ఉత్తరం: పడమర వైపున ఉన్న మున్సిపల్ రోడ్డుకు రాకపోకలు జరుపుటకు వదిలిన 3 అడుగుల వెడల్పు గల జాయింట్ దారి, ఈ హద్దుల మధ్య 50 చ॥గ॥ లేదా 41.80 చ॥మీ॥ RCC ఇల్లు, కరెంటు సర్వీసు నెం.S.C.401886

స్థలం: విజయవాడ
తేది: 22-06-2022
అధీకృత అధికారి
M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
A Government of India Undertaking
Andhra Corporation

సీతారాంపురం బ్రాంచి : ఏలూరు రోడ్డు, కొల్లిపరవారి వీధి, సీతారాంపురం - 520003

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) : అప్లికెంట్స్ : 1) ఎ) మిస్ కొక్కు హరిప్రియ, తల్లి : కె. అనూరాధ, ఫ్లాట్ నెం. 401, 5వ అంతస్తు, ద్వారకామయ్ టవర్స్, వారణాసివారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002. బి) మిస్ కొక్కు హరిప్రియ, తల్లి : కె.అనూరాధ, ఫ్లాట్ నెం. 13, 4వ అంతస్తు, రంగసాయి టవర్స్, వారణాసివారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002. సి) మిస్ కొక్కు హరిప్రియ, తల్లి: కె. అనూరాధ, డి.నెం. 13-209, తాడేపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522501. 2) ఎ) మిస్ కొక్కు మౌనిక శ్రీలక్ష్మి, తల్లి : కె. అనూరాధ, ఫ్లాట్ నెం. 401, 5వ అంతస్తు, ద్వారకామయ్ టవర్స్, వారణాసివారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002. బి) మిస్ కొక్కు మౌనిక శ్రీలక్ష్మి, తల్లి : కె. అనూరాధ, ఫ్లాట్ నెం. 13, 4వ అంతస్తు, రంగసాయి టవర్స్, వారణాసివారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002. సి) మిస్ కొక్కు మౌనిక శ్రీలక్ష్మి, తల్లి : కె. అనూరాధ, డి.నెం. 13-209, తాడేపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522501. కో-అప్లికెంట్స్ / హామీదారులు : 1)ఎ) కొక్కు అనూరాధ, తండ్రి : కె. సుబ్బారావు, ఫ్లాట్ నెం. 401, 5వ అంతస్తు, ద్వారకామయ్ టవర్స్, వారణాసివారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002. బి) కొక్కు అనూరాధ, తండ్రి : కె. సుబ్బారావు, ఫ్లాట్ నెం. 13, 4వ అంతస్తు, రంగసాయి టవర్స్, వారణాసివారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002. సి) కొక్కు అనూరాధ, తండ్రి : కె. సుబ్బారావు, డి.నెం. 13-209, తాడేపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522501. 2) ఎ) కొక్కు సుబ్బారావు, తండ్రి : కె. అప్పయ్య, ఫ్లాట్ నెం. 401, 5వ అంతస్తు, ద్వారకామయ్ టవర్స్, వారణాసివారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002. బి) కొక్కు సుబ్బారావు, తండ్రి : కె. అప్పయ్య, ఫ్లాట్ నెం. 13, 4వ అంతస్తు, రంగసాయి టవర్స్, వారణాసివారి వీధి, సీతారాంపురం, విజయవాడ - 520002. సి) కొక్కు సుబ్బారావు, తండ్రి : కె. అప్పయ్య, డి.నెం. 13-209, తాడేపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522501.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) (ఇకనుండి SARFAESI చట్టంగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతారాంపురం బ్రాంచి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

SARFAESI చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 09-02-2022 ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 06-04-2022న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ ఆస్తి అమ్మకంనకు నిర్ణయించిన రిజర్వు ధర రూ. 56,22,000/- (అక్షరాల యాభై ఆరు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే). సదరు చెప్పిన ఆస్తిని కొనుగోలు చేయుటకు బిడ్డరు ఎవ్వరూ ముందుకురాని పక్షంలో, మా బ్యాంక్ వారి రికవరీ విధాన మార్గదర్శకముల ప్రకారం, ఇ-వేలం యొక్క ప్రతిసారి రిజర్వు ధర తగ్గించబడునని దయచేసి గమనించగలరు.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

(ఎ) ఇదేతరహా సెక్యూర్డ్ ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా కూడా ఆస్తి విక్రయించవచ్చును.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 09-02-2022 నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. (SARFAESI చట్టం, 2002, 13(8) పరిధిలో విడిపించుకునే హక్కు లభిస్తుంది). అట్లుచేయనిచో, పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

షెడ్యూల్ ఆస్తి

శ్రీ కొక్కు సుబ్బారావు, తండ్రి : కొక్కు అప్పయ్య గారి పేరిట గుంటూరు జిల్లా, తాడేపల్లి మున్సిపాలిటి & మండలం, బ్లాక్ నెం. 13, ఆర్.ఎస్.నెం. 72, డి.నెం. 13-209 వద్ద 205.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్స్‌తో కూడిన నివాస భవనము. హద్దులు : ఉత్తరం : ముత్యాల వెంకటేశ్వరరావు గారి స్థలము, దక్షిణం : 18 అ॥ వెడల్పు జాయింట్ రోడ్డు, తూర్పు : సోముల శ్రీనివాసరావు గారి స్థలము, పడమర : మున్సిపల్ రోడ్డు.

తేది : 20-01-2023
ప్రదేశం : సీతారాంపురం
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

CUB
TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: నెం. 24-బి, గాంధీనగర్, కుంభకోణం-612001,
E-Mail id: crmd@cityunionbank.in,
Phone: 0435-2432322, Fax: 0435-2431746

SARFAESI యాక్ట్ 2002 క్రింద టెండరు మరియు వేలం అమ్మకపు ప్రకటన

దిగువ ఆస్తులు సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టబడినవి, రుణగ్రహీతలు/హామీదారులచే బ్యాంకుకు 02.07.2022 నుండి బాకీపడిన ఇతర బకాయిలు మరియు ఇతర వ్యయాలతోపాటు చార్జ్‌చేయబడిన తదుపరి వడ్డీతోపాటు 30.11.2022 నాటికి రూ.1,45,45,050/- (రూపాయలు ఒక కోటి నలభై ఐదు లక్షల నలభై ఐదు వేల యాభై మాత్రమే)లను రికవరీచేయుట కొరకు షార్ఫ్సీ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)&9 క్రింద బ్యాంకు యొక్క అధీకృత అధికారిచేత టెండరు మరియు బహిరంగ వేలంలో ఆస్తులను విక్రయించుట జరుగుతుంది రుణగ్రహీతలు/ హామీదారులు. నం.1) మెసర్స్ కెవిఎస్‌విఎస్ ఎంటర్‌ప్రైజెస్, డోర్ నం.6/2, పోలేరమ్మ టెంపుల్ దగ్గర, నార్త్ బైపాస్ రోడ్డు, ఒంగోలు-523002. నం.2) శ్రీ మందాడ భాను ప్రసాద్, తండ్రి శ్రీ సీతారామయ్య, డోర్ నం.9-95, పత్తపాడు, కారవాడి గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశం-523182. మరియు: శ్రీ మందాడ భాను ప్రసాద్, తండ్రి శ్రీ సీతారామయ్య, ఇ.నం.8-165-3/7, సిరి వెంకట నివాసం, రాజీవ్ నగర్, ఒంగోలు, ప్రకాశం-523002. నం.3) శ్రీమతి మందాడ హరిత అలియాజ్ ఆలపాటి హరిత, భర్త శ్రీ మందాడ భాను ప్రసాద్, డోర్ నం.9-95, పత్తపాడు, కారవాడి గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశం-523182. మరియు: శ్రీమతి మందాడ హరిత, భర్త శ్రీ మందాడ భాను ప్రసాద్, ఇ.నం.8-165-3/7, సిరి వెంకట నివాసం, రాజీవ్ నగర్, ఒంగోలు, ప్రకాశం-523002.

మా బ్యాంకుకు తాకట్టుపెట్టబడిన స్థిరాస్తి

షెడ్యూలు-ఎ: ఆస్తి యజమాని శ్రీమతి మందాడ హరిత అలియాజ్ ఆలపాటి హరిత భర్త శ్రీ మందాడ భాను ప్రసాద్)

గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-రిజిస్ట్రేషన్, తెక్కెకల్లపాడు పంచాయత్ టెక్కెల్లపాడు గ్రామం, డోర్ నం.64, ఎక.1.00సెంట్లకుగాను, ది షెడ్యూలు ఆస్తి: ప్లాట్ నం.14, సరిహద్దులు: తూర్పు: 16అ.ల వెడల్పు రోడ్డు-37 అ.లు, దక్షిణం: 33అ.ల వెడల్పు రోడ్డు-44అ.లు, పడమర: ప్లాట్ నం.12-37అ.లు, ఉత్తరం: ప్లాట్ నం.15-44అ.లు, ఈ సరిహద్దుల్లో విస్తీర్ణం 180.80చ.గ.లు లేదా 151.24చ.మీ.ల ఖాళీ సైటు.

రిజర్వు ధర: రూ.15,00,000/- (రూపాయలు పదిహేను లక్షలు)

షెడ్యూలు-సి: (ఆస్తి యజమాని శ్రీమతి మందాడ హరిత అలియాజ్ అలపాటి హరిత భర్త శ్రీ మందాడ భాను ప్రసాద్)

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-రిజిస్ట్రేషన్, ఇప్పుడు కొరిటెపాడు సబ్-రిజిస్ట్రేషన్, గోరంట్ల పంచాయత్, గోరంట్ల గ్రామం, డోర్ నం.296 ఎక.1.34సెంట్లకుగాను ఆమోదిత లేఔట్ ఫైల్ నం. ఇ1/40/94 ప్రకారం, ది షెడ్యూలు ఆస్తి పార్ట్ ఆఫ్ ప్లాట్ నం.లు109, 110& 111. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.లు100, 101, 102-85అ.లు, దక్షిణం: ప్లాట్ నం.109-53అ.లలో మిగతా సైటు, పడమర: 33అ.ల వెడల్పు రోడ్డు-85అ.లు, ఉత్తరం: ప్లాట్ నం.112-53అ.లు, ఈ సరిహద్దుల్లో 500చ.గ.లు లేదా 418చ.మీ.ల ఖాళీ సైటు.

రిజర్వు ధర: రూ.55,00,000/- (రూపాయలు యాభై ఐదు లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు మరియు వేలం అమ్మకం తేది	వేదిక
24-02-2023	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు-పట్నం బజార్ బ్రాంచి, డోర్ నం.23-6-122, రామ ఎంక్లేవ్, పట్నం బజార్, గుంటూరు, ఆం.ప్ర.-522003. Telephone No.08632-222005, Cell No.9390735612.

టెండరు మరియు వేలం అమ్మకం యొక్క నియమాలు& నిబంధనలు:
(1) ఆసక్తిగల బిడ్డరుదారులు వేలంలో స్వయంగా హాజరుకావలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు తమంతట తాముగా బిడ్డింగ్‌చేయుటలో అతని/ఆమె ఈ విషయంలో వ్రాతపూర్వకంగా ప్రకటన ఇవ్వవలెను. (2) ఆసక్తిగల బిడ్డరుదారులు టెండరు ఫారాలను ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు-పట్నం బజార్ శాఖ, డోర్ నం.23-6-122, రామ ఎంక్లేవ్, పట్నం బజార్, గుంటూరు, ఆం.ప్ర.-522003 వారి నుండి పొందవచ్చును. (3) ఆసక్తిగల బిడ్డరుదారులు సీల్డు ఎన్వలప్‌లో కావరుపై అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు ఇందు సూచించిన టెండరు మరియు వేలం అమ్మకం తేదీన మ॥ 12.00గం.లు లేదా ముందుగా "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్"పేరున తీసిన రిజర్వు ధరలో 10% ధరావత్తు కొరకు పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్టుతోపాటు నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్స్‌ను దాఖలుచేయవలెను. (4) ఆస్తులను పరిశీలించుట మరియు ఇతర వివరాల కొరకు, ఆసక్తిగల కొనుగోలుదారు టెలిఫోన్ నం.08632-222005, సెల్ నం.9390735612 పై సంప్రదించవచ్చును. (5) ఆస్తులు "ఎక్కడ ఏది అక్కడ అలాగే ఉంటుంది" అనే ప్రాతిపదికన విక్రయించబడుతుంది. (6) సీల్డు టెండర్లను ఇందు సూచించిన టెండరు మరియు వేలం అమ్మకం తేదీన మ॥ 01.00గం.లకు ఆసక్తిగల బిడ్డరుదారుల సమక్షంలోనే తెరవబడుతాయి. సాధారణంగా టెండరు ప్రక్రియ పూర్తి అయిన తరువాత అదీకృత అధికారి ఉద్దేశ్యంతో క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో స్వీకరించిన ఒక దానిని గరిష్ఠ బిడ్‌గా కోట్‌చేయుటకు ఆసక్తిగల బిడ్డర్లుకు బహిరంగ వేలం నిర్వహించబడుతుంది మరియు ఇట్టి విషయంలో, గరిష్ఠ బిడ్‌కి వ్యక్తికి అమ్మకం ప్రకటించబడుతుంది. అమ్మకం అయితే, అది సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది. (7) గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకం పూర్తి అయిన వెంటనే అమ్మకం మొత్తాలలో ధరావత్తుతో కలిపి 25%ను చెల్లించవలసి ఉంటుంది మరియు మిగతా 75% మొత్తాలను అమ్మకం ఆమోదించబడిన 15 రోజుల్లోగా చెల్లించవలసి ఉంటుంది, విఫలం చెందిన ఇట్టి ముందు డిపాజిట్‌చేసిన 25% బ్యాంకుచేత జప్తుచేయబడుతుంది. (8) అమ్మకం సర్టిఫికేట్‌ను నిర్ణీత సమయంలోగా పూర్తి అమ్మకం నిర్ధారణ అయిన తరువాతనే గెలుపొందిన బిడ్డరు పేరున మాత్రమే జారీచేయబడుతుంది. (9) గెలుపొందిన కొనుగోలుదారు చట్టం క్రింది వర్తించునట్లుగా కన్వీయెన్స్, అట్టి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫిజులు మొ॥నవి చెల్లించుట కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులను భరించవలసి ఉంటుంది. (10) గెలుపొందిన బిడ్డరుదారు అన్ని చట్టబద్ధ బకాయిలు (చట్టబద్ధ ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బాకీలు), టిడిఎస్, ఏవేని జిఎస్‌టి ఉన్నచో దానిని, ప్రభుత్వ, ప్రభుత్వ సంస్థలు మరియు లోకల్ బాడీలకు చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించవలసి ఉంటుంది. (11) అదీకృత అధికారి ఏ కారణం చూపకనే బిడ్స్‌ను ఆమోదించు లేదా తిరస్కరించు లేదా వాయిదావేయు లేదా రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.

ప్రదేశం: కుంబకోణం, తేది: 20.01.2023.
ఆధీకృత అధికారి.

రిజిస్టర్డ్ ఆఫీస్: 149, టిఎస్ఆర్ (బిగ్) వీధి, కుంభకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001
CIN - L65110TN1904PLC001287,
Telephone No.0435-2402322, Fax: 0435-2431746, Website: www.cityunionbank.com

దక్షిణమధ్య రైల్వే

మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

'ఇ' వేలం లీజింగ్ ద్వారా వాణిజ్య సంపాదన మరియు ఛార్జీల రాబడి కాంట్రాక్టుల కోసం గుంటూరు డివిజన్ యొక్క సంయుక్త నెలవారీ జాబితా

PUB/0072

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ సెంట్రల్ రైల్వే, గుంటూరు డివిజన్, గుంటూరు ఇరెప్స్ వెబ్ పోర్టల్ యొక్క ఇ వేలం లీజింగ్ మోడుల్స్ ద్వారా ఇ బిడ్స్‌ని ఆహ్వానించడమైనది. ప్రచురణ వివరాల జాబితా క్రింది విధంగా ఉంది.

క్ర. సం.	ఒప్పందం యొక్క విధానం	స్టేషన్/ లొకేషన్/రాక్ లింక్	ఒప్పందం యొక్క గడువు	ఇఎమ్‌డి విలువ	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	టూ వీలర్ మరియు ఇతర పార్శిల్స్ ప్యాకింగ్	నంద్యాల	3 years	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 10-02-2023
2	తనిఖీ కోసం ఉంచబడిన వాగన్లను శుభ్రపరచడం	నల్లపాడు	3 years	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 10-02-2023

సైకిల్/స్కూటర్/మోటార్‌సైకిల్/పార్కింగ్ స్టాండ్ యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ

క్ర. సం.	ఒప్పందం యొక్క విధానం	స్టేషన్	ఏరియా	ఒప్పందం యొక్క గడువు	ఇఎమ్‌డి విలువ	వేలం ప్రారంభ తేది మరియు సమయం
1	మామూలు పార్కింగ్ స్టాండ్	నడికుడి (ఎన్‌డికెడి)	200.00Sq Mtrs	3 years	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-02-2023
2	మామూలు పార్కింగ్ స్టాండ్	చిన్నరావూరు (సిఐవి)	200.00 Sq Mtrs	3 years	5శాతం బిడ్ విలువ	11:00 hrs of 06-02-2023

ఇ-టెండర్లలో పాల్గొనేందుకు ఐరెప్ ఇ వేలం లీజింగ్‌లో తమను తాము నమోదు చేసుకోవడం మరియు డిజిటల్ సంతకం సర్టిఫికేట్ పొందడం టెండరర్ల యొక్క బాధ్యత. ఇ వేలం లీజింగ్‌లో పాల్గొనడానికి ముందస్తు అవసరాల కోసం మాన్యువల్ మరియు మార్గదర్శకాల క్రింద ఐరెప్స్ పోర్టల్ www.ireps.gov.in ద్వారా అందుబాటులో ఉన్నాయి. కింద సంతకం చేసిన వారి కార్యాలయానికి టెండరర్ పిలవబడినప్పుడు అవసరమైన పత్రాలను సమర్పించాలి. టెండర్‌కు సంబంధించి అవసరమైన పత్రాల చెల్లింపు లేదా అప్‌లోడ్ సమయంలో ఐరెప్స్ పోర్టల్‌లో ఏర్పడే ఏదైనా అడ్డంకికి రైల్వే పరిపాలన బాధ్యత వహించదు. టెండర్ ఫారంలో నిర్దేశించిన అన్నీ షరతులను నెరవేర్చకుండా స్వీకరించిన టెండర్లు సంక్షిప్తంగా తిరస్కరించబడతాయి. పై టెండర్ కి సంబంధించిన మొత్తం వివరాలు ఇ వేలం లీజింగ్ మోడ్యూల్ www.ireps.gov.in పోర్టల్ లో అందుబాటులో ఉంటాయి.

సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు.

ఇ-టెండర్ నోటీసు నం.1-3/2023
తేది: 19.01.2023

PUB/0073

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, www.ireps.gov.in ద్వారా ఆసక్తిగల పార్టీ నుండి మూడు సంవత్సరాల కాలానికి కింది కార్యకలాపాల కోసం కాంట్రాక్టులను ఇవ్వడానికి ఇ-టెండర్లు ఆహ్వానించడమైనది. ఐరెప్స్ అప్లికేషన్‌లో బహుళ బ్యాంకులు: నెట్ బ్యాంకింగ్/డెబిట్‌కార్డ్ మరియు క్రెడిట్ కార్డ్ ద్వారా మాత్రమే అనుమతించబడిన విధంగా ఆన్‌లైన్ మోడ్‌ల ద్వారా టెండర్ కోసం దిగువ నిర్దేశించిన విధంగా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్ చేయలని టెండర్ దారులందరూ ఆహ్వానించబడ్డారు.

టెండర్ నోటీసు నం.	టెండర్ యొక్క వివరాలు	1వ సంవత్సరం లైసెన్స్ ఫీజ్ కోసం రిజర్వు ధర	ధరావత్తు మొత్తం డిపాజిట్ (రూ)
2/2023/ఎన్ఎఫ్ఆర్/ ఫిష్ స్పా	గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద ఫిష్ పెడిక్యూర్/ ఫిష్ స్పా అందించడానికి కియోస్క్ ఏర్పాటు చేయడం	(₹) 80,000/-	4,800/-
1/2023/ఎన్ఎఫ్ఆర్/ సెల్ కియోస్క్	గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద సెల్ ఫోన్ల ఉపకరణాలు అమ్మడం, సెల్‌ఫోన్లు రిపేరు చేయడం, గిఫ్ట్ ఆర్టికల్స్ అమ్మడం, రీచార్జ్ కూపన్లు, జెరాక్స్ మిషన్లు మరియు లామినేషన్ చేయడం కోసం కియోస్క్	(₹) 3,31,128/-	19,900/-
3/2023/ఇఎమ్‌సి	గుంటూరు డివిజన్ ఎస్.సి. రైల్వే యొక్క గుంటూరు రైల్వే స్టేషన్ వద్ద అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు	(₹) 94,525/-	10,100/-

ఇ-టెండర్లలో పాల్గొనడానికి డిజిటల్ సంతకం సర్టిఫికేట్ పొందడం టెండరర్ల యొక్క బాధ్యత. అర్హతకు సంబంధించిన పత్రాలను ఐరెప్స్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. కింద సంతకం చేసిన వారి కార్యాలయానికి టెండరర్ పిలవబడినప్పుడు అవసరమైన పత్రాలను సమర్పించాలి. టెండర్‌కు సంబంధించి అవసరమైన పత్రాల చెల్లింపు లేదా అప్‌లోడ్ సమయంలో ఐరెప్స్ పోర్టల్‌లో ఏర్పడే ఏదైనా అడ్డంకికి రైల్వే పరిపాలన బాధ్యత వహించదు. టెండర్ ఫారంలో నిర్దేశించిన అన్నీ షరతులను నెరవేర్చకుండా స్వీకరించిన టెండర్లు సంక్షిప్తంగా తిరస్కరించబడతాయి.

టెండర్లు ముగింపు తేది మరియు సమయం: 14.02.2023 మ.15.00గం.
పై టెండర్ యొక్క పూర్తి వివరాలు ఇ-పోర్టల్ www.ireps.gov.in లో ఇవ్వబడ్డాయి.
బిడ్ సమర్పణ యొక్క వివరాల కోసం, దయచేసి వెబ్‌సైట్ పోర్టల్ www.ireps.gov.in ను సూచించండి.
పై పోర్టల్ ద్వారా తేబడిన టెండర్ల కోసం ఆన్‌లైన్ బిడ్‌లు డిజిటల్ సంతకం చేయాలి.

A0111
సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, గుంటూరు.

సంపాదకీయం

నేను సైతం..!

'దేశం మనదే తేజం మనదే/ ఎగురుతున్న జెండా మనదే/...అందాల బంధం ఉంది ఈ నేలలో/ ఆత్మీయ రాగం ఉంది ఈ గాలిలో/ ఏ కులమైనా ఏ మతమైనా/ భరతమాతకొకటేలేరా' అంటూ ఈ నేలతోను, ఈ గాలితోను మమేకమైన ప్రజల ఆత్మీయ బంధాన్ని, దేశభక్తిని నెమరువేసుకుంటాడు కులశేఖర్. ఆసేతు హిమాచలం ఎందరో త్యాగమూర్తుల రక్తతర్పణతో పులకించిన నేల ఇది. ఎందరో పోరాట యోధుల పద స్పర్శతో పదునెక్కిన భూమి ఇది. 'భారతదేశం నా మాతృభూమి/ భారతీయులందరూ నా సహోదరులు' అన్న ఐక్యతా నినాదం...ప్రతిరోజూ కోట్లాది మంది భారతీయులు పలికే జాతీయభావం దేశ నలుమూలలా ప్రతిధ్వనిస్తూనే వుంది. భిన్న కులాలు, మతాలు, భాషలు, ప్రాంతాల మధ్యనున్న ఐక్యతాభావాన్ని చెడగొట్టి హిందుత్వమే ఈ దేశంలో మిగలాలని...ఒకే మతం, ఒకే జాతి అంటూ తంపులు పెట్టే గుంపులు నిస్సిగ్గుగా దేశభక్తి ముసుగు ధరించి, ప్రజల మధ్యనే తిరుగుతున్నాయి. హిందుత్వ అంటే జాతీయత అనే భావనను చొప్పించే యత్నం తీవ్రంగా జరుగుతోంది. 'ప్రతివాడూ తన నిజస్వరూపం ఎవరో వొకరి ముందు బయట పెడతాడు' అంటాడు బుచ్చిబాబు.

నిజానికి మన ప్రజల్లో దేశభక్తి భావన చాలా బలంగా నాటుకొని వుంది. ఎందరో పోరాట వీరుల త్యాగాల ఫలితం మన స్వాతంత్ర్యం. జాతీయోద్యమంలో అన్ని మతాలకు, కులాలకు చెందిన వారు భాగస్వాములయ్యారు. ప్రజల్లో దేశభక్తి భావన నాటుకొని వుంది కనుకనే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ చిన్నా పెద్దా బేధం లేకుండా పోరాటంలో ముందుపీఠిన నిలిచారు. మహిళలు బయటకు రావాలంటే సవాలక్ష అడ్డంకులున్న కాలంలోనే కొంగు నడుముకు బిగించి కదనరంగంలో కాలుమోపారు. ఏ దశలోనూ కుల మతాల ప్రస్తావనే లేదు... స్వాతంత్ర్య కాంక్ష తప్ప. నిజాం సంస్థానాధీశునికి వ్యతిరేకంగా హిందూ, ముస్లిం రైతులు కలిసి పోరాడితే, జమ్ము-కాశ్మీర్‌లో హిందూ మహారాజుకు వ్యతిరేకంగా హిందూ, ముస్లింలు కలిసి పోరాడారు. ఇక్కడ రాజు ఎవరన్నదానితో నిమిత్తం లేకుండా ప్రజలందరూ కలిసే పోరాటం చేశారు. అలాంటిది... ఇప్పుడు పలానావాళ్లు దేశభక్తులు..పలానావాళ్లు దేశభక్తులు కాదు అని ముద్రలు వేస్తున్నారు. స్వాతంత్ర్యోద్యమంలో సైనికులు కూడా మేము సైతం అంటూ... కాంగ్రెస్, కమ్యూనిస్టు, ముస్లిం లీగ్ జెండాలు కట్టుకుని బ్రిటిష్ వారికి వ్యతిరేక తిరుగుబాటు చేశారు. అలాగే దేశ విముక్తి కోసం నాటి పంథా సరైందికాదన్న భావనతో స్వయంగా తానే అజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి... 'నేను సైతం/ ప్రపంచాబ్జపు/ తెల్లరేకై పల్లవిస్తాను!/ నేను సైతం/ విశ్వవీణకు/ తంత్రినై మూర్ఛనలు పోతాను!/ నేను సైతం/ భువన భవనపు/ బావుటానై పైకి లేస్తాను!' అంటూ కదనరంగంలోకి దూసుకొచ్చిన అగ్నికణం సుభాష్ చంద్రబోస్. 'స్వేచ్ఛ ఎవ్వరి నుండి ఇవ్వబడదు... మనకు మనమే తీసుకోవాలి' అంటూ తన పంథాలో తాను పోరాటం చేశాడు.

జాతీయోద్యమంలో రకరకాల పాయలుగా దేశ విముక్తి కోసం పోరాటం చేశారు. కానీ అసలు ఆ జాతీయోద్యమంతోనే సంబంధం లేనివారు ఇప్పుడు దేశభక్తి గురించి మాట్లాడడం విడ్డూరం. చప్పట్లు కొట్టాలని, లైట్లు ఆర్పాలని, క్యాండిల్స్ వెలిగించాలని, జాతీయ జెండాను వాట్సప్ డి.పి గా పెట్టుకోవాలని...ఇదే దేశభక్తి అని ఆర్భాటం చేస్తున్నారు. అసలైన దేశభక్తులు... మేము దేశభక్తులమని నిరూపించుకోవాల్సిన పరిస్థితిలోకి నెట్టబడుతున్నారు. నాడు ప్రత్యక్షంగా దోపిడీ చేసిన సామ్రాజ్యవాదం... నేడు పరోక్షంగా దోపిడీ చేస్తోంది. దానికి వ్యతిరేకంగా నిలబడి, కార్పొరేట్ల దోపిడీని, సామ్రాజ్యవాద సంస్కృతిని ప్రతిఘటించడం ఇవాళ నిజమైన దేశభక్తి. దేశం కోసం ఏమైనా చేయాలనే భావం ప్రజల్లో నిబిడీకృతమై వుంది. సాంస్కృతిక ఉద్యమాల ద్వారా దేశభక్తి మళ్లీ పునరుత్తేజం పొందుతుంది. 'దేశం కోసం చావడానికి సాహసం చెయ్యకపోతే, దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిది?' అని పిడికిలెత్తిన సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు జనవరి 23ను 'దేశభక్తి దినోత్సవం'గా పాటిస్తున్నారు. మతాల పేరుతో దేశభక్తిని కొలిచే పద్ధతులకు స్వస్తి చెప్పి, సుభాష్ చంద్రబోస్ నింపిన స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడమే నిజమైన దేశభక్తిగా నడుం కట్టాలి.

మంచి మాట



సాధారణ ప్రజానీకానికి
మతమంటే ఏమిటో తెలియదు.
వాళ్ళకు దేవుడొక్కడే.
జీవితావసరాలే
ఆ దేవుడు.
- ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్

చే పోరాట బాటలో క్యూబాకు సంఘీభావం

సందర్భం

వి. శ్రీనివాసరావు

యువతరానికి స్ఫూర్తి ప్రదాత చే గువేరా పేరు వినని వారుండరు. ఆయన జీవితం, కృషి తెలియకపోయినా, రచనలు చదవకపోయినా ఆ పేరు వింటేనే స్ఫూర్తి పొందే వారి సంఖ్య మన దేశంలోను, ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల్లోనూ ఎక్కువగానే ఉంది. ఫైడల్ క్యాస్ట్రోతో కలిసి క్యూబా విప్లవానికి నేతృత్వం వహించిన ధీశాలి చే. ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, గెరిల్లా వ్యూహకర్త. 1959 జనవరి 1న బటిస్టా నిరంకుశత్వ కోరల నుండి విముక్తి అయిన క్యూబాకు ఆయన తొలి ఆర్థిక మంత్రి. మంత్రి హోదాలో భారతదేశాన్ని కూడా ఆయన సందర్శించాడు. క్యూబా విప్లవంతో సంతృప్తి చెందకుండా అమెరికా సామ్రాజ్యవాద అమానుష దోపిడీ నుండి మొత్తం లాటిన్ అమెరికాను విముక్తి చేయాలని సంకల్పించాడు. అంతకు ముందు 19వ శతాబ్దంలో స్పానిష్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జోష్ మార్టి స్ఫూర్తితో పదవిని త్యజించి లాటిన్ అమెరికా విముక్తికై పోరు బాట పట్టాడు. గెరిల్లా పోరాటం సాగిస్తున్న సమయంలో సిఐఏ కుట్రకు బలై 1976 అక్టోబరు 9న బొలీవియాలో అమరుడయ్యాడు. నాటి నుండి నేటి వరకు లాటిన్ అమెరికా గడ్డ మీద ఆయన పేరు మారుమోగుతూనే ఉంది.

1928 జూన్ 14వ తేదీన అర్జెంటీనాలో జన్మించిన చే గువేరా మెడికల్ విద్యార్థిగా అనేక ఉద్యమాలు నిర్వహించాడు. లాటిన్ అమెరికా ప్రజల జీవితాలను అధ్యయనం చేయడానికి 1952లో అత్యంత ప్రాచుర్యం పొందిన మోటార్ సైకిల్ యాత్రను సాగించాడు. ఆయన రాసిన మోటార్ సైకిల్ డైరీలు ఇప్పటికీ అధ్యయనానికి మార్గదర్శిగా ఉంటాయి. చే గువేరా వారసురాలిగా ఆయన కుమార్తె అలైదా గువేరా, మనవరాలు ఎస్తేఫానియా గువేరా రేపు మొదటిసారి విజయవాడ నగరాన్ని సందర్శించనున్నారు. ఇప్పటికే విజయవాడ ప్రముఖులతో ఆహ్వాన సంఘం ఏర్పడి వారిద్దరికీ ఘన స్వాగతం పలికేందుకు సన్నద్ధమవుతున్నది. ఆమె భారత పర్యటన సందర్భంగా కేరళలో గౌరియమ్మ తొలి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి సహజంగానే ఉంటుంది.

డా॥ అలైదా గువేరా కేవలం చే కుటుంబ వారసురాలు మాత్రమే కాదు. ఆయన ఆశయాలను కూడా పుణికి పుచ్చుకున్న రాజకీయ వారసురాలు కూడా. మానవ హక్కుల ఉద్యమంలో ప్రముఖ నాయకురాలు. వికీపీడియాలో వచ్చిన వివరాలను బట్టి 1960 నవంబర్ 24న చే గువేరా, అలైదా మార్చ్ దంపతులకు జన్మించిన పెద్ద కుమార్తె. ఆమె ప్రముఖ చిన్నపిల్లల వైద్యురాలు. హవానాలో ప్రఖ్యాతి గాంచిన విలియం సోలర్ పిల్లల ఆసుపత్రిలో వైద్యురాలిగా పని చేస్తున్నారు. క్యూబా లోనే కాకుండా అంగోలా, ఈక్వెడార్, నికరాగువా తదితర దేశాల్లో కూడా ఆమె వైద్య సేవలందించారు. వైద్య రంగంపై ఆమెకున్న అంకిత భావం, సాధికారత మైఖేల్ మూర్ (హాలీవుడ్ దర్శకుడు) నిర్మించిన "సికో" డాక్యుమెంటరీ చిత్రంలో ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూ చూస్తే అర్థమవుతుంది. ఆరోగ్య సంరక్షణపై ఆమెకు సమగ్ర అవగాహన ఉంది. వైద్య రంగంలోనే కాకుండా మానవ హక్కులు, వర్ధమాన దేశాల రుణ విముక్తి తదితర అంశాలపై ఆమె అధ్యయనం చేశారు. గతంలో భారత దేశాన్ని పలు సందర్భాల్లో సందర్శించి ఉపన్యసించారు. అనేక దేశాల్లో క్యూబా సంఘీభావ సభల్లో పాల్గొన్నారు. మరలా 24 సంవత్సరాల తర్వాత ఇప్పుడు భారతదేశానికి వస్తున్నారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు. వారిలో ఒకరైన ఎస్తేఫానియా (అర్థశాస్త్రంలో అధ్యాపకురాలు) ఆమెతో విజయవాడకు వస్తున్నారు.

ఫైడల్ క్యాస్ట్రోతో కలిసి క్యూబా విప్లవానికి నేతృత్వం వహించిన ధీశాలి చే. ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, గెరిల్లా వ్యూహకర్త. 1959 జనవరి 1న బటిస్టా నిరంకుశత్వ కోరల నుండి విముక్తి అయిన క్యూబాకు ఆయన తొలి ఆర్థిక మంత్రి. మంత్రి హోదాలో భారతదేశాన్ని కూడా ఆయన సందర్శించాడు. క్యూబా విప్లవంతో సంతృప్తి చెందకుండా అమెరికా సామ్రాజ్యవాద అమానుష దోపిడీ నుండి మొత్తం లాటిన్ అమెరికాను విముక్తి చేయాలని సంకల్పించాడు. అంతకు ముందు 19వ శతాబ్దంలో స్పానిష్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జోష్ మార్టి స్ఫూర్తితో పదవిని త్యజించి లాటిన్ అమెరికా విముక్తికై పోరు బాట పట్టాడు. గెరిల్లా పోరాటం సాగిస్తున్న సమయంలో సిఐఏ కుట్రకు బలై 1976 అక్టోబరు 9న బొలీవియాలో అమరుడయ్యాడు. నాటి నుండి నేటి వరకు లాటిన్ అమెరికా గడ్డ మీద ఆయన పేరు మారుమోగుతూనే ఉంది.

అలైదా నాలుగున్నర సంవత్సరాల వయసులో చే గువేరా క్యూబాను వదిలి లాటిన్ అమెరికా విముక్తికై కాంగోకు బయలుదేరి వెళ్ళాడు. ఆయన చనిపోయే నాటికి అలైదాకు 7 సంవత్సరాల వయసు. ఈ రెండున్నరేళ్ళలో మధ్యలో ఒకసారి రహస్యంగా వచ్చి కలుసుకున్నాడు. పోరాటంలో నిండా మునిగి ఉంటూనే తండ్రిగా చే గువేరా తన బిడ్డల్ని ఉత్తరాల ద్వారా ప్రభావితం చేయడానికి ప్రయత్నించాడు. చిన్న పిల్లల కథలు, డ్రాయింగ్స్ ద్వారా అభ్యుదయ భావాలను వ్యక్తీకరించేవాడు. అమలు జరపని వాగ్దానాలు చేయవద్దని అలైదా తమ్ముడు కేమిలోకు రాసిన ఉత్తరాల్లో చెప్పాడు. చే గువేరా రచనల ద్వారా ఉత్తేజితురాలైన అలైదా తన జీవితాన్ని కూడా అందుకు అనుగుణంగా మలుచుకున్నారు. ఆ స్ఫూర్తితోనే అంగోలా మెడికల్ మిషన్‌లో భాగస్వామి అయ్యారు. 2004లో వెనిజులాలో మిలటరీ తిరుగుబాటును ఎదుర్కొని తిరిగి అధ్యక్ష పీఠం ఎక్కిన హ్యూగో చావెజ్‌తో ఆమె ఇంటర్వ్యూ చాలా ప్రసిద్ధి చెందింది. ఆమె రాసిన పుస్తకం "చావెజ్, వెనిజులా, నూతన లాటిన్ అమెరికా"ను ఆ తరువాత డాక్యుమెంటరీగా కూడా మలిచారు. క్యూబాలో వికలాంగులు, అనాథ పిల్లల కోసం రెండు ఆశ్రమాలను 2009 నుండి నడుపుతున్నారు. ఆమె రాక సందర్భంగా మన రాష్ట్ర ప్రజలు మరోసారి క్యూబా గురించి, ఆ దేశంపై అమెరికా పెత్తందారీతనంతో విధించిన కఠోర ఆంక్షల రాక్షసత్వాన్ని గురించి తెలుసుకోవడానికి అవకాశం వచ్చింది.

చెరకు ప్రధాన పంటగా ఉండే క్యూబా 1959కి ముందు బటిస్టా నిరంకుశత్వ పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. తమ కళ్ళెదుటే సహజ సంపదలన్నింటినీ అమెరికా బడా కంపెనీలు దోచుకుపోతుండేవి. దీనికి అమెరికా ప్రభుత్వం గట్టి దన్నుగా ఉండేది. ఈ నిలువు దోపిడీని చూస్తూ ఊరుకోలేని ప్రజలు అనేక తిరుగుబాట్లు చేశారు. అనేక సార్లు విఫలమయ్యారు. ప్రజలు దారుణంగా అణచివేయబడ్డారు. వేల మంది ప్రాణాలర్పించారు. శవాల్ని సముద్రంలోకి అమానుషంగా తోసేసేవారు. 1950లలో ఈ పోరాటాలు తిరిగి పుంజుకుని సంఘటితమయ్యాయి. 1953లో క్యాస్ట్రో, రావుల్ క్యాస్ట్రో సహా 70 మంది మద్దతుదారులతో బటిస్టా ప్రభుత్వాన్ని కూల్చేందుకు సాయుధ తిరుగుబాటు చేశారు. తర్వాత పట్టుబడి జైలు పాలయ్యారు. రెండు గంటలపాటు కోర్టులో చేసిన వాదన 'హిస్టరీ విల్ అబ్సాల్వ్ మి' (history will absolve me) చారిత్రక పత్రంగా మారింది. 1955లో విడుదలయ్యాక 1956లో మరలా చే తో కలిసి 80 మందితో గ్రాన్మా నుండి పోరాటం ఆరంభించారు. మెక్సికో నుండి ఓడల ద్వారా రహస్యంగా వీరు క్యూబాకు చేరుకున్నారు. ఇది విఫలమైన తరువాత జైలు నుండి విడుదలై 1958లో ప్రజలను కూడగట్టి సాయుధ పోరాటాన్ని ప్రారంభించారు. 1959 జనవరి 1న బటిస్టా కుటుంబంతో సహా పారిపోయాడు. క్యూబా క్యాస్ట్రో నాయకత్వంలోని విప్లవ సంస్థ ఆధీనంలోకి వచ్చింది. తర్వాత అది కమ్యూనిస్టు పార్టీ సారథ్యంలోకి వచ్చింది. 1962 నుండి క్యూబాపై అమెరికా ఆర్థిక ఆంక్షలు విధించి శిక్షిస్తున్నది.

క్యాస్ట్రో నాయకత్వంలో క్యూబాలో అధికారంలోకి వచ్చిన విప్లవ ప్రభుత్వం అమెరికన్ కంపెనీలన్నింటినీ జాతీయం చేసింది. ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరిచింది. భూములపై రైతులకు, ఫ్యాక్టరీలపై కార్మికులకు అధికారం ఇచ్చింది. భూస్వాములు, పెట్టుబడిదారులు దేశం విడిచి అమెరికా లోని ఫ్లోరిడాలో పోటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అమెరికా ప్రభుత్వం పోటీ ప్రభుత్వాన్ని గుర్తించి అన్ని విధాలా తోడ్పాటునందించింది. క్యూబా సోషలిస్టు ప్రభుత్వాన్ని కూల్చేందుకు క్యాస్ట్రోను హతమార్చేందుకు లెక్కలేనన్ని సార్లు కుట్ర చేసింది. ప్రజల భాగస్వామ్యం, సహకారంతో దీన్ని జయప్రదంగా ఎదుర్కొన్నారు. అంతర్జాతీయంగా వర్ధమాన దేశాలను కూడగట్టి అలీనోద్యమాన్ని పటిష్టపరిచారు. నాడు ఇందిరాగాంధీతో కలిసి క్యాస్ట్రో అలీనోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. 1991లో సోవియట్ యూనియన్ కూలిపోయాక క్యూబా తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురైంది. దీన్ని అదనుగా తీసుకుని అమెరికా క్యూబాపై ఆంక్షలను మరింత కఠినతరం చేసింది. తిండి గింజలు, మందులు, ఆయిల్ సరఫరా కాకుండా ఆపేసింది. సోవియట్ యూనియన్ పతనమైనా నిరుత్సాహపడకుండా సిపిఎంతో సహా ప్రపంచంలో 32 కమ్యూనిస్టు పార్టీలు ఒక తాటి మీదకు వచ్చి క్యూబాకు అండగా నిలబడ్డాయి. 1995-96లో నాటి పార్టీ ప్రధాన కార్యదర్శి హరికిషన్ సింగ్ సూర్జిత్ చొరవతో మన దేశంలో ఆహార ధాన్యాలు, మందులు సేకరించి ఒక పెద్ద షిప్ ద్వారా క్యూబాకు పంపారు. నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనికి సహకరించింది. క్యూబా తనకు తాను నిలదొక్కుకోవడమే కాకుండా వెనిజులాతో సహ అనేక దేశాల్లో వామపక్ష ఉద్యమాలకు తోడ్పాటునందించింది. 21వ శతాబ్దంలో లాటిన్ అమెరికా చరిత్రను తిరగరాయడంలో క్యూబా ప్రత్యేకించి క్యాస్ట్రో పాత్ర మరువలేనిది. ఇంత ఒత్తిడిలో కూడా కరోనాను జయప్రదంగా ఎదుర్కోవడమే కాకుండా 5 రకాల వ్యాక్సిన్లను కనుగొనడం విశేషం. కొన్నిరకాల క్యాన్సర్‌లకు కూడా వ్యాక్సిన్ తయారు చేసిన ఘనత క్యూబాదే.

2014లో బరాక్ ఒబామా అమెరికా అధ్యక్షుడిగా గెలిచాక కొన్ని సానుకూల చర్యలు తీసుకున్నా ఆంక్షలను సడలించలేదు. అమెరికాలో ఉన్న క్యూబన్ ఖైదీలను విడుదల చేశారు. రాకపోకలను అనుమతించారు. అయితే ఆ తరువాత అధికారం చేపట్టిన ట్రంప్ ఆంక్షలను మరింత కఠినతరం చేసి క్యూబాను ఉక్కిరి బిక్కిరి చేశారు. ఇప్పటికీ ఆంక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చైనా ప్రభుత్వం క్యూబాతో ఒప్పందం చేసుకుని 100 మిలియన్ డాలర్ల సహాయాన్ని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి ఇప్పటికి పలు దఫాలుగా ఈ ఆంక్షలు ఎత్తేయాలని తీర్మానాలు చేసింది. అమెరికా ఆంక్షలను ఇజ్రాయిల్ మినహా మరే దేశమూ బలపర్చలేదు. అయినప్పటికీ అమెరికా పెత్తందారీతనంతో తన సామ్రాజ్యవాద దురహంకారాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. ఈ ఆంక్షల ఎత్తివేతకు అంతర్జాతీయ సంఘీభావం మరింత బలపడాల్సిన అవసరం ఉంది. ఒక చిన్న సోషలిస్టు దేశం దీర్ఘకాలంగా ప్రపంచంలోనే అత్యంత బలసంపన్నమైన అమెరికాతో ఢీకొట్టి పోరాడుతూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. తెలుగు ప్రజలు క్యూబాకు సంఘీభావం ప్రకటించాలి. ప్రపంచ శాంతి కోసం అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఎదిరించాలి. అలైదా గువేరా పర్యటన ఇందుకు దోహదపడుతుందని ఆశిద్దాం.

/వ్యాసకర్త : సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి/

ప్రజల హక్కులను ప్రభుత్వం గౌరవించాలి

విశ్లేషణ

జీవో నెం 1 కేవలం విధానం మాత్రమేనని, సెక్షన్ 30 పోలీస్ చట్టం-1861 వినియోగంపై విధానపరమైన సూచనలు అధికారులకు ఇచ్చామని, రహదారులు-వీధుల్లో సభల కోసం అనుమతి కోరుతూ తమ దగ్గరకు దరఖాస్తులు వచ్చినప్పుడు అధికారులు వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో సూచిస్తూ మార్గదర్శకాలు ఇచ్చామని, సభలను నిషేధించలేదని ప్రభుత్వం చెబుతున్నది.

ప్రభుత్వ విధానం / మార్గదర్శకత్వం ఎలా ఉండాలి?

భావ ప్రకటనా స్వేచ్ఛ, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించటం, శాంతియుతంగా నిరసనలు తెలియజేయటం ప్రజాస్వామ్యం యొక్క మౌలిక లక్షణాలు. మన లాంటి దేశంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, శాంతియుతంగా ప్రదర్శనలు, నిరసనలు తెలియజేయటానికి హక్కు కలిగి ఉన్నారు. వాటిని ప్రభుత్వం గౌరవించాలి. ఇంకా చెప్పాలంటే ఆ హక్కులను వినియోగించుకోవటాన్ని ప్రోత్సహించాలి- అని రామ్‌లీలా మైదానం కేసులో సుప్రీంకోర్టు ఆదేశించింది. మరి ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం నిరుత్సాహపరుస్తూ అధికారులకు ఆదేశాలు ఇవ్వవచ్చా? పౌరహక్కుల విషయంలో రాజ్యాంగం కాని, కోర్టులు కాని వాటి వినియోగాన్ని నిరుత్సాహపరిచే వైఖరులు తీసుకోలేదు. ఎక్కువ శాతం కేసులు ప్రభుత్వాలు, పోలీసుల అధికారాలపై పరిమితులు, సహేతుక ఆంక్షల గురించి మాత్రమే చెప్పాయి. సహేతుక ఆంక్షలు ఖచ్చితంగా విధించేందుకు ప్రభుత్వానికి అధికారం వుందని చెబుతూనే అవి పౌర హక్కుల విషయంలో తక్కువ జోక్యం కలిగించేవిగా ఉండాలని సూచించాయి. సహేతుక షరతుల పేరుతో ప్రభుత్వం పౌరహక్కులను అడ్డుకునే విధంగా తమ కార్యనిర్వాహక అధికారాలను, శాసన అధికారాలు ఉపయోగించరాదని, భావ ప్రకటన స్వేచ్ఛ వినియోగించుకోవటానికి సహాయం అందించడం ప్రభుత్వం యొక్క విస్తృత ధర్మం అని అదే కేసులో సుప్రీంకోర్టు ఆదేశించింది. పౌరహక్కులపై సహేతుక షరతుల పేరుతో వాటిని అడ్డుకునే విధంగా చర్యలు కాని ఉత్తర్వులు కాని జారీ చేయరాదని ఆదేశించింది. రాజ్యాంగం స్పష్టంగా ప్రాథమిక హక్కులలో చేర్చి మరీ సమావేశాలు నిర్వహించుకోవచ్చని చెప్పిన నేపథ్యాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి.



పొత్తూరి సురేష్ కుమార్

"కేవలం సెక్షన్ 30 వున్నప్పుడే పోలీసులు...ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల సభలు సమావేశాలకు అనుమతి నిరాకరిస్తున్నారు. నిరంతరం సెక్షన్ 30, సెక్షన్ 144 విధిస్తూ సమావేశాలను అడ్డుకుంటున్నారు. ఇప్పుడు ఈ జీవో పేరుతో మరిన్ని ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉంది. ప్రదర్శనలను మేము ఈ జీవోలో ప్రస్తావించలేదంటున్నారు. కానీ ఈ జీవో వచ్చిన మూడు రోజుల్లోనే ప్రకాశం జిల్లాలో కెవిపిఎస్ ప్రదర్శనను ఈ జీవో పేరు చెప్పి అడ్డుకున్నారు. గత అనేక అనుభవాలరీత్యా పోలీసులు ప్రజా సంఘాలను మరింతగా ఇబ్బంది పెట్టేందుకే ఈ జీవో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం నిజంగా పౌరహక్కుల పక్షాన ఉంటే ఈ జీవో ఉపసంహరించాలి."

సెక్షన్ 30 చెబుతున్నది ఏమిటి? ఏ ప్రదేశాలకు వర్తిస్తుంది? దరఖాస్తును పోలీసులు తిరస్కరించవచ్చా? దరఖాస్తు పెట్టుకోమని పోలీసులు ఎప్పుడు కోరాలి? సెక్షన్ 30 ఎంత కాలం విధించాలి? సామూహిక నిషేధం ఈ సెక్షన్ ద్వారా విధించవచ్చా? ప్రజా అసౌకర్యం సహేతుక కారణమేనా? పోలీసులు ఈ చట్టాన్ని ఎలా అమలు చేశారు? సెక్షన్ 144 నిరంతరం విధించవచ్చా? నోటీసులు ఎలా ఇవ్వాలి? పబ్లిక్ ఆర్డర్ సోషల్ ఆర్డర్ ఒక్కటేనా? అనుమతి నిరాకరించాలంటే పోలీసులు ఏ ఆధారాలు చూపాలి? వంటి అనేకానేక ప్రశ్నలు ఇక్కడ ఉత్పన్నమౌతాయి.

సెక్షన్ 30 ఏం చెబుతుందనే విషయంలో అనేక వాదనలు వస్తున్నాయి. పోలీసులకు ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉందని, సభలను సమావేశాలను పూర్తిగా నియంత్రించవచ్చని, అన్ని సమావేశాలకు పోలీసుల అనుమతి తీసుకోవలసిందేనని అంటున్నారు. కాని కోర్టు తీర్పులు భిన్నంగా ఉన్నాయి. ఈ విషయంలో సుమారు వంద సంవత్సరాల క్రితమే కోర్టులు స్పష్టంగా ప్రతి సమావేశానికి సెక్షన్ 30 వర్తించదని, ఏ సమావేశం అయితే అధికారుల దృష్టిలో నియంత్రణ వీలుకాదని అనుకుంటారో అలాంటి సమావేశాలకు మాత్రమే వర్తిస్తుందని, అలాంటి సమావేశాలకు మాత్రమే నోటీసులు ఇచ్చి అనుమతి కోసం దరఖాస్తులు పెట్టుకోమని పోలీసులు కోరాలని చెప్పాయి. వాస్తవానికి సెక్షన్ 30 చదివినా మనకు అదే అర్థం అవుతుంది. అసలు లైసెన్స్ లేకుండా ఏ సమావేశం నిర్వహించకూడదని సార్వత్రిక నోటిఫికేషన్ ఇచ్చే అధికారం పోలీస్ అధికారులకు లేదని 1930లో దేబేంద్రనాద్ మండల్ కేసులో కోర్టు చెప్పింది. చాలా కొద్ది తీర్పులలో దీనికి వ్యతిరేకంగా పోలీసులకు అధికారాలున్నాయని చెప్పారు.

ఈ పోలీస్ చట్టం 1861, సెక్షన్ 30 కేవలం రహదారులు, వీధులు, మార్గాలకు మాత్రమే వర్తిస్తుందని, మిగిలిన ప్రదేశాలకు ఎటువంటి అనుమతులు కోరవలసిన అవసరం ఈ సెక్షన్ ప్రకారం లేదని పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు డివిజన్ బెంచ్ బేడి గురుచరణ్ కేసులో (1974లో) చెప్పింది.

అన్ని సమావేశాలను సామూహికంగా నిషేధిస్తూ అనగా అన్ని సమావేశాలకు ఈ సెక్షన్ ప్రకారం అనుమతి తీసుకోవాలని ఆదేశిస్తూ నోటిఫికేషన్ జారీ చేసే అధికారం పోలీసులకు లేదు. కేవలం ఏ సమావేశాలైతే శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందో అలాంటి సమావేశాలకు మాత్రమే ఈ సెక్షన్ వర్తిస్తుంది-అని పంజాబ్, హర్యానా హైకోర్టు చెప్పింది.

సెక్షన్ 30 కాల పరిమితి

ఈ సెక్షన్‌లో కాలపరిమితి లేదు. కాని సాధారణంగా రెండు నెలలు విధిస్తుంటారు. అపరిమితంగా నిరంతరం ఈ సెక్షన్‌ని విధించటం రాజ్యాంగ విరుద్ధం.

దరఖాస్తును పోలీసులు తిరస్కరించవచ్చా?

అసలు సభలు, ప్రదర్శనలు అనుమతి కోరుతూ పెట్టుకున్న దరఖాస్తులను తిరస్కరించే అధికారం ఈ సెక్షన్ అధికారాలను ఇవ్వలేదని, అలాంటి అవకాశం సెక్షన్ 30(3) కల్పించలేదని కేవలం అనుమతించాలని మాత్రమే చెబుతుందని మద్రాస్ హైకోర్టు దురై శంకర్ కేసులో 2014లో అభిప్రాయపడింది.

నియంత్రణ అంటే ఏమిటి?

ప్రభుత్వాలు ప్రతి పౌరుడికి సమావేశాలు నిర్వహించుకోవటానికి ఉన్న ప్రాథమిక హక్కును గమనంలో ఉంచుకుని మాత్రమే నియంత్రణ చేయాలి. నియంత్రణ పేరుతో సమావేశాల హక్కును తొలగించరాదు. అదేవిధంగా అన్ని రహదారులలో, వీధుల్లో సమావేశాలను నిషేధించరాదు-అని 1973 లోనే సుప్రీంకోర్టు హిమత్ లాల్ కె షా కేసులో అభిప్రాయపడింది.

జీవో నెం 1 ప్రభావం

కేవలం సెక్షన్ 30 వున్నప్పుడే పోలీసులు...ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల సభలు సమావేశాలకు అనుమతి నిరాకరిస్తున్నారు. నిరంతరం సెక్షన్ 30, సెక్షన్ 144 విధిస్తూ సమావేశాలను అడ్డుకుంటున్నారు. ఇప్పుడు ఈ జీవో పేరుతో మరిన్ని ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉంది. ప్రదర్శనలను మేము ఈ జీవోలో ప్రస్తావించలేదంటున్నారు. కానీ ఈ జీవో వచ్చిన మూడు రోజుల్లోనే ప్రకాశం జిల్లాలో కెవిపిఎస్ ప్రదర్శనను ఈ జీవో పేరు చెప్పి అడ్డుకున్నారు. గత అనేక అనుభవాలరీత్యా పోలీసులు ప్రజా సంఘాలను మరింతగా ఇబ్బంది పెట్టేందుకే ఈ జీవో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం నిజంగా పౌరహక్కుల పక్షాన ఉంటే ఈ జీవో ఉపసంహరించాలి.

అసలే కోతి... ఆపై కల్లు తాగితే...

పోలీస్ డిపార్ట్‌మెంట్ పూర్తిగా రాజకీయ నాయకుల ప్రభావంతో ఉందని, దానిని విముక్తి చేయాలని అనేక నివేదికలు చెప్తున్నాయి. అలాంటి తరుణంలో పోలీసులకు ఇచ్చిన విచక్షణ ఎవరికి అనుకూలంగా ఉంటుందో ఎవరికి వ్యతిరేకంగా ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. గతంలో సుప్రీంకోర్టు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం లోని సెక్షన్ 66(ఎ)ని కొట్టివేసింది. అయినప్పటికీ చాలా సంవత్సరాల పాటు ఆ సెక్షన్‌ను ఉపయోగించి పోలీసులు కేసులు పెట్టారు. దాని గురించి మరలా కోర్టులో కేసు వేయాల్సి వచ్చింది. కనుక మామూలుగా ఉన్నప్పుడే సెక్షన్ 30 నిరంతరం దుర్వినియోగం అవుతున్న పరిస్థితుల్లో...ఇలాంటి జీవో ప్రభావం పోలీసులపై ఎలా ఉంటుంది? మేం కేవలం సూచనే చేశాం. నిర్ణయం అధికారులదే అంటుంది ప్రభుత్వం. అంటే తాను ఇచ్చిన మార్గదర్శకాలు అమలు కాకూడదని ప్రభుత్వం అనుకుంటుందా? మార్గదర్శకాలు ఇచ్చి అమలు చేయనక్కర్లేదంటే అధికారులకు అర్థం అవుతుందా?

పంజాబ్ హర్యానా హైకోర్టు తీర్పును ప్రామాణికంగా తీసుకుంటే అసలు జీవో నంబర్ వన్ అనే ప్రభుత్వ ఉత్తర్వు అసంబద్ధమైనది. ఎందుకంటే కేవలం రహదారులకు సంబంధించిన సభలు సమావేశాలకు మాత్రమే పోలీసుల అనుమతి అవసరమని సెక్షన్ 30 చెబుతుంది. కనుక ఇతర ప్రాంతాలకు పోలీసుల అనుమతి అవసరం లేదు. అలాంటి తరుణంలో ఇతర ప్రాంతాలలో సభలు, సమావేశాలు నిర్వహించుకోవాలని ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వడం అర్థరహితం.

/ వ్యాసకర్త : ఎ.పి.సి.ఎల్.ఎ ప్రధాన కార్యదర్శి, సుప్రీంకోర్టు న్యాయవాది /

సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే చర్యలు

- టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించినట్లుగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి రెండు, మూడు రోజుల్లో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయం బయట టిటిడి ఛైర్మన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, శ్రీవారి ఆలయం పైన ఎలాంటి విమానాలు, డ్రోన్లు తిరిగేందుకు అవకాశం లేదని, ఆగమ శాస్త్రాల ప్రకారం నిషేధించబడిందని తెలిపారు. ఇంతకుముందు కానీ, ఇటీవల కాలంలో కానీ ఇలాంటి సంఘటనలు జరగలేదన్నారు. తిరుమలలో కట్టుదిట్టమైన భద్రత మధ్య వున్న శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించడం సాధ్యం కాదన్నారు. హైదరాబాద్ కు చెందిన ఒక సంస్థ సోషల్ మీడియాలో ఈ వీడియోను ప్రసారం చేస్తోందని టిటిడి విజిలెన్స్ భద్రతాధికారులు గుర్తించినట్లు చెప్పారు. ఇప్పటికే ఆ సంస్థకు చెందిన వ్యక్తులను పోలీసులు కస్టడీలోనికి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో డ్రోన్ ద్వారా చిత్రించారా లేక త్రీడీ ఫోటోలను మార్ఫింగ్ చేసి 3డి విధానంలోకి మార్చారా అనేది ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక ఆధారంగా తెలుస్తుందన్నారు. సదరు వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపి, సమగ్ర విచారణ తరువాత స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకు కారకులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆరు గంటలే విద్యుత్తు

- ఎండిపోతున్న పైర్లు
- నష్టపోతున్న రైతులు

ప్రజాశక్తి - సత్యసాయి జిల్లా

విద్యుత్ కోతలు రైతులకు కష్టాల వెతలను తెచ్చి పెడుతున్నాయి. వేళాపాళా లేని కోతలతో బోరుబావుల కింద సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. చేతికొచ్చిన పంటలు అందకుండా పోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. గత కొంతకాలంగా సత్యసాయి జిల్లా గుడిబండ మండలంలో నెలకొన్న ఈ విద్యుత్ సమస్యలు రైతుల జీవితాలను అప్పుల్లోకి నెట్టేస్తున్నాయి. గుడిబండ మండల వ్యాప్తంగా రాళ్లపల్లి, శంకరగల్లు, ఎస్.రాయాపురం, కొంకల్లు, కెఎన్.పల్లి, కరికెర, మందలపల్లి, సిసి.గిరి తదితర పంచాయతీల పరిధిలో వేలాది ఎకరాల్లో వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి, వరి, వక్క, తమలపాకు, అరటి, మల్బరీ తదితర పంటలను రైతులు సాగు చేశారు. బోరుబావుల కింద సాగవుతున్న ఈ పంటలకు నీటి తడులు అత్యవసరం. నిబంధనల మేరకు వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వాల్సి ఉండగా ప్రస్తుతం ఆరు గంటలు మాత్రమే ఇస్తున్నారు. అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. సమయ పాలన లేకపోవడంతో కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో రైతులకు తెలియడం లేదు. అవసరమైన సమయంలో పంటలకు నీటితడులు అందక అవి ఎండిపోతున్నాయి. ఖరీఫ్ సీజన్లో పెట్టిన పంటలు వర్షాభావంతో చేతికందకుండా పోయాయి. దీంతో రైతులు రబీలో బోరుబావుల కింద సాగు చేసిన పంటలపై దృష్టి సారించారు. ఈ సీజన్‌లో అయినా పంటలు చేతికందుతాయని భావించిన రైతులకు విద్యుత్ కోతలతో నిరాశే మిగులుతోంది. నీళ్లులేక కళ్లెదుటే పంటలు ఎండిపోతున్నా ఏమీ చేయలేని స్థితిలో రైతులు ఉన్నారు. గుడిబండకు పక్కన ఉన్న మండలాల్లో తొమ్మిది గంటలు విద్యుత్ ఇస్తుండగా ఇక్కడ మాత్రం ఆరు గంటలు కూడా ఇవ్వడం లేదు. ఈ విషయంపై పలుమార్లు రైతులు విద్యుత్ అధికారులను సంప్రదించినా ప్రయోజనం లేకుండా ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వకపోతే ఈ సారి పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ కోత వాస్తవమే.. : - విశ్వనాథ్, విద్యుత్ ఎఇ

గుడిబండ మండలంలో విద్యుత్ కోత వాస్తవమే. ఆరు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అవుతోంది. మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ లేని కారణంగా పక్కన ఉన్న మూడు సబ్‌స్టేషన్ల ద్వారా మండలానికి విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీంతో విద్యుత్ లోడ్ ఎక్కువగా ఉంది. ఈ కారణంగా గుడిబండలో తొమ్మిది గంటల విద్యుత్ సరఫరాలో లోపం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి అదనంగా మరో ఆరు విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. మొదటి దశలో రాళ్లపల్లి, హిరేతూర్పి గ్రామాలకు సబ్‌స్టేషన్లు మంజూరు అయ్యాయి. ఆ పనులు త్వరలోనే ప్రారంభించి ఆ పంచాయతీ పరిధిలోని రైతులకు తొమ్మిది గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తాం. మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలోనే విద్యుత్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

తొమ్మిది గంటల విద్యుత్ ఇవ్వాలి

ఖరీఫ్‌లో పంటలు చేతికందలేదు. దీంతో రబీలో బోరుబావి కింద వేరుశనగ పంటను సాగు చేశాను. పంట బాగా ఉంది. అయితే విద్యుత్ కోతలతో ప్రస్తుతం పంట ఎండదశకు చేరుకుంది. కనీసం ఆరుగంటలు కూడా విద్యుత్ ఇవ్వడంలేదు. ఇలా అయితే పూర్తిగా నష్టపోతాం. విద్యుత్ అధికారులు స్పందించి తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించి పంటలు ఎండిపోకుండా చూడాలి.

- అనంతరాజు, కల్లురొప్పం గ్రామం

పొత్తుపై త్వరలో చెబుతాం

- పొత్తులు లేకుంటే అన్ని స్థానాల్లో పోటీ
- జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

'వచ్చే ఎన్నికల్లో ఎవరితో పొత్తు అన్నది త్వరలో చెబుతాం. పొత్తులు లేకుంటే రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుంది' అని ఆ పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యతిరేక ఓటు చీలకుండా పార్టీకి ఒక వ్యూహం ఉందన్నారు. శనివారం స్థానిక మౌర్యఇన్‌లోని పరిణయ హాలులో జనసేన పార్టీ వీర మహిళలు, జన సైనికుల జిల్లా స్థాయి సామూహిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగబాబు హాజరై మాట్లాడారు. వైసిపి నాలుగు సంవత్సరాల పాలన అంతా రౌడీయిజం, గూండాయిజమని విమర్శించారు. పరిశ్రమలు రాక, అభివృద్ధి లేక యువత నిర్వీర్యం అవుతోందన్నారు. అందుకనే జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో జరిగిన యువ శక్తి పేరుతో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఎవరు వెంట ఉన్నారంటూ వేధిస్తున్నారు. రాష్ట్రంలో అరాచక, చెత్త పాలన సాగుతుందన్నారు. సమావేశంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయవాది కళ్యాణ్ దిలీప్ సుంకర, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ తదితరులు పాల్గొన్నారు.

సైనిక పాఠశాలలో సిల్వర్ జూబ్లీ రీ యూనియన్

ప్రజాశక్తి-విజయనగరం రూరల్

కోరుకొండ సైనిక స్కూలులో 1996 నుండి 2003 వరకు చదివిన మాజీ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ రీయూనియన్ (పూర్వ విద్యార్థుల కలయిక) కార్యక్రమం శనివారం జరిగింది. 1996 బ్యాచ్ 2001 సంవత్సరంలో సౌత్ జోన్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడం ద్వారా పాఠశాలను గర్వించేలా చేసింది. బ్యాచ్ అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఎన్‌సిసిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమంలో ఇద్దరు క్యాడెట్లు రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించగా, ప్రతిష్టాత్మక థాల్ సైనిక్ క్యాంప్‌లో ఇద్దరు క్యాడెట్లు పాల్గొన్నారు. మొత్తం 11 మంది విద్యార్థులు రక్షణ దళాలలో చేరారు. ఈ బ్యాచ్ 110 కోర్సు ఎన్‌డిఎలో రాష్ట్రపతి రజత పతకాన్ని కలిగి ఉన్న ఏకైక గౌరవాన్ని పాఠశాల దక్కించుకుంది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విజయగాథలతో క్యాడెట్లను చైతన్యపరిచిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అసెంబ్లీని ఏర్పాటు చేశారు. అప్పటి పాత ఉపాధ్యాయులను రీయూనియన్ బ్యాచ్ ఘనంగా సత్కరించింది.

నిర్దేశిత లక్ష్యం చేరకపోతే వేటు

- 'మన్యం' ఇంజనీరింగ్ అసిస్టెంట్ల మెడపై 'హౌసింగ్' కత్తి

ప్రజాశక్తి - సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

పట్టణంలో పేదల గృహ నిర్మాణానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోతే వేటు తప్పదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్చరించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పట్టణ, మండల గృహ నిర్మాణంపై ఆయన మున్సిపల్, హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. తొలుత పట్టణానికి చెందిన సచివాలయాల వారీగా సమీక్షించారు. ఒక్కో సచివాలయం పరిధిలో గృహ నిర్మాణం ప్రగతికి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మాట్లాడారు. పునాది, శ్లాబ్ స్థాయి, శ్లాబ్ పూర్తి చేసిన ఇళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణానికి చెందిన జగనన్న లేఅవుట్లలో పేదల ఇళ్ల నిర్మాణంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు అన్ని సచివాలయాల పరిధిలో ఇళ్ల నిర్మాణం మందకొడిగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పనితీరు కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గూగుల్ లాంటి కంపెనీ 12వేల మంది ఉద్యోగులను తొలగించిందని, అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు పలికారు. జిల్లా అంతటా గృహ నిర్మాణ ప్రగతి బాగుందని, సాలూరులో వెనుకబాటుతనం జిల్లా ప్రగతిపై ప్రభావం చూపిస్తోందని చెప్పారు. జిల్లాలో గృహ నిర్మాణ పనులు 65శాతం ఉంటే సాలూరు అర్బన్‌లో కేవలం ఐదు శాతం ఉందన్నారు. గృహ నిర్మాణంలో పురోగతి కనిపించకపోతే జీతాలు నిలిపివేస్తామన్నారు. ప్రణాళికాబద్ధంగా ఇళ్ల నిర్మాణంపై లబ్దిదారులకు అవగాహన కల్పించి, నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. తదుపరి సమీక్ష సమావేశం నాటికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయకపోతే క్షమించేది లేదన్నారు. గుమడాం లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టబోమని పట్టాలు ఇచ్చేసిన వారి స్థానంలో కొత్త వారికి కేటాయింపు చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్దిదారులు కొంతమంది యూనిట్ విలువ తక్కువగా ఉందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ కలెక్టర్ నిశాంత్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళగా యూనిట్ విలువ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. లబ్దిదారులకు బ్యాంక్ లింకేజ్ రుణాలు ఇప్పించడంలో పురోగతి లేదని మెప్మా సిఎంఎం, సిఆర్పీలపై ఆగ్రహించారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి పనితీరులో మార్పు కనిపించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేదల ఇళ్ల నిర్మాణ ప్రగతి బాధ్యత ఇంజనీరింగ్ అసిస్టెంట్లదే అన్నట్లు వారిని లక్ష్యంగా చేసుకుని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష నిర్వహించిన తీరు చర్చనీయాంశమైంది. ఏమైనా చిరుద్యోగులైన సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల మెడపై హౌసింగ్ కత్తిని వేలాడదీసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కనిపించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ హెచ్ శంకరరావు, హౌసింగ్ డిఇ సోమేశ్వర రావు, ఎంపిడిఒ జి.పార్వతి పాల్గొన్నారు.

కిరణ్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమలలోని శ్రీవారి ఆలయంపై డ్రోన్ దృశ్యాల వ్యవహారంలో కిరణ్‌పై కేసు నమోదు చేశారు. ఐపిసి సెక్షన్ 447 కింద కేసు నమోదయ్యింది. డ్రోన్ కెమెరాతో శ్రీవారి ఆలయ దృశ్యాలు చిత్రీకరించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. గృహ శ్రీనివాసా, ఐకాన్ ఫ్యాక్ట్ అకౌంట్‌లో వీడియో పోస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఆలయ భద్రత ఉల్లంఘన, అసాంఘిక శక్తులకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరించినందుకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

సత్తాచాటిన చైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి-విజయనగరం

ఇటీవల జరిగిన నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ (కాట్) పరీక్షలో నగరంలోని రింగురోడ్డులోగల శ్రీచైతన్య ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు సత్తా చాటారు. పోటీ పరీక్షల్లో ముందంజలో ఉన్న ఈ పాఠశాల విద్యార్థులు మరో విజయాన్ని నమోదు చేసుకున్నారు. కాట్‌లో మొత్తంగా 162 మంది విద్యార్థులు నగదు బహుమతులను, మెడల్స్‌ను సాధించినట్లు పాఠశాల పర్యవేక్షకులు వి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు తెలిపారు. మొత్తంగా 162 మంది విద్యార్థులు ఈ పరీక్షకుఅర్హులు కాగా మ్యాథ్స్ అసెస్‌మెంట్ టెస్టులో 76 మంది, పాట్ (ఫిజిక్స్)లో 32 మంది, కెమిస్ట్రీ విభాగంలో 54 మంది మొత్తంగా రూ.28వేల నగదు బహుమతిని సాధించారని తెలిపారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	శ్రీ. వెంకటేశ్వర ఏజెన్సీస్, జి విఘ్నేశ్వరరావు మరియు జి. మల్లేశ్వరి/3-6-32-19 పాత టౌన్ మూర్తి యు పి స్కూల్ ఎదురు నరసరావుపేట గుంటూరు-522601/డో.నం.3-11-26 రెవెన్యూ వార్డు నం.3 పాతూరు గుంటూరు-522601/షాప్ నం.9 డి ఎమ్‌ఓ 43/ఇ నరసరావుపేట రెవెన్యూ ఇస్సాపాలెం గ్రామ పంచాయతీ సాయిబాబా గుడి వెనుక వైపు, గుంటూరు- 522601/ 067905020904 & 067955000051.	ఆస్తి-1: ఎస్ఆర్ఓ మరియు డిఆర్ఓ, నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని పాత వార్డు నం.1 కొత్త వార్డు నం.2 పాత సర్వే డో.నం.402 ఎసి.0.55 సెంట్లు, డో.నం.397 ఎసి.1.79 సెంట్లు బయటకు ఎసి. 0.55 3/4 సెంట్లు, మొత్తం ఎసి 1.14 3/4 సెంట్లు, టిఎస్ నం.193/2, 194 డో.నం.3-6-32/19-1 బ్లాక్ నం.1/1ఆస్తి సైట్ యొక్క విస్తీర్ణం 288.4 చ.గజాలు. హద్దులు: తూర్పు: విక్రేత యొక్క మిగిలిన సైట్ 59.0 అడుగులు., దక్షిణం: కొత్తూరి శ్రీనివాసరావు మరియు ఇతరుల యొక్క సైట్ 44.0 అడుగులు., పడమర: కత్తేర నాగేశ్వరరావు యొక్క సైట్ 59.0 అడుగులు., ఉత్తరం: 20.0 అడుగుల వెడల్పు రోడ్డు 44.0 అడుగులు. తో కలిసి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిషత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. ఆస్తి-2: ఎస్ఆర్ఓ మరియు డిఆర్ఓ, నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని పాత వార్డు నం.కొత్త వార్డు నం.3 పాత సర్వే డో.నం.408/బి టిఎస్ నం.207/2 డో.నం.3-11-26 ఆస్తి సైట్ యొక్క విస్తీర్ణం 152.51 చ.గజాలు. బయటకు బహుమతి సైట్ యొక్క విస్తీర్ణం 75.98 చ.గజాలు. మరియు హద్దులు: తూర్పు: ఎమ్. వెంకటరావు యొక్క ఇల్లు మరియు ఉమ్మడి గోడ 85.2 అడుగులు., దక్షిణం: మున్సిపల్ రోడ్డు 8.0 అడుగులు., పడమర: సిహెచ్. విజయ కుమారి 85.9 1/2 సెంట్లు, ఉత్తరం: ఎలక్ట్రిసిటీ పవర్ ఇంటి సైట్ 8.0 అడుగులు. తో కలిసి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిషత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. ఆస్తి-3: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నరసరావుపేట ఉపజిల్లా, సైట్ విస్తీర్ణం 230.37 చ.గజాలు. కింద కవర్‌చేయబడిన ప్లాట్ నం.9 మరియు షాప్ నం.9 బయటకు ఎసి. 0.52 సెంట్లు, మరియు కమర్షియల్ భవనం అందులో ఆర్‌సిసి గ్రౌండ్ మరియు 1వ అంతస్తు సాయిబాబా గుడి ప్రక్కన, సత్తెనపల్లి రోడ్డు, బేరింగ్ డో.నం.11-399/9, మూల్యాంకనం నం.1951 నరసరావుపేట యొక్క డో.నం.43/ఇ లో ఉన్న హద్దులు: తూర్పు: షాప్ నం.10 యొక్క సైట్-80.0", దక్షిణం: గోల్డ్ స్పాట్ వెంకటేశ్వరు ద్వారా అమ్మబడిన ఆస్తి 25.11", పడమర: షాప్ నం.8 యొక్క సైట్ 80.0", ఉత్తరం: విక్రేత ద్వారా రోడ్డు ప్రయోజనం కోసం విడిచిన సైట్ 25.11". ఈ సరిహద్దుల పరిధిలో 230.37 చ.గజాలు. సైట్ మరియు కమర్షియల్ భవనం అందులో ఆర్‌సిసి గ్రౌండ్ మరియు 1వ అంతస్తు తో అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిషత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 18 జనవరి 2023	07-10-2022 Rs. 3,71,69, 683.59/-	గుంటూరు.

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 21 జనవరి, 2023,
ప్రదేశం : గుంటూరు.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India | आन्ध्रा Andhra | कार्पोरेशन Corporation

ఋణ వసూలు శాఖ (79170), 4వ అంతస్థు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. ఇ-మెయిల్ : arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) తో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా "ఋణగ్రహీత(లు) / హామీదారు(లు)"లకు మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజానీకానికి నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం తీసుకొనబడి వాటిని **"ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే"** పద్ధతిలో వెబ్‌సైట్ **www.mstcecommerce.com** ద్వారా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, విజయవాడ,** సెక్యూర్డ్ క్రెడిటార్ కి (ప్రస్తుతం ఈ దిగువ తెలిపిన ఖాతాలు **ఋణ వసూలు శాఖ, విజయవాడ** వారికి బదిలీ చేయబడినది) చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు **తేది.23-02-2023** న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర దిగువ తెలుపబడినవి.

1) ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : 1) **మెస్సర్స్ సాయి బాబా కాటన్ కంపెనీ,** డి.నెం. 9-6, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా, నగర పంచాయితీ ఆఫీసు దగ్గర, పిగుడురాళ్ళ-522413, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. **ప్రొప్రయిటర్ : వెచ్చా కృష్ణమూర్తి,** ఫ్లాట్ నెం.29, అంజనాద్రి బ్లాక్, 6-2, చంద్రమౌళి నగర్, గుంటూరు-522 007. **2) శ్రీమతి వెచ్చా సునీత, భర్త : వెచ్చా కృష్ణమూర్తి,** ఫ్లాట్ నెం.29, అంజనాద్రి బ్లాక్, 6-2, చంద్రమౌళి నగర్, గుంటూరు-522 007. **3) శ్రీ వెచ్చా కృష్ణమూర్తి, తండ్రి: చిన్న మల్లయ్య,** ఫ్లాట్ నెం.29, అంజనాద్రి బ్లాక్, 6-2, చంద్రమౌళి నగర్, గుంటూరు-522 007.

బకాయి మొత్తం : తేది.30.09.2019 నాటికి రూ.4,19,88,743.32 పై. (అక్షరాల నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఏడు వందల నలభై మూడు రూపాయల పన్నెండు పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.

స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ఆస్థి నెం.1) గుంటూరు, నెహ్రూనగర్, సర్వే నెం.413/బి, డి.నెం.8-13-74 వద్ద గల అర్బన్ భూమి వెచ్చా సునీత మరియు వెచ్చా కృష్ణమూర్తి (ఆస్థి యజమాని) గార్ల పేరున గల యావదాస్థినకు **హద్దులు :**
ఎ) డాక్యుమెంట్ నెం.7505/2007 ప్రకారం 469 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : తూర్పు : షేక్ నాగూర్ సాహెబ్ గారికి చెందిన ఆస్థి-45'-0", **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు - 20'-2", **పడమర :** వి.కృష్ణమూర్తి మరియు ఇతరులకు చెందిన ఆస్థి - 45'-0", **మరలా దక్షిణం :** వి.కృష్ణమూర్తి మరియు ఇతరులకు చెందిన ఆస్థి-40'-0", **మరలా ఉత్తరం :** వెంకటయ్య లక్ష్మి గ్యాస్ కంపెనీకి చెందిన ఆస్థి - 69'-7", **ఉత్తరం :** నాయుడు రోశయ్య గారి భూమి.
బి) డాక్యుమెంట్ నెం.7207/2007 ప్రకారం 51 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : తూర్పు : పులపర్ల శాస్త్రి గారికి చెందిన ఆస్థి - 20'-0", **దక్షిణం :** షేక్ నాగూర్ సాహెబ్ గారికి చెందిన ఆస్థి - 69'-7", **పడమర :** ఆర్.సాంబశివరావు గారికి చెందిన ఆస్థి - 5'-0", **ఉత్తరం :** వెంకటయ్య లక్ష్మి గ్యాస్ కంపెనీకి చెందిన ఆస్థి - 69'-7".
సి) రిలింక్విష్‌మెంట్ డాక్యుమెంట్ నెం.13589/2007 ప్రకారం 200 చ.గ.లు విస్తీర్ణంనకు హద్దులు : తూర్పు : షేక్ నాగూర్ సాహెబ్ గారికి చెందిన ఆస్థి - 45'-0", **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు- 40'-0", **పడమర :** అమ్మకందారుని యొక్క రిజర్వు భూమి- 45'-0", **ఉత్తరం :** అమ్మకందారుని యొక్క రిజర్వు భూమి- 45'-0".

రిజర్వు ధర : రూ.1,78,20,000/- ధరావత్తు రూ.17,82,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఆస్థి నెం.2) గుంటూరు, పొట్టి శ్రీరాములు నగర్, వార్డు నెం.1 & 2, డి.నెం.4-16-349, 4-16/347/1 ల వద్ద వెచ్చా కృష్ణమూర్తి (ఆస్థి యజమాని) గారికి చెందిన 105-1/9 చ.గ.లు, రోడ్డు వెడల్పు కొరకు 41-1/9 చ.గ.లు విడిచివేయగా పరిశీలనలోనికి తీసుకొనబడిన 64 చ.గ.ల భూమి మరియు భవనము యావదాస్థినకు **హద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు - 32'-0", **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు - 29'-0", **పడమర :** మున్సిపల్ రోడ్డు (ఉమ్మడి నడవ రోడ్డు) - 32'-0", **ఉత్తరం :** ఈదులమూడి సాట్ బ్రోకెన్ గారికి చెందిన ఆస్థి - 29'-6".

రిజర్వు ధర : రూ.89,05,000/- ధరావత్తు రూ.8,90,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

2) ఋణగ్రహీత, సహ-ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా : మెస్సర్స్ సిద్ధిఖ్ ఇరాన్ ఎంటర్ ప్రైజస్, షాపు నెం. 25-ఎ, బిఆర్ స్టేడియం, గాలిబ్ మార్కెట్, పొన్నూరు రోడ్, గుంటూరు-522001. ప్రొప్రైటర్ : శ్రీ షేక్ సిద్ధిఖ్, తండ్రి : ఎస్‌కె సైదా, డి.నెం.17-12-293/1, గొలుసుకొండల రావు నగర్, 5వ లేన్, గుంటూరు-522002. **హామీదారులు : 1)శ్రీ షేక్ జులేఖ, భర్త : సిద్ధిఖ్,** డి.నెం.17-12-293/1, గొలుసుకొండల రావు నగర్, 5వ లేన్, గుంటూరు-522002. **2) శ్రీ షేక్ అక్బర్, తండ్రి : షేక్ సలీమ్,** డి.నెం.18-13-40, సయ్యద్ ఖాన్ స్ట్రీట్, చిన్న బజార్, గుంటూరు-522001.

బకాయి మొత్తం : తేది.09.04.2021 నాటికి రూ.30,27,117.88 పై. (అక్షరాల ముప్పై లక్షల ఇరవై ఏడు వేల నూట పదిహేడు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) + ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు ఇతర ఖర్చులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించాల్సి ఉంది.

స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : న్యూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, అగతవరప్పాడు గ్రామం వద్ద అగతవరప్పాడు డి.నెం.121, 122/ఎ1 మరియు 128 లలోని 266 6/9 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.193 గా గల ఖాళీ స్థలము శ్రీ షేక్ సిద్ధిఖ్ గారికి చెందినది. (రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు నెం.8378/2014, తేది.23-03-2014 ప్రకారం) **హద్దులు : తూర్పు :** 33 అ.లు వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాటు నెం.178 భూమి, **ఉత్తరం :** ప్లాటు నెం.192 భూమి, **దక్షిణం :** 33 అ.లు వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.18,62,000/- ధరావత్తు రూ.1,86,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 23.02.2023 ఉ॥ 11.00 గం.నుండి సా॥ 5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)
ధరావత్తు సమర్పణ : ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కొరకు **https://www.ibapi.in, www.mstcecommerce.com** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్‌సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిపిన సమాచారం ప్రకారం స్థిరాస్తుల పై ఎటువంటి ఋణఖాతాలు లేవు, ఆసక్తి గల బిడ్డర్లు **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీ షేక్ మహమ్మద్ రిజ్వాన్** గారిని వేలం యొక్క వివరాలకు కొరకు సంప్రదించగలరు. **మొబైల్ నెం.9177760229, ఇ-మెయిల్ : arb.vijayawada@unionbankofindia.bank** వద్ద సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) రూల్ 9(1) ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 17.01.2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఋణ వసూలు శాఖ, 4వ అంతస్థు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ

ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: సి/515, కానకియ జిల్లియన్, ఎల్‌బిఎస్ రోడ్ మరియు సిఎస్‌టి రోడ్ యొక్క జంక్షన్, బికెసి అనెక్స్, ఈక్వినాక్స్ దగ్గర, కలిన, కుర్ల (వెస్ట్), ముంబయి-400070. టెలి: 022-26544000, ఇ-మెయిల్:Mumbai@omkaraarc.com

రిజిష్టర్డు ఆఫీసు: నం.9, ఎం.పి.నగర్, మొదటి వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607. సిఐఎన్: U67100TZ2014PTC020363 / www.omkaraarc.com

స్వాధీనతా ప్రకటన

అనుబంధం-4 (స్థిరాస్తి కొరకు) రూల్ 8(1)

ఏదైతే, క్రింది సంతకందారు **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఏఆర్‌పిఎల్)** యొక్క అధీకృత అధికారిగా, కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాల క్రింద ఒక కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ("ది షార్ఫసి యాక్ట్, 2002") యొక్క సెక్షన్ 3 క్రింద అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)తో రిజిస్టరై, దీని సిఐఎన్ నం.యు67100టిజడ్2014పిటిసి020363 కలిగియుండి మరియు దీని **రిజిస్టర్డు ఆఫీసు: 9, ఎం.పి. నగర్, 1వ స్ట్రీట్, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607** మరియు కార్పొరేట్ ఆఫీసు: సి/515, కానకియా జిల్లియన్, జంక్షన్ ఆఫ్ ఎల్‌బిఎస్ రోడ్ & సిఎస్‌టి రోడ్డు, బికెసి అనెక్స్, ఇక్వినాక్స్ దగ్గర, కుర్ల (వెస్ట్), ముంబయి-400070 వద్ద కలిగియుండి ఓంకార పిఎస్ 33/ 2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తు, అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 25.01.2022 ఆధారంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద ఐఆర్‌ఇపి క్రెడిట్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఆర్‌ఇపి) నుండి దిగువ చూపిన సెక్యూరిటీస్‌తో దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారుల పూర్తి బకాయిని వడ్డీ, టైటిల్స్, అన్ని హక్కులు పొందింది.
మరియు ఏదైతే, **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీతలు/తాకట్టుదారులు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా చెల్లించు తేదీ వరకు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా కాంట్రాక్చువల్ రేటున దానిపై వర్తించు వడ్డీ/ రిలీజ్‌చేయని వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
డెట్ యొక్క సదరు అసైన్‌మెంట్ అనుసరించి, ఓఏఆర్‌పిఎల్ అనునది ఐఆర్‌ఇపి యొక్క అడుగు పెట్టింది మరియు దిగువ పేర్కొన్న ఖాతా నంబర్లకు సంబంధించి సెక్యూరిటీ పూర్తి బకాయి మొత్తాలను రికవరీచేయుటకు రుణగ్రహీతలు/తాకట్టుదారులు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు షార్ఫసీ యాక్ట్ సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం మొత్తాల రికవరీచేయుటలో విఫలం చెందియున్నందున, **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, దీని సామర్థ్యం మేరకు ఓంకార పిఎస్-33/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తు, షార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (12) క్రింద నియమించబడినారు. వారు దిగువ పేర్కొన్న తేదీలలో ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించినట్లుగా ఆస్తులను స్వాధీనంచేసుకొనుట జరిగింది.

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ తాకట్టుదారులు/ హామీదారుల పేరు	ఖాతా నం.	డిమాండ్ నోటీసు తేది	సెక్షన్ 13(2) ప్రకారం క్రింద బకాయి మొత్తాలు	స్వాధీనతా ప్రకటన తేది
1	1. లక్ష్మి వెంకట సత్య సుధారాణి కోతమసు (రుణగ్రహీత/తాకట్టుదారు), 2. వెంకట సుబ్బయ్య శ్రేష్టి కొతమాసు (సహ-రుణగ్రహీత), 3. వేంకటేశ్వర రావు బెజవాడ (హామీదారు)	004010001313	21.06.2022 issued by OARPL	Rs. 21,77,296.24 as on 18.05.2022	17-01-2023
	స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ జంక్షన్, ఛౌదవరం గ్రామం, ఆర్ఎస్ నం.149/3, ఆం.ప్ర., పిన్ కోడ్: 521261 వద్ద సర్వే నం.149/3 వద్ద ప్లాట్ నం.38గల సైటు స్థలం ఎక.4.19సెంట్ల విస్తీర్ణంను ప్లాట్లుగా విభజించి, 297చ.గ.ల సైటుతో నివాసిత ఒపెన్ ప్లాట్ నం.38కు సంబంధించి మొత్తం, **సరిహద్దులు: తూర్పు:** 25 అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నం.49 సైటు, **ఉత్తరం:** ప్లాట్ నం.39 సైటు, **దక్షిణం:** ప్లాట్ నం.37 సైటు.				
2	1. చంద్రశేఖర్ వనమ (రుణగ్రహీత/ తాకట్టుదారు), 2. నాగసాయి అంజని వనమ (సహ-రుణగ్రహీత), 3. వేంకటేశ్వర రావు బందరు (హామీదారు)	004010000440	29.06.2022 issued by OARPL	Rs. 10,36,496.23 as on 18.05.2022	17-01-2023
	స్థిరాస్తి వివరణ: చనుబండ గ్రామం, చంద్రాయి మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521214 వద్ద సర్వే నం.213-14లో గల 170.75చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలముకు సంబంధించి మొత్తం, **సరిహద్దులు: తూర్పు:** మెయిన్ రోడ్డు, **పడమర:** వన్నం సితా రామరావు ఇప్పుడు వనమ చంద్రశేఖర్ స్వాధీనంలోని ఇంటి సైటు. **ఉత్తరం:** చిన్నం సత్యనారాయణ ఇంటి సైటు, **దక్షిణం:** గంధం చిన్న సుబ్బారావు ఇప్పుడు గందం కృష్ణ కుమారి స్వాధీనంలోని ఇంటి సైటు.				
3	1. ఈశ్వర రావు యడ్ల (రుణగ్రహీత/ తాకట్టుదారు), 2. నాగమణి యడ్ల (సహ-రుణగ్రహీత) 3. రాంబాబు టడ్డి (హామీదారు) 4. దుర్గ ప్రసాద్ తమ్మిశెట్టి (హామీదారు)	004010000608	25.07.2022 issued by OARPL	Rs. 14,52,234.53 as on 18.05.2022	18-01-2023
	స్థిరాస్తి వివరణ: గనవరం గ్రామం, మందవల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521345, సర్వే నం.106/2ఎ, డోర్ నం.1-107ఎ దగ్గరలో గల 508చ.గ.ల విస్తీర్ణంగల నివాసిత ఒపెన్ ప్లాట్ మొత్తం. **ఐటెం నం.1: విస్తీర్ణం 386చ.గ.లు, సరిహద్దులు: తూర్పు:** 12అ.ల వెడల్పు రోడ్డు 55.00 లింకులు, **పడమర:** పూలవర్తి లక్ష్మమ్మకు చెందిన సైటు 52.00లింకులు, **ఉత్తరం:** కాలనీకి చెందిన సైటు 150.50 లింకులు, **దక్షిణం:** 12 అ.ల వెడల్పు రోడ్డు 147.00 లింకులు, **ఐటెం నం.2: విస్తీర్ణం 122చ.గ.లు, సరిహద్దులు: తూర్పు:** వంపుగడ్డ రత్నం రాజుకు చెందిన సైటు 55.00 లింకులు, **పడమర:** పులవర్తి లక్ష్మమ్మకు చెందిన సైటు 52.00 లింకులు, **ఉత్తరం:** 12అ.ల వెడల్పు రోడ్డు, 47.50 లింకులు, **దక్షిణం:** తుంపుడి ప్రసాద్‌కు చెందిన సైటు 47.00 లింకులు.				
4	1. నాగమణి సుంకార (రుణగ్రహీత/ తాకట్టుదారు), 2. అరవందబాబు సుంకార (సహ-రుణగ్రహీత) శివారంప్రసాద్ బయాన (హామీదారు)	SECUR 0000000674	29.06.2022 issued by OARPL	Rs. 10,41,352.39 as on 18.05.2022	18-01-2023
	స్థిరాస్తి వివరణ: ఐటెం నం.1: డోర్ నం.4-2 సమీపాన 175చ.గ.ల విస్తీర్ణపు ఒపెన్ సైటుతో ఆర్.ఎస్.నం.147/8, ప్లాట్ నం.30 మరియు కృష్ణా జిల్లా, వుయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధి, వుయ్యూరు మండలం, ఆకునూరు గ్రామపంచాయతి వద్దగల పూర్తి భూమి విస్తీర్ణం ఎక.0.67సెంట్లలో 175చ.గ.ల విస్తీర్ణంతో సైటు, ప్లాట్ నం.30 గల నివాసిత ఒపెన్ ప్లాట్‌కు సంబంధించి మొత్తం, **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నం.37 సైటు, **పడమర:** ఎక్స్క్యుట్యాటెంట్ ఫార్మ్‌డ్ 33అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం.29 సైటు, **దక్షిణం:** ప్లాట్ నం.31 సైటు. **ఐటెం నం.2:** డోర్ నం.4-2 సమీపాన 222.22చ.గ.ల ఖాళీ ప్లాటు సైటు ప్లాటు నం.38, ఆర్.ఎస్.నం.147/8 మరియు కృష్ణా జిల్లా, వుయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధి, వుయ్యూరు మండలం, ఆకునూరు గ్రామపంచాయతి ఏరియా వద్దగల ఎక.0.67సెంట్ల పూర్తి భూమిని ప్లాట్లుగా విభజించి సైటు విస్తీర్ణం 222.22చ.గ.ల ప్లాట్ నం.38గల నివాసిత ఒపెన్ ప్లాటు మొత్తం, **సరిహద్దులు: తూర్పు:** ఎక్జిక్యూంట్ ఫార్మ్‌డ్ 30అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నం.29 సైటు, **ఉత్తరం:** ఎగ్జిక్యూంట్ ఫార్మ్‌డ్ 33అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం.37 సైటు.				
5	1. పద్మావతి కొత్తూరి (రుణగ్రహీత/తాకట్టుదారు), 2. శ్రీనివాస రావు కొత్తూరి (సహ-రుణగ్రహీత) అబ్దుల్ ఘని షేక్ (హామీదారు)	SECUR 0000000196	04.07.2022 issued by OARPL	Rs. 7,24,303.58 as on 18.05.2022	18-01-2023
	స్థిరాస్తి వివరణ: ఎస్ఆర్ఓ నున్న, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ పరిధి దగ్గర, కృష్ణా జిల్లా, నున్న గ్రామంపంచాయతి ఏరియా వద్ద ఆర్ఎస్ నం.608/13 లోగల 72.6చ.గ.ల విస్తీర్ణంతో నివాసిత ఒపెన్ ప్లాటు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** అంకం లక్ష్మి ఆస్తి, **పడమర:** భీమవరం సుబ్బా రెడ్డి మొ॥వారి ఆస్తి, **ఉత్తరం:** 12అ.ల వెడల్పు ఉమ్మడి దారి, **దక్షిణం:** లీలా మోహనరావు ఆస్తి.				
6	1. రాజేంద్ర ప్రసాద్ శీలం (రుణగ్రహీత/తాకట్టుదారు), 2. సుజాత శీలం (సహ-రుణగ్రహీత), 3. అశోక్ కుమార్ శీలం (హామీదారు)	004010000962	16.07.2022 issued by OARPL	Rs. 4,38,533.63 as on 18.05.2022	18-01-2023
	స్థిరాస్తి వివరణ: శారదానగర్, మచిలిపట్నం, బందరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. పిన్‌కోడ్:521001 లో గల 145.20చ.గ.ల విస్తీర్ణంనకు నం.1-883గల ఏసిసి షీట్ రూఫ్డ్ నివాసిత ఇంటి మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** రామపురపు నెహమియా ఇల్లు& సైటు, **ఉత్తరం:** శీలం కోటయ్య ఇల్లు& సైటు, **దక్షిణం:** నందకూదూరు సంపూర్ణ ఇల్లు& సైటు.				
7	1. వెంకట రామకృష్ణ గుడపాటి (రుణగ్రహీత/ తాకట్టుదారు), 2. లక్ష్మి దుర్గ గుడపాటి (సహ-రుణగ్రహీత), 3. చంటిబాబు దాసరి (హామీదారు)	004010000747	02.07.2022 issued by OARPL	Rs. 3,82,698.54 as on 18.05.2022	18-01-2023
	స్థిరాస్తి వివరణ: కృష్ణా జిల్లా, మొవ్వ సబ్ రిజిస్ట్రార్ పరిధి, ఘంటశాల మండలం, జిలగలగండి, ఈందకూదూరు గ్రామం, ఆర్.ఎస్.నం.370, పిన్‌కోడ్-521131 వద్దగల ఇంటి తో సైటు విస్తీర్ణం 96.44చ.గ.లుగల ఇ.నం.8-22గల నివాసిత ఇంటికి సంబంధించి మొత్తం. ఎసిసి షీట్‌తో ఆర్‌సిసి భవనము కలిగియున్న ఆస్తి. **సరిహద్దులు: తూర్పు:** పంచాయతి రోడ్డు, **పడమర:** పంచాయతి రోడ్డు సుబ్బా రెడ్డి మొ॥వారి ఆస్తి, **ఉత్తరం:** జంపన వేధాంత రావు ఇల్లు& సైటు, **దక్షిణం:** పంచాయతి రోడ్డు.				
8	1. శ్యామ్ సుందర్ మైలామాల (రుణగ్రహీత/తాకట్టుదారు), 2. విన్‌సెంట్ మట్టపుడి (సహ-రుణగ్రహీత), 3. శ్రీనివాస రావు లిపు (హామీదారు)	004010000412	25.07.2022 issued by OARPL	Rs. 4,91,620.19 as on 18.05.2022	17-01-2023
	స్థిరాస్తి వివరణ: నూజివీడు మున్సిపల్ పరిధిల్లో, అజరాయపేట నూజివీడు కృష్ణా ఆం.ప్ర. పిన్‌కోడ్-521201 వద్ద 220చ.గ.ల నివాసిత సైటు, ఆర్ఎస్ నం.703లో పాత డోర్ నం.4-54లో స్థలానికి సంబంధించిన మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** మంథెన అర్జాత ఇల్లు& సైటు, **పడమర:** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం:** వేంకటేశ్వర రావు, **దక్షిణం:** రోడ్డు.				

ప్రత్యేకించి రుణగ్రహీతలు/తాకట్టుదారులు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు పై పేర్కొన్న ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, ఓంకార పిఎస్ 33/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తు **ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌**కి దీని **కార్పొరేట్ ఆఫీసు: సి/515, కనకియ జిల్లాన్ జంక్షన్ ఎల్‌బిఎస్ రోడ్డు& సిఎస్‌టి రోడ్డు బికెసి అనెక్స్, ఇక్వినాక్స్ దగ్గర, కుర్ల (వెస్ట్), ముంబయి-400070** వారికి చెల్లించు తేదీ నాటికి ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా కాంట్రాక్చువల్ రేటున దానిపై వర్తించు వడ్డీ/రిలీజ్‌చేయని వడ్డీ ప్లస్ పై పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకులోబడి ఉంటుంది.
రుణగ్రహీతలు/తాకట్టుదారులు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.
పై ఖాతాలో స్వాధీనంచేసుకున్న మా కంపెనీకి హైపోతికేట్‌చేసిన/అసైన్డ్‌చేసిన/చార్జ్‌చేసిన/తాకట్టుపెట్టిన ఆస్తుల వివరాలు ఇందు పై ఇవ్వబడినవి.

తేది: 22.01.2023
ప్రదేశం: గుంటూరు, కృష్ణా

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున, (దీని సామర్థ్యం మేరకు ఓంకార పిఎస్ 33/2021-22 ట్రస్ట్‌గా వ్యవహరిస్తున్నది)అధీకృత అధికారి

హాట్ మెటల్ ఉత్పత్తిలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రికార్డు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ మరోసారి హాట్ మెటల్ ఉత్పత్తిలో రికార్డుల మోత మోగించింది. శుక్రవారం ఒక్క రోజే బ్లాస్ట్ ఫర్నేస్ -1, 2ల్లో కలిపి 16,250 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి సాధించింది. ఈ సందర్భంగా ఉక్కు యాజమాన్యం కార్మికులకు, ఉద్యోగులకు అభినందనలు తెలుపుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. వంద శాతం స్టీల్‌ప్లాంట్ సామర్థ్యాన్ని వినియోగించుకోవడం వల్లే ఈ ఉత్పత్తి సాధ్యమైందని తెలిపింది. రానున్న కాలంలోనూ ప్లాంట్‌ను ప్రగతి పథంలో నడిపించాలని సిఎమ్‌డి అతుల్ భట్ కోరారు. గతంలో బ్లాస్ట్ ఫర్నేస్ - 1, 2ల్లో కలిపి ఒక రోజులో సాధించిన ఉత్పత్తులన్నింటి కంటే శుక్రవారం సాధించినదే అత్యధికమని వెల్లడించారు.

శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి

- జెవివి చెకుముకి సైన్స్ సంబరాల్లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

సైన్స్ సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి పాటించి అభివృద్ధి చెందాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ, జెవివి నాయకులు లక్ష్మణరావు కోరారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు కడపలోని జయరాజు గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. జాతీయ జెండాను ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జెవివి జెండాను నిట్ మాజీ ప్రొఫెసర్ రామచంద్రయ్య ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 20 జిల్లాల నుంచి 41 టీములు, 150 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సైంటిస్టులు హాజరయ్యారు. ప్రారంభ సమావేశానికి జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడం, పాటించడం, అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. పిల్లల్లో సైంటిఫిక్ టెంపర్ పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక 30 సంవత్సరాలుగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తోందని తెలిపారు. నిట్ మాజీ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ.. రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సి.వి.రామన్, సైన్స్ దినోత్సవం, నోబుల్ బహుమతి, పరమాణువులు, కణాలు, ప్రోటాన్ల గురించి పిల్లలకు వివరించారు. తెలంగాణ జెవివి అధ్యక్షులు కోయ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దేవుడు అనే భావన, పుట్టుక గురించి వివరించారు. షార్ డిజిఎం బాలమురళీ మాట్లాడుతూ.. స్పేస్ గురించి అవగాహన కలిగించడం కోసం ఎగ్జిబిషన్ పెట్టామని, విద్యార్థులు ఉపయోగించుకుని విషయావగహన పొందాలన్నారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ ఆవశ్యకతను వివరించారు. అంతకు ముందు షార్ నుంచి వచ్చిన సైన్స్ బస్సును సైంటిస్టులు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. పల్లవి, జ్ఞానేశ్వరి ఏర్పాటు చేసిన న్యాచురల్ వేస్ట్ మానేజ్ మెంట్ స్టాల్‌ను ప్రారంభించారు. అనంతరం సైన్స్ క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెవివి నాయకులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు, కెఎంఎంఆర్ ప్రసాద్, కుర్రా రామారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు రఘునాథరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాల బయన్న, వెంకటేశ్వర్లు, సమతా రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాశరెడ్డి, జెవివి యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఏలూరులోని విద్యుత్ భవన్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన విరమించుకోవాలని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు/భీమవరం(పశ్చిమగోదావరి జిల్లా)

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నివాసాలకు, వ్యాపార సంస్థలకు ప్రీపెయిడ్ మీటర్లను, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసే ఆలోచనను విరమించుకోవాలని ఏలూరులోని విద్యుత్ భవన్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. విద్యుత్ భవన్ వద్ద ఎపిఇఆర్‌సి ఆధ్వర్యంలో శనివారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన ధర్నాలో సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలను బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే వ్యతిరేకిస్తుంటే, రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. స్మార్ట్, ప్రీపెయిడ్, ట్రూఅప్ ఛార్జీల పేరుతో వినియోగదారులపై వేల కోట్ల రూపాయల భారాలను మోపుతున్నారని విమర్శించారు. వ్యవసాయ మీటర్ల వినియోగదారులపై ఆరు వేల కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. రెగ్యులేటరీ కమిషన్ అనుమతి లేకుండా ఏకపక్షంగా మీటర్లను కొనుగోలు చేశారన్నారు. హరిత ఎనర్జీ పేరుతో 75 వేల ఎకరాలను అదానీకి కట్టబెట్టేందుకు ప్రభుత్వం పూనుకుంటోందని తెలిపారు. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ఇఇ కార్యాలయంలో విద్యుత్ శాఖాధికారికి వినతిపత్రం అందించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు, ట్రూఅప్ ఛార్జీలు, ప్రతినెలా విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఆశ్రియ్య పాల్గొన్నారు.

బిడ్డకు జన్మనిచ్చిన విద్యార్థిని

ప్రజాశక్తి - వాల్మీకిపురం (అన్నమయ్య జిల్లా)

గురుకుల పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని బిడ్డకు జన్మనిచ్చిన ఘటన అన్నమయ్య జిల్లాలో చేటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. స్థానిక కొత్త ఇందిరమ్మ కాలనీ సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఓ బాలిక విద్యనభ్యసిస్తోంది. కడుపు నొప్పి తాళలేక ఇబ్బంది పడుతున్న బాలికను పాఠశాల యాజమాన్యం గమనించి స్థానిక ఆస్పత్రికి తరలించింది. బాలిక గర్భం దాల్చిందని వైద్యులు నిర్ధారించారు. అంతలోనే ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ బిందు మాధవి, తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్ ఆస్పత్రికి చేరుకొని విచారణ చేపట్టారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. బాలిక గర్భం దాల్చడానికి ఆమె మేనమామే కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

56 బిసి కార్పొరేషన్ల ఛైర్మన్ల పదవీ కాలం పొడిగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని 56 బిసి కార్పొరేషన్ల ఛైర్మన్ల పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఛైర్మన్లతో పాటు డైరెక్టర్ల పదవీ కాలాన్ని కూడా పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు గడువును పొడిగిస్తున్నట్లు పేర్కొంది.

ప్రత్యేక హోదా సాధనకు ఐక్య పోరాటం

- డివైఎఫ్ఐ సదస్సులో యువజన, విద్యార్థి, ప్రజా సంఘాల నేతలు

సమావేశంలో చేతులెత్తి అభివాదం చేస్తున్న యువజన, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై ఐక్య పోరాటాలు చేపడతామని యువజన, విద్యార్థి, ప్రజా సంఘాల నేతలు అన్నారు. ఈ క్రమంలోనే హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో త్వరలో చేపట్టనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 'ఎపికి ప్రత్యేక హోదా - విభజన హామీల అమలు'పై విశాఖలోని జగదాంబ దరి సిఐటియు జిల్లా కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యాన శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. విభజన చట్టంలో ఉన్న అంశాలను అమలు చేయకపోవడం సరికాదని పేర్కొన్నారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బారావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యు.నాగరాజు, తెలుగు యువత విశాఖ జిల్లా కార్యదర్శి పెంటి రాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి, కార్మిక సంఘాల నాయకులు ఎన్.కనకారావు, ఈశ్వరరావు మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వాల్సి ఉండగా.. ఆ విషయాన్ని మోడీ సర్కారు విస్మరించిందన్నారు. ప్రత్యేక హోదా ఇస్తే రాష్ట్రానికి పెద్ద మొత్తంలో నిధులు వస్తాయని, అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. త్వరలో చేపట్టనున్న బస్సు యాత్ర విజయవంతానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుఎస్ఎన్.రాజు, జిల్లా నాయకులు కె.సంతోష్, విజయ, ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ రాంబాబు, ప్రజా సంఘాల నాయకులు రాజు, నితిన్, గణేష్ పాల్గొన్నారు.

బీచ్ ఐటి డెస్టినేషన్‌గా విశాఖ

- త్వరలో తిరుపతి లేదా పుట్టపర్తిలో 'యాపిల్' కంపెనీ
- మంత్రి గుడివాడ అమర్‌నాథ్

సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖను బీచ్ ఐటి డెస్టినేషన్‌గా తీర్చిదిద్దనున్నట్టు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఐటిఎపి, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిపిఐ) ఆధ్వర్యాన ఎపి ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహకారంతో విశాఖలో రెండు రోజులపాటు నిర్వహించిన 'ఇన్ఫినిటీ వైజాగ్ - 2023' ఐటి సదస్సు శనివారంతో ముగిసింది. చివరి రోజు ముఖ్య అతిథిగా మంత్రి అమర్‌నాథ్ పాల్గొని మాట్లాడారు. ఐటి అభివృద్ధికి రాష్ట్రంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐటి రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో 15 వేల గ్రామ సచివాలయాల ద్వారా డిజిటల్ లైబ్రరీలను ప్రారంభించిందని తెలిపారు. సుమారు రూ.500 కోట్లు వెచ్చించి ఫైబర్ నెట్‌వర్క్ సదుపాయాన్ని పల్లెలకు అందజేయనున్నట్టు వెల్లడించారు. తిరుపతి లేదా పుట్టపర్తిలో యాపిల్ కంపెనీ ఫోన్‌కు సంబంధించిన లెన్స్ తయారు చేసే పరిశ్రమను నెలకొల్పడానికి సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ మూడేళ్లుగా మొదటి స్థానంలో ఉందన్నారు. త్వరలోనే వెయ్యి మంది ఉద్యోగులతో విప్రో సంస్థ విశాఖలో ప్రారంభం కానుందని, రానున్న 15 రోజుల్లో ఆదానీ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. 370 స్టార్టప్ కంపెనీల స్థాపనకు వీలుగా మధురవాడలోని ఐటి సెజ్‌లో మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఎపి ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్రూపు సిఇఒ ఎస్.కిరణ్‌రెడ్డి, ఐటిఎపి గౌరవ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరులో ముందుకు సాగని ఇళ్ల నిర్మాణం

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ఒక అడుగు ముందుకు.. పది అడుగులు వెనక్కి అనే చందంగా మారింది. తొలివిడతగా ఇళ్ల నిర్మాణానికి నిర్ధేశించుకున్న లక్ష్యానికి.. పూర్తయిన ఇళ్లకు ఏమాత్రం పొంతన లేకుండాపోయింది. ఇదేవిధంగా కొనసాగితే ఇళ్ల నిర్మాణ ప్రక్రియ పూర్తవడానికి ఎన్నేళ్లు పడుతుందోననే చర్చ నడుస్తోంది. ఏలూరు జిల్లాలో తొలివిడతగా 1,03,077 ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్ధేశించింది. ఇళ్ల నిర్మాణ ప్రక్రియ మొదలై దాదాపు రెండేళ్లు అవుతోంది. ఇప్పటి వరకూ పూర్తయిన ఇళ్ల నిర్మాణం కేవలం 14 వేలు మాత్రమే. అంటే తొలి విడత ఇళ్ల నిర్మాణ లక్ష్యంలో ఒకటో వంతు కూడా పూర్తికాని పరిస్థితి నెలకొంది. వచ్చే ఉగాది నాటికి మరో 12 వేల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా తీసుకున్నట్లు ఇటీవల జిల్లాలో పర్యటించిన గృహ నిర్మాణ రాష్ట్రస్థాయి అధికారులు తెలిపారు. దాదాపు రెండేళ్లలో 14 వేలు ఇళ్ల నిర్మాణం పూర్తవగా రెండు నెలల్లో 12 వేల ఇళ్ల నిర్మాణం పూర్తవడం ఎంతవరకూ సాధ్యమో అధికారులు చెప్పాల్సి ఉంది. ఇళ్ల నిర్మాణ ప్రక్రియ ఏలూరు జిల్లాతోపాటు పశ్చిమగోదావరి జిల్లాలోనూ నత్తనడకన సాగుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. జగనన్న లేఅవుట్లలో రోడ్లు, నీరు, విద్యుత్, డ్రెయినేజీ వంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. అంతేకాకుండా చాలాచోట్ల జగనన్న కాలనీలు ఊరికి దూరంగా ఉండటంతోపాటు ఇళ్ల నిర్మాణాలకు అనుకూలంగా లేని పరిస్థితి ఉంది. దీంతో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు లబ్ధిదారులు పెద్దగా ముందుకురాని పరిస్థితి ఏర్పడింది. ఇదంతా ఒకవైపు అయితే, ఆర్థిక భారం మరో ప్రధాన సమస్యగా మారింది.

ప్రభుత్వ సాయం గోరంత.. నిర్మాణ ఖర్చు కొండంత

ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న సాయం కేవలం రూ.లక్షా 80 వేలు మాత్రమే. ఇసుక, సిమెంట్, ఐరన్, కంకర, నిర్మాణ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. రెండు గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే తక్కువగా లెక్కించినా రూ.ఆరు లక్షలకుపైగా ఖర్చవుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము పునాదుల వరకూ కూడా రావడం లేదు. ఇచ్చే సొమ్ము విడతలవారీగా ఎప్పటికి వస్తాయో తెలియని పరిస్థితి. ఇళ్ల నిర్మాణం చేపడితే ప్రభుత్వం ఇచ్చే సొమ్ముకాకుండా అదనంగా రూ.నాలుగు నుంచి రూ.ఐదు లక్షల సొమ్ము ఖర్చు చేయాల్సి వస్తోంది. అప్పు చేసి ఇళ్ల నిర్మాణం చేపడితే తీర్చే పరిస్థితి లేకపోవడంతో లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా సాయం పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అప్పు చేసి ఇల్లు కడితే వడ్డీభారం మోయలేమని, అప్పుడు కట్టిన ఇల్లు సైతం అమ్ముకోవాల్సి వస్తుందని లబ్ధిదారులు గగ్గోలు పెడుతున్నారు. ఇళ్ల నిర్మాణం చేపట్టకపోతే పట్టా రద్దు చేస్తామని అనేకచోట్ల లబ్ధిదారులను హెచ్చరిస్తున్న పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకుంటున్నట్లు లబ్ధిదారులు చెబుతున్నారు. అయినప్పటికీ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ఉత్సాహం చూపడం లేదు. తొలివిడతగా నిర్ధేశించుకున్న లక్షకుపైగా ఇళ్ల నిర్మాణం పూర్తవ్వాలంటే ఇప్పట్లో అయ్యే పరిస్థితి కన్పించడం లేదు. ప్రభుత్వం సాయం పెంచడంతోపాటు జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తే కొంతలో కొంత లబ్ధిదారులు ముందుకొచ్చే పరిస్థితి ఉంటుంది.

వైసిపి ఆఫీసుకు భూమి లీజుపై పిల్

ప్రజాశక్తి, అమరావతి

అనకాపల్లి జిల్లా రాజుపాలెంలో వైసీపీ ఆఫీసు భవన నిర్మాణం 1.75 ఎకరాల భూమిని లీజుకు కేటాయింపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. 2020 డిసెంబర్‌లో రాష్ట్రం ఇచ్చిన జీవో 759ను రద్దు చేయాలంటూ కొత్తూరు నర్సింగరావు పేట మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ సహా నలుగురు పిల్ దాఖలు చేశారు. లీజుకు కేటాయించిన 1.75 ఎకరాలు రెవిన్యూ రికార్డుల ప్రకారం గయాలు భూమి అని, చట్ట ప్రకారం జనమందరి భూమి అని పిల్‌లో పేర్కొన్నారు. ఈ భూమిపై ప్రభుత్వానికి అధికారం ఉండదదన్నారు. లీజుకు ఇచ్చే హక్కు కూడా ప్రభుత్వానికి లేదన్నారు. ఆ భూమిలో అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, వేరే చోట భూమిని లీజుకు ఇచ్చే వీలున్నా ప్రభుత్వం చేయలేదని తప్పుపట్టారు. జీవోను రద్దు చేయాలని, లేకపోతే వైసీపీ ఆఫీసు బిల్డింగ్ కట్టే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, భూ పరిపాలన ప్రధాన కమిషనర్, జిల్లా కలెక్టర్, తహసీల్దార్, వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి తదితరులను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిల్‌ను సోమవారం చీఫ్‌జస్టిస్ బెంచ్ విచారణ చేసే అవకాశం ఉంది.

విప్రోలో 450 మంది ఫ్రెషర్ల తొలగింపు

న్యూఢిల్లీ : టెక్నలాజీ కంపెనీల్లో జరుగుతున్న పరిణామాలు ఆ రంగ ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. అనేక కంపెనీలు వరుసగా ఉద్యోగులకు ఉద్వాసనలు పలకడంతో వారి భవిష్యత్తుపై బెంబేలెత్తుతున్నారు. తాజాగా ప్రముఖ ఐటి కంపెనీ విప్రో 452 మంది ఫ్రెషర్లను తొలగిస్తున్నట్లు శనివారం ప్రకటించింది. శిక్షణ తర్వాత కూడా పనితీరు మెరుగుపరుచుకోవడంలో విఫలమైనందుకు వారి పట్ల ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించింది. పనితీరు విషయంలో విప్రో ఉన్నత ప్రమాణాలను పాటిస్తుందని పేర్కొంది. పని ప్రదేశంలో కొత్త ఉద్యోగులకు ఈ నియమం వర్తిస్తుందంటూ అభిప్రాయపడింది.

ఇతర కంపెనీల్లో పని చేస్తూ... విప్రోలోనూ ఉద్యోగాలు చేసిన 300 మందిని గతేడాది చివరలో తొలగించింది. 2022 డిసెంబర్ త్రైమాసికంలో ఆ కంపెనీ 600 మందిని కొత్తగా తీసుకున్నట్లు పేర్కొంది. ఇంతక్రితం రోజు గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ ప్రపంచ వ్యాప్తంగా ఏకంగా 12,000 మంది సిబ్బందికి ఉద్వాసన పలుకుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రిక్రూటింగ్, కార్పొరేట్ కార్యకలాపాలు, ఇంజినీరింగ్, ప్రొడక్ట్స్ టీమ్‌కు చెందిన విభాగాలతో పాటు ఇతర విభాగాల్లో ఉద్వాసనలు పలికింది. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ 380 ఉద్యోగులను శుక్రవారం తొలగించింది. ఇటీవల మైక్రోసాఫ్ట్ 10వేల మందిని, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా 11,000 మందిని తొలగించగా.. ట్విట్టర్ సగం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చిత్తి కారణంగా గడిచిన అక్టోబర్ మాసంలో ఐటి, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (బిపిఎం) విభాగాల్లో కొత్త నియామకాలు సగం మేర పతనమయ్యాయని ఇటీవల సిఐఇఎల్ హెచ్‌ఆర్ సర్వీసెస్ ఓ రిపోర్టులో తెలిపింది. భవిష్యత్తు సాఫ్ట్‌వేర్ తప్పనిసరి అయితే తప్పా కంపెనీలు కొత్త పెట్టుబడులకు దూరంగా ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధ పరిణామాలకు తోడు స్టార్టప్‌లకు నిధుల కొరత తదితర అంశాలు కొత్త నియామకాలపై ప్రభావం చూపుతున్నాయని ఆ రంగం నిపుణులు పేర్కొంటున్నారు. ఉన్న ఉద్యోగాలు ఊడటానికి తోడు కొత్త నియామకాలు లేకపోవడంతో ఈ రంగంపై ఆశలు పెంచుకున్న అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది.

సదరన్ ట్రావెల్స్ హాలిడే మార్ట్ క్యాంపెయిన్

- భారీ డిస్కౌంట్లను అందిస్తున్నాం
- ఆ సంస్థ జెఎండి ప్రవీణ్ కుమార్ వెల్లడి

ప్రజాశక్తి - హైదరాబాద్

ప్రముఖ పర్యాటక, అతిథ్య రంగ సేవలను అందించే సదరన్ ట్రావెల్స్ పలు రాష్ట్రాల్లో హాలీడే మార్ట్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. పర్యాటకులకు మరింత చేరువ కావడానికి భారీ డిస్కౌంట్లతో దేశంలోని వివిధ నగరాలలో ఈ నెల 23 వ తేదీ నుంచి ఈ క్యాంపెయిన్‌ను చేపడుతున్నామని ఆ సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎవి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన ఆ సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎం రామా రావుతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించి.. మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, రాజమండ్రీ, వైజాగ్, విజయవాడ నగరాల్లో ఈ నెల 23 నుంచి ఫిబ్రవరి 5వరకు హాలీడే మార్ట్-2023ను నిర్వహిస్తున్నామన్నారు. జనవరి 27 నుంచి 29 తేదిల్లో శ్రీకాకుళం, కాకినాడ, నెల్లూరు, కర్నూల్‌లో క్యాంపెయిన్ ఉంటుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. టూర్ బుకింగ్‌లపై వెండి నాణెం గెలుచుకొనే అవకాశం, క్యాష్ బ్యాక్ ఆఫర్లు, అంతర్జాతీయ హాలిడే టూర్ల బుకింగ్స్ పై దేశీయ హాలిడే టూర్లను ఉచితంగా అందించడంతో పాటు లక్కీడ్రాలపై ఎన్నో బహుమతులను ఇస్తున్నామన్నారు. కరోనా సంక్షోభం తర్వాత రెండేళ్ల అనంతరం ఈ ఏడాది తిరిగి ఈ క్యాంపెయిన్ చేపడుతున్నామన్నారు. తమ సంస్థ పర్యాటకులకు ఏకంగా 540 ప్యాకేజీలను అందిస్తుందన్నారు. హాలీడే మర్ట్‌కు వెళ్లలేని ఔత్సాహికులు ఆన్‌లైన్‌లోనూ తమ స్లాట్‌ను బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్ రావు, బి శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో తగ్గిన గృహ అమ్మకాలు

నైట్ ఫ్రాంక్ ఇండియా

హైదరాబాద్ : గతేడాది హైదరాబాద్‌లో 68,519 యూనిట్ల నివాసాల విక్రయాలు జరిగాయని నైట్ ఫ్రాంక్ ఇండియా వెల్లడించింది. వీటి విలువ రూ.33,605 కోట్లుగా ఉందని పేర్కొంది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలానికి రిజిష్టర్ అయిన 83,959 రెసిడెన్షియల్ యూనిట్ల మొత్తం విలువ రూ.37,232 కోట్లుగా నమోదయ్యింది. దీంతో పోల్చితే యూనిట్లు, విలువ పరంగా గతేడాది తగ్గుదల చోటు చేసుకుంది. హైదరాబాద్ రెసిడెన్షియల్ మార్కెట్‌లో హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలను పరిగణలోకి తీసుకుంది. 2022 డిసెంబర్‌లో రిజిష్టర్ అయిన మొత్తం ఇళ్లలో 54 శాతం రూ.25-50 లక్షల ధర శ్రేణిలో ఉన్నాయని తెలిపింది. అధిక టికెట్ సైజ్ ఇళ్లకు డిమాండ్ అధికంగా ఉందని పేర్కొంది. రూ.50 లక్షలు, అంతకు మించి విలువైన ఇళ్ల వాటా 2021 డిసెంబర్‌లో 24 శాతంగా ఉండగా.. 2022 డిసెంబర్‌లో అది 29 శాతానికి పెరిగింది.

ఆర్థిక సాధికారత లక్ష్యాలను చేరాలి

బ్యాంక్‌లకు ఆర్థిక శాఖ సూచన

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23)కు గాను నిర్దేశించుకున్న ఆర్థిక సాధికారిత, సామాజిక భద్రత పథకాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను చేరాలని బ్యాంక్‌లకు తాజాగా ఆర్థిక శాఖ సూచించింది. ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, ఆర్థిక శాఖల ముఖ్యులతో శుక్రవారం ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పథకాలను ఇందులో సమీక్షించారు. ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంక్‌లు దృష్టి సారించాలని జోషి సూచించారు.

2022లో 170 కోట్ల ఉత్పత్తుల రవాణ

ఉడాన్

బెంగళూరు : అతిపెద్ద బి2బి ఇ-కామర్స్ సంస్థ ఉడాన్ 2022 సంవత్సరంలో 1200 నగరాల వ్యాప్తంగా 170 కోట్ల ఉత్పత్తులను రవాణా చేసినట్లు ప్రకటించింది. అదే సమయంలో ఉడాన్‌పై 586 మంది విక్రేతలు ఒక కోటి రూపాయలకు పైగా వ్యాపార లావాదేవీలను నిర్వహించారని పేర్కొంది. 7 కోట్ల ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, 3 కోట్ల పైగా ఉత్పత్తులను లైఫ్‌స్టైల్ జనరల్ మర్చండైజ్ విభాగాలలో నిర్వహించడంతో పాటుగా 9 లక్షల టన్నుల నిత్యావసరాలు, 1.5 లక్షల టన్నుల ఎఫ్ఎంసిజి ఉత్పత్తులను ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా విక్రయించినట్లు తెలిపింది. ఉడాన్ ప్లాట్‌ఫామ్‌పై 25 శాతం మంది రిటైలర్లు డిజిటల్ చెల్లింపులను జరిపారని పేర్కొంది.

జిఒ-1 ప్రతులను దగ్ధం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

జిఒ-1 ఉపసంహరించుకోవాలి

- ప్రతుల దగ్ధంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రభుత్వం తీసుకువచ్చిన జిఒ-1ని ఉపసంహరించుకోవాలని స్థానిక జిల్లా కార్యాలయం ఆవరణలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.ఆర్.నాయక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ మాట్లాడారు. ప్రజాసంఘాలు, ప్రతిపక్షాల గొంతును నొక్కే విధంగా ప్రభుత్వం ఈ జిఒను తెచ్చిందన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని తెలిపారు. విభజన హామీల అమలు కోసం విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యంలో బస్సు జాతా తలపెడితే అందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా అడ్డుకోవడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్ర హక్కుల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేంద్రంతో పోరాడకుండా, ఉద్యమాలు చేసేవారిని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. హక్కుల కోసం పోరాడే వారిని అణచివేయాలని చూడటం ఏ ప్రభుత్వాల వల్ల కాలేదని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజ్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు సురేష్ నాయక్, పవన్ కళ్యాణ్, ఉదయ్ పాల్గొన్నారు.

మంత్రి ఉష శ్రీచరణ్ భూ అక్రమాలపై టిడిపి ఆందోళన

- పలువురు నేతల అరెస్టు, గృహ నిర్బంధం

ప్రజాశక్తి - అనంతపురం

ఎపి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీచరణ్ భూ కబ్జాకు పాల్పడ్డారని, దీనిపై నిజనిర్ధారణకు టిడిపి నేతలు ఇచ్చిన పిలుపును శనివారం పోలీసులు భగ్నం చేశారు. పలువురు నేతలను అరెస్టు, గృహ నిర్బంధాలకు పాల్పడ్డారు. సత్యసాయి జిల్లా పరిధిలోని కనగానపల్లి మండలం భానుకోట గ్రామంలో సుజలాన్ గాలిమరలకు సంబంధించి పేద రైతుల భూములను ఆక్రమించుకుని మంత్రి రిసార్ట్‌ను నిర్మిస్తున్నట్లు టిడిపి నేతలు ఆరోపించారు. నిజనిర్ధారణలో భాగంగా ఉమ్మడి జిల్లా నుంచి టిడిపి నేతలు కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు, రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

ఈ కార్యక్రమానికి అనుమతి లేదంటూ పోలీసులు ఎక్కడికక్కడ టిడిపి నేతలను అరెస్టులు, గృహ నిర్బంధం చేశారు. టిడిపి శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బికె.పార్థసారథి, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజుతో పాటు పలువురు నేతలను అరెస్టు చేసి ఆత్మకూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. మడకశిర నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఈరన్నను శనివారం వేకువజాము నుంచే గృహ నిర్బంధం చేశారు. టిడిపి కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాదినేని ఉమామహేశ్వర నాయుడు, యువ నాయకుడు మారుతి చౌదరిని అరెస్టు చేసి కళ్యాణదుర్గం పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతపురంలోనూ పలువురు టిడిపి నేతలను ముందస్తు అరెస్టు చేశారు. భూ కబ్జాలపై నిజర్ధారణ చేసేందుకు వెళ్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులతో అక్రమాలను కప్పిపుచ్చులేరని, వీటిపై వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తామని నేతలు పేర్కొన్నారు.

కాళీ చిత్ర నిర్మాత మణి మేఖలేకు సుప్రీంలో ఊరట

- ఎలాంటి చర్యలు తీసుకోబోమని స్పష్టీకరణ

న్యూఢిల్లీ : కాళీ చిత్ర నిర్మాత లీనా మణిమేఖలైకి సుప్రీం కోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. కాళీ మాత సిగరెట్ తాగుతున్నట్లు ముద్రించిన పోస్టర్‌ను విమర్శిస్తూ వివిధ రాష్ట్రాల్లో ఆమెపై ఎఫ్‌ఐఆర్‌లు దాఖలైన నేపథ్యంలో వాటికి అనుగుణంగా ఆమెపై ఎలాంటి బలవంతపు చర్యలు వుండబోవని సుప్రీం ధర్మాసనం శుక్రవారం స్పష్టం చేసింది. ఎఫ్‌ఐఆర్‌ల విషయంలోనే కాకుండా, ఆమెపై ఎలాంటి బలవంతపు చర్యలతో ముందుకు వెళ్లరాదని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ పి.ఎస్.నరసింహలతో కూడిన బెంచ్ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఈ కేసుపై ఫిబ్రవరి 17న తదుపరి విచారణ జరుగుతుందని భావిస్తున్నారు. ఈ విషయంలో దాఖలైన ఎఫ్‌ఐఆర్‌లన్నింటినీ చట్టానికి అనుగుణంగా కలపాల్సిందిగా కోర్టు ఆదేశించింది. ఇతరులు చెబుతున్నట్లుగా మతపరమైన మనోభావాలను దెబ్బతీయాలన్నది తన క్లయింట్ ఉద్దేశ్యం కాదని నిర్మాత తరపు న్యాయవాది కామిని జైస్వాల్ తెలిపారు. కాళిమాత సిగరెట్ తాగుతూ ఎల్‌జిబిటిక్యు జెండా పట్టుకుని వున్నట్లుగా చిత్రించిన పోస్టర్‌పై హిందూ మతతత్వ వాదులు అభ్యంతరం తెలిపిన సంగతి తెలిసిందే.

బ్రాండ్ అంబాసిడర్లు తమ ప్రయోజనాలను వెల్లడించాల్సిందే

కేంద్రం మార్గదర్శకాలు జారీ

న్యూఢిల్లీ : ఏదైనా కంపెనీ ఉత్పత్తులు లేదా సేవలకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించే సెలబ్రిటీలు లేదా సోషల్ మీడియాలో లక్ష కంటే ఎక్కువమంది అనుసరిస్తున్న వ్యక్తులు ఆయా ఉత్పత్తులకు ఎందుకు ప్రచారం చేస్తున్నామనేది బహిర్గతం చేయాల్సిందేనంటూ కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు జారీ చేసింది. వినియోగదారుల వ్యవహారాల శాఖ 'ఎండార్స్‌మెంట్ నో హౌస్' పేరుతో ఇటీవలే కొత్తగా మార్గదర్శకాలను జారీ చేసింది. ఆడియో/వీడియో ప్రకటనలతోపాటు సోషల్ మీడియాల్లో నిర్వహించే ప్రచారానికి సైతం ఈ నిబంధనలు వర్తిస్తాయని వినియోగదారుల వ్యవహారాలశాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ఒకవేళ ఏదైనా సంస్థ లేదా సెలబ్రిటీ నిబంధనలను పాటించకున్నా, విరుద్ధంగా వ్యవహరించినా వారిపై వినియోగదారుల పరిరక్షణ చట్టం 2019 ప్రకారం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

టిబెట్‌లో మంచు పెళ్లలు విరిగిపడిన ఘటనలో 28కి పెరిగిన మృతులు

లాసా : శుక్రవారం నాడు మరో ఎనిమిది మృతదేహాలను సహాయక కార్యకర్తలు కనుగొనడంతో టిబెట్‌లో మంచు పెళ్లలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 28కి పెరిగింది. హైవే టన్నెల్‌కు అనుసంధానమైన రహదారిపై భారీ హిమపాతంతో పలు వాహనాలు లోతైన మంచులో కూరుకుపోయాయి. మంచు పెళ్లల కింద కూరుకుపోయిన వాహనాలను కనుగొనేందుకు చేతులతో, యంత్రాలతో మంచును తవ్వుతున్నారని, అలాంటి సమయంలో మరో ఎనిమిది మృత దేహాలను కనుగొన్నట్లు చైనా ప్రభుత్వ మీడియా శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత తెలిపింది. మేడాగ్ కౌంటీలోని నియింగ్చి నగరాన్ని కలుపుతున్న రహదారిపై మంగళవారం రాత్రి 8గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. తొలుత 20మంది మరణించినట్లు ధ్రువీకరించారు. మరో 8మంది ఆచూకీ తెలియడం లేదన్నారు. మొత్తంగా 53మందిని ఈ పరిస్థితుల నుండి కాపాడామని, వీరిలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారని చైనా ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. చాలావరకు గాలింపు, సహాయక చర్యలు ముగిసినట్లేనని అధికారులు చెప్పారు. టిబెటన్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తమ స్వగ్రామాలకు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని స్థానిక గ్రామస్తుడు తెలిపారు. సొరంగం ముఖ ద్వారంలోనే టన్నుల కొద్దీ మంచు పెళ్లలు పడడంతో వాహనాలు పూర్తిగా నలిగిపోయాయని సహాయక కార్యకర్తలు చెప్పారు.

మంచు తుపానుతో అమెరికాలో 40 మంది మృతి

వాషింగ్టన్ : మంచు తుపాను వల్ల అమెరికాలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అందులోనూ 40 మందికి పైగా న్యూయార్క్‌లోని బఫెలో నగరంలోనే మృతి చెందినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు ఈ నగరంలో 46 మంది మరణించారని, రాబోయే రోజుల్లో మరింత మంది చనిపోయే అవకాశముందని ఎరీ కౌంటీ ఎగ్జిక్యూటివ్ అధికారి మార్క్ పోలోంకార్జ్ వెల్లడించారు. నాలుగు మృతదేహాలు వాహనాలల్లోనూ, 18 మృతదేహాలు మంచులో కనిపించాయని మార్క్ తెలిపారు. అధిక మంచుతో నలుగురు, 12 మంది అల్ప శీతోష్ణస్థితి కారణంగా చనిపోయారని ఆయన వెల్లడించారు. చనిపోయిన వారిలో 26 మంది పురుషులు, 20 మంది మహిళలు ఉన్నారు. అత్యధికంగా బఫెలో నగరంలోనే 35 మంది మరణించారు. ఇక ఆ నగర శివార్లలో మరో 11 మంది మరణించినట్లు మార్క్ తెలిపారు.

ర్యాలీలో పాల్గొన్న మాణిక్‌సర్కార్ తదితరులు, వేలాదిగా హాజరైన వామపక్ష, కాంగ్రెస్ కార్యకర్తలు

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- అగర్తలలో భారీ ర్యాలీ
- వామపక్ష, కాంగ్రెస్ నాయకులు హాజరు

న్యూఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని త్రిపురలో లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలు పిలుపునిచ్చాయి. శనివారం అగర్తలాలో చేపట్టిన భారీ ర్యాలీలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిపిఐ (ఎం), కాంగ్రెస్ ఆధ్వర్యాన చేపట్టిన ఈ ర్యాలీలో పాల్గొన్న పౌరులు 'నా ఓటు, నా హక్కు' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును పరిరక్షించాలని, స్వేచ్ఛగా, శాంతియుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని వామపక్ష, కాంగ్రెస్ నాయకులు కోరారు. త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్, మాజీ ముఖ్యమంత్రి సమీర్ రంజన్ బర్మన్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాణిక్ సర్కార్ మీడియాతో మాట్లాడుతూ, "రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చింది మొదలు, ప్రతిపక్ష నేతలపై దాడులకు పాల్పడుతోంది. వారి కార్యాలయాలను ధ్వంసం చేస్తోంది. 2018 తర్వాత ఇక్కడ జరిగిన ఏ ఎన్నికలూ స్వేచ్ఛగా నిర్వహించలేదు. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు కనీసం నామినేషన్ వేసే పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు. మా ఫిర్యాదులేవీ పట్టించుకోవటం లేదు. రాష్ట్రంలో 48 మంది జర్నలిస్టులను హత్య చేశారు. అత్యంత జనాదరణ పొందిన ఆరు న్యూస్ ఛానల్స్ మూతపడ్డాయి. బిజెపి నాయకులు, కార్యకర్తలు పట్టపగలు ఐదు మీడియా కార్యాలయాలపై దాడులకు తెగబడ్డారు. ఐదేళ్లయినా దోషులపై చర్యలు లేవు. ప్రతిపక్షాలపై జరిగిన 2,500కుపైగా దాడులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రతిపక్షాలకు చెందిన ఎంతోమంది అమాయక కార్యకర్తల్ని చంపేశారు. ఇలాంటి తరుణంలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. వీటినైనా స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నా"మని చెప్పారు.

జమ్ములో జంట పేలుళ్లు

ఏడుగురికి గాయాలు

జమ్ము : జమ్ములో శనివారం 15 నిమిషాల వ్యవధిలో జంట బాంబు పేలుళ్లు సంభవించాయి. ఈ పేలుళ్లలో ఏడుగురు గాయపడ్డారని, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పేలుళ్లు జరిగాయని, ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారని అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (జమ్ము జోన్) తెలిపారు. గాయాలతో ఏడుగురు చేరారని, వారి ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి అధికారులు చెప్పారు. కాంగ్రెస్ భారత్ జోడో యాత్ర, త్వరలో గణతంత్ర వేడుకల నేపథ్యంలో భద్రతా సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉంటున్నా.. ఈ బాంబు పేలుళ్లు జరగడం ఆందోళన కలిగిస్తుంది. నర్వాల్‌లోని ట్రాన్స్‌పోర్ట్ యార్డ్‌లో శనివారం ఉదయం 10:45 గంటల ప్రాంతంలో మొదటి పేలుడు జరగ్గా, తరువాత 15 నిమిషాల వ్యవధిలో మరో పేలుడు జరిగింది. మరమ్మతుల కోసం ట్రాన్స్‌ఫోర్ట్ యార్డ్‌కు వచ్చిన ఒక వాహనంలో తొలి పేలుడు సంభవించిందని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. తరువాత సమీపంలోనే చెత్త నిండిన ప్రాంతంలో 15 నిమిషాల వ్యవధిలో రెండో పేలుడు సంభవించిందని చెప్పారు. తొలి పేలుడులో ఐదుగురు, రెండో పేలుడులో ఇద్దరు గాయపడ్డారని ప్రత్యక్ష సాక్షి చెప్పారు. సంఘటనా స్థలాన్ని ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు తనిఖీలు కొనసాగిస్తున్నారు.

వాటిని బ్లాక్ చేయండి..

- బిబిసి డాక్యుమెంటరీపై మోడీ సర్కార్ గరం గరం
- ట్విట్టర్, యూట్యూబ్‌కు కేంద్రం ఆదేశాలు

న్యూఢిల్లీ : బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీపై మోడీ సర్కార్ గరం గరం అవుతోంది. ఈ డాక్యుమెంటరీ వీడియో ఎట్టి పరిస్థితుల్లో వివిధ మాధ్యమాల్లో ప్రసారం కావడానికి వీల్లేదనే ధోరణితో కేంద్ర ప్రభుత్వ వర్గాలు రంగంలోకి దిగాయి. మైక్రోబ్లాగింగ్, వీడియో షేరింగ్ సైట్లలో అందుబాటులో ఉండటానికి వీల్లేదని మోడీ సర్కార్ ఆదేశాలు జారీచేసింది. వీడియో లింక్స్ ఇవ్వరాదు అంటూ ట్విట్టర్, యూట్యూబ్‌ను ఆదేశించింది. వీడియో లింకులను బ్లాక్ చేసేలా కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెంటనే చర్యలకు ఉపక్రమించాయి. ప్రభుత్వం నుంచి లభించిన మద్దతుతోనే 2002 గుజరాత్ అల్లర్లు చెలరేగాయని, దీనికి ప్రధాన బాధ్యుడు ఆనాటి సిఎం నరేంద్రమోడీ.. అని బిబిసి డాక్యుమెంటరీ పేర్కొంది. ఈ వీడియో భారత్, బ్రిటన్‌లో రాజకీయంగా తీవ్ర కలకలం రేపింది. రెండో వీడియో కూడా విడుదల కానున్నదని బిబిసి కొద్దిరోజుల క్రితం ప్రకటించింది. మొదటి వీడియో విడుదలైన కొద్ది గంటల్లోనే బిబిసి తొలగించటం చర్చనీయాంశమైంది. 'ఇండియా : ది మోడీ క్వశ్చన్' పేరిట విడుదలైన డాక్యుమెంటరీని భారత్ తీవ్రంగా ఖండించింది. డాక్యుమెంటరీ ఒక విద్వేషపూరిత చర్యగా అభివర్ణించింది.

బిబిసి డాక్యుమెంటరీపై మోడీ సర్కార్ తాజాగా మరికొన్ని చర్యలు చేపట్టినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆ డాక్యుమెంటరీ లింకులను బ్లాక్ చేయాలని ట్విట్టర్, యూట్యూబ్‌లను కేంద్రం ఆదేశించినట్టు తెలిసింది. ఈ అంశానికి సంబంధించి మొదటి ఎపిసోడ్ లింకులను బ్లాక్ చేయాలని ఆ రెండు సామాజిక మాధ్యమ సంస్థలను సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశించినట్టు తెలుస్తోంది. 50 ట్వీట్లను తొలగించాలని చెప్పినట్టు ఆ వర్గాలు తెలిపాయి. ట్విట్టర్ తొలగించిన వాటిలో తృణమూల్ కాంగ్రెస్ నేత డెరిక్ ఓబ్రెయిన్ ట్వీట్ కూడా ఉంది.

అంతా సగం సగం..

- విద్య, వైద్యంపై ఏటా తగ్గుతోన్న కేంద్ర వ్యయం
- గత ఎనిమిదేళ్లుగా జిడిపిలో 1.4శాతం దాటలేదు : రాజకీయ విశ్లేషకులు
- సామాజిక సంక్షేమానికి అరకొర నిధులు

న్యూఢిల్లీ : ఒక దేశం సమగ్ర అభివృద్ధితో ముందుకు వెళ్లాలంటే ఆ దేశ కేంద్ర బడ్జెట్ అత్యంత కీలకం. ఈ బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకొనే రాష్ట్రాలు తమ తమ బడ్జెట్‌కు రూపకల్పన చేస్తాయి. ఫిబ్రవరి 1, 2023న మోడీ సర్కార్ 2023-24 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న మోడీ సర్కార్, ఈసారి బడ్జెట్‌లో పేర్కొనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు గత బడ్జెట్‌కు సంబంధించి అంచనాలు, సవరింపులు, వాస్తవ గణాంకాలు బయటకు రాబోతున్నాయి. గత ఎనిమిదేళ్లుగా అభివృద్ధి, సంక్షేమంపై మోడీ సర్కార్ వ్యయం అరకొరగా ఉందనీ, ఇప్పుడున్న అవసరాలకు కేటాయింపులు సరిపోవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బడ్జెట్ కాగితాల్లో పేర్కొనే మొత్తాలకు.. వాస్తవ వ్యయానికి చాలా తేడా ఉంటున్నదన్న విమర్శలున్నాయి. ఉదాహరణకు గత బడ్జెట్‌లో ఉపాధి హామీ (నరేగా) చట్టానికి కేటాయింపులు భారీగా చూపారు. కానీ ప్రతి రాష్ట్రంలో ఉపాధి హామీ కార్మికులకు పెద్ద మొత్తంలో వేతన బకాయిలు పేరుకుపోయాయి.

రెవెన్యూ ఆదాయం గతకొన్నేళ్లుగా తగ్గుతూ వస్తోంది. పెట్టుబడి వ్యయంపై కేంద్రం చెబుతున్న లక్ష్యాలు చేరాలంటే రెవెన్యూ ఆదాయం 65శాతం పెరగాల్సి ఉంది. 2021, 22లోనూ ద్రవ్యలోటు పెద్ద ఎత్తున కనపడింది. ఈ ఏడాది మరింత పెరిగి ఉంటుందని సమాచారం. ఉచిత రేషన్ ద్వారా పేదలు పొందుతున్న లబ్ధికన్నా, పన్ను మినహాయింపులు, ఇతర ప్రయోజనాలతో దేశంలోని బడా కార్పొరేట్లకు కేంద్రం నుంచి దక్కుతున్నది అత్యధికంగా ఉంది.

సామాజిక సంక్షేమం

ఉపాధి హామీ, గ్రామ్ సడక్ యోజన, మధ్యాహ్న భోజనం, ఆయుష్మాన్ భారత్.. మొదలైన వాటిపై బడ్జెట్ గణాంకాలు అంత గొప్పగా ఏమీలేవు. ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంగా పేరొందిన 'ఉపాధి హామీ' చట్టాన్ని బలహీన పర్చడానికి కేంద్రం చేయని ప్రయత్నం లేదు. క్రితం బడ్జెట్‌లో రూ.98 వేలు కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్ (2022-23)లో రూ.73 వేల కోట్లు కేటాయించింది. 25.2శాతం నిధులు కోతపెట్టింది. కోవిడ్ సంక్షోభం, లాక్‌డౌన్ నిబంధనల వల్ల పట్టణాల్లోని కోట్లాదిమంది ఉపాధి కోల్పోయి గ్రామాలకు తరలివెళ్లారు. వారిని ఆదుకునేందుకు ఉపాధిహామీ చట్టం పెద్ద దిక్కుగా మారింది. అయినా వేతనాల చెల్లింపుల్లో వేల కోట్లు బకాయిలున్నాయి.

తొమ్మిదేళ్ల క్రితం మన్మోహన్ సర్కార్ ఉపాధి హామీ చట్టంపై వ్యయం (మొత్తం బడ్జెట్‌లో) 2.4శాతం. ఇప్పుడు కేంద్రం చేసిన వ్యయం 2.6శాతం. సంక్షోభ సమయంలోనూ పథకంపై వ్యయాన్ని కేంద్రం పెంచలేదని గణాంకాలు చెబుతున్నాయి. ఆయుష్మాన్ భారత్ పథకంలో గణాంకాలతో గారడీ చేస్తోంది. 2018-19లో రూ.6,400కోట్లు కేటాయించింది. వాస్తవ వ్యయం రూ.3,200 కోట్ల దగ్గర ఆగిపోయింది. 2020-21లోనూ కేటాయింపు రూ.6వేల కోట్ల పైన చూపారు, వ్యయం రూ.3100 కోట్లు మాత్రమే. క్రితం ఏడాది (2021-22) వాస్తవ వ్యయం రూ.3199 కోట్లు ఉండగా, 2022-23లో దానికి రెట్టింపు రూ.6412 కేటాయింపులు చేసింది. వాస్తవ వ్యయానికి రెట్టింపు కేటాయింపులు చూపుతూ దేశ ప్రజల్ని కేంద్రం మభ్యపెడుతోంది.

ఆరోగ్యం, విద్య

దాదాపు ఎనిదిమేళ్లుగా ప్రజా ఆరోగ్యం, విద్యపై కేంద్రం అశ్రద్ధ చేస్తున్నది. మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంతా అటకెక్కింది. దేశ జిడిపిలో నిధుల వ్యయం కేవలం 1.4శాతానికి పరిమితమైంది. కోవిడ్-19 సంక్షోభ సమయంలో వైద్యంపై చేసిన ఖర్చును పరిగణనలోకి తీసుకున్నా జిడిపిలో ఆరోగ్యం వాటా 2శాతం దాటడం లేదు. ఆరోగ్యం, విద్య రాష్ట్ర జాబితాలోని అంశమంటూ కేంద్రం తప్పించుకుంటున్నది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రజారోగ్యంపై వ్యయం తగ్గుతూ వస్తోంది. మూడేళ్లుగా కోవిడ్ సంక్షోభంతో రాష్ట్రాల ఆదాయాలు దెబ్బతిన్నాయి. అయినప్పటికీ ఆయా రాష్ట్రాల్లో ప్రజారోగ్యంపై రాష్ట్రాల వ్యయం గణనీయంగా పెరిగింది. జిఎస్‌డిపిలో ఏడు శాతం కేరళ ఖర్చు చేయగా, ఢిల్లీ 11శాతం ఖర్చు చేసింది. రాష్ట్రాల సగటు జిఎస్‌డిపి 5శాతంపైనే ఉంది.

ఉన్నత విద్యారంగంలో కేంద్ర వ్యయం నామమాత్రం. బడ్జెట్ వ్యయంలో పెరుగుదల ప్రతిఏటా 0.035 శాతం. యువత జనాభా, విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుంటే ఉన్నత విద్యపై కేంద్ర వ్యయం ఏమాత్రమూ సరిపోదని విశ్లేషకులు చెబుతున్నారు. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు లేకపోవటం ఉన్నత విద్యారంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వర్సిటీల్లో పరిశోధన, ఆవిష్కరణలు పడిపోతున్నాయి. ఈ రంగంలో స్వల్ప, మధ్య ఆదాయ దేశాల వ్యయం (జిడిపిలో) 1.5శాతం దాటుతోంది. భారత్‌లో ఒక శాతం లోపే. ఆరోగ్యం, రక్షణ, వ్యవసాయ పరిశ్రమల్లో పరిశోధన, ఆవిష్కరణల్ని ప్రోత్సహిస్తూ పలు దేశాలు ముందుకెళ్తుంటే, మనదగ్గర వ్యయంపై కోతలు విధిస్తున్నారు.

'స్క్రాప్' పెనుభారమే

మినహాయింపు కోరుతున్న పలు శాఖలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన స్క్రాప్ విధానం కలకలం రేపుతోంది. ఏప్రిల్ నుండి 15 సంవత్సరాలు దాటిన ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు అంతకన్నా ఎక్కువ చక్రాలు ఉండే వాహనాలను తుక్కుగా భావించి, వినియోగం నుండి తప్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మార్గదర్శకాలను కూడా అన్ని రాష్ట్రాలకు పంపించింది. సామాన్య ప్రజల సంగతి ఎలా ఉన్నప్పటికీ, వివిధ ప్రభుత్వ శాఖల్లోనే ఈ ఉత్తర్వులపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకేసారి ఈ నిర్ణయాన్ని అమలు చేయలేమని, దశల వారీగా అమలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని పలు శాఖలు కోరుతున్నాయి. తాజా అంచనాల మేరకు దేశ వ్యాప్తంగా 29.9 కోట్ల వాహనాలు ఉండగా, అందులో 2.59 కోట్ల వాహనాలు 15 ఏళ్లకుపైగా వినియోగంలో ఉన్నవేనని తేలింది. ఇందులో ద్విచక్ర వాహనాలే 1.58 కోట్లు ఉన్నాయి. త్రిచక్ర వాహనాలు 21 లక్షలు, లైట్ మోటార్ వెహికల్స్ 33 లక్షలు, లైట్ కమర్షియల్ వాహనాలు 34 లక్షలు, మీడియం హెవీ కమర్షియల్ వాహనాలు 14 లక్షలు ఉన్నాయి. వీటికి అదనంగా ప్రతి యేటా 1.56 కోట్ల వాహనాలు తుక్కు జాబితాలోకి చేరుతాయని అంచనా వేస్తున్నారు. . రక్షణ శాఖలో దాదాపు ఆరు వేల వాహనాలు 15 ఏళ్లు దాటినవి ఉన్నాయి. అయితే వాటి స్థానంలో కొత్తవి కొనుగోలు చేసేందుకు బడ్జెట్ సహకరించకపోవడంతో పాత వాహనాలను విడతల వారీగా వదిలించుకోవాలని భావిస్తున్నారు. అలాగే హెూంశాఖలో మరో 11 వేల వరకు పాత వాహనాలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా పోలీసు శాఖలో వీటిని తప్పనిసరి పరిస్థితుల్లో ఇంకా వినియోగిస్తున్నారు. అందువల్ల తమ శాఖకు ప్రస్తుతం మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ కోరుతోంది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో రోడ్డు రవాణా సంస్థల అధ్వర్యంలో లక్షల బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో అనేకం 15 ఏళ్లు ముగిసినప్పటికీ ఇంకా రోడ్లపై తిరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు వాటి స్థానంలో కొత్త బస్సులు కొనుగోలు చేయాలంటే వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇది సాధ్యం కాకపోవడంతో కొత్తగా ఇ-బస్సుల కొనుగోలు కోసం రిజర్వ్‌బ్యాంకు, ఇఇఎస్ఎల్ (ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్, రాష్ట్రాల ఆర్టీసీలు త్రైపాక్షిక ఒప్పందం చేసుకోవాలని కేంద్రం సూచిస్తోంది.

లేబర్ కోడ్‌లను రద్దు చేయండి

- సిఐటియు మహాసభ డిమాండ్

శ్యామల్ చక్రవర్తి నగర్ నుంచి ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన లేబర్‌కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని సిఐటియు మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రతిపాదించిన తీర్మానాన్ని మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 29 కార్మిక చట్టాలను కుదించి కార్పొరేట్ శక్తుల ఒత్తిళ్ల మేరకు నాలుగు లేబర్‌కోడ్‌లుగా కేంద్రం రూపొందించిందని, దీనివల్ల కార్మిక హక్కులకు తీవ్ర స్థాయిలో విఘాతం కలుగుతుందని తీర్మానంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఈ చర్యను కేంద్ర కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకించాయని, లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రెండు అఖిల భారత సమ్మెలను నిర్వహించాయని, అయినా మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని తీర్మానం పేర్కొంది. ఈ నేపథ్యంలో మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికలోకం మరిన్ని సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని మహాసభ పిలుపునిచ్చింది. ఈ పోరాటాలకు మద్దతివ్వాలని ప్రజాతంత్ర వాదులకు విజ్ఞప్తి చేసింది.

'చంపారన్' స్ఫూర్తితో ఉద్యమించాలి

- ఎఐఎడబ్ల్యుయు జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నాడు బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రామీణ పేదల, రైతాంగ సత్యాగ్రహ ఉద్యమాలు చంపారన్ ప్రాంతంలో ప్రజల్ని కథనరంగంలోకి తీసుకొచ్చాయని, ఆ స్ఫూర్తితో కార్పొరేట్లకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం బీహార్ రాష్ట్ర మహాసభ సందర్భంగా శనివారం పశ్చిమ చంపారన్ ప్రాంతమైన భేత్యలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని కబళించే చర్యలను అడ్డుకునేందుకు 1917లో పశ్చిమ చంపారన్ కేంద్రంగా గాంధీజీ సత్యాగ్రహాన్ని చేపట్టారని తెలిపారు. నాటి స్ఫూర్తితో నేడు గ్రామీణ ప్రాంతాల్లో పేదలు వ్యవసాయ రంగ రక్షణ కోసం ఉద్యమించాలని కోరారు. వ్యవసాయం అభివృద్ధి కావాలని, గ్రామీణ ప్రాంతాలు సస్యశ్యామలం కావాలని, పాడిపంటలతో పల్లెలు విలసిల్లాలని, తద్వారా గ్రామ స్వరాజ్యం స్థాపించబడాలని గాంధీజీ కలలు కన్నారని ఆయన గుర్తు చేశారు. అందుకు భిన్నంగా వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో కూరుకు పోయేలా చేసి, గ్రామీణ ప్రాంతాలను కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి మోడీ ప్రభుత్వం నెట్టిందని అన్నారు. నాటి గాంధీ పోరాటం బ్రిటిష్ వ్యతిరేకంగా జరిగితే నేడు కార్పొరేట్లకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. సభలో రాజ్యసభ సభ్యులు వి.శివదాసన్, వ్యవసాయ కార్మిక సంఘం బీహార్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దేవేంద్ర, బోలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగేళ్లలో 42మంది జర్నలిస్టుల హత్య

- పాకిస్తాన్‌లో దారుణాలపై సెనెట్‌కు తెలిపిన మంత్రి

ఇస్లామాబాద్ : గత నాలుగేళ్లలో పాకిస్తాన్‌లో 42మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ముర్తజా జావేద్ అబ్బాసి శుక్రవారం సెనెట్‌కు తెలియజేశారు. వీరిలో 15మంది జర్నలిస్టులు పంజాబ్, 11మంది సింధ్, 13మంది ఖైబర్ ఫక్తూన్‌ఖవా, ముగ్గురు బెలూచిస్తాన్‌లకు చెందినవారు. ఈ కేసుల్లో జర్నలిస్టులను కాల్చి చంపడం, లక్ష్యంగా చేసుకోవడం, తీవ్రవాదుల చేతిలో మరణించడం, ఆచూకీ తెలియకుండా పోవడం వంటివి వున్నాయి. పంజాబ్‌లో ఏడుగురు అనుమానితులను అరెస్టు చేయగా, వారిలో ఇద్దరు బెయిల్‌పై వున్నారు. ఐదుగురిపై విచారణ జరుగుతోంది, మరో ఎనిమిది మంది అనుమానితులు పారిపోయారని, ఒక నిందితుడిని కోర్టు విడుదల చేసిందని సమాచార మంత్రిత్వ శాఖ పేర్కొంది. సింధ్ ప్రావిన్స్‌లో నలుగురు అనుమానితులను అరెస్టు చేయగా, ఏడుగురు విచారణను ఎదుర్కొంటున్నారు. కెపి ప్రావిన్స్‌లో ఇద్దరిని వదిలిపెట్టగా, నలుగురు విచారణ ఎదుర్కొంటున్నారు. జమాత్ ఇస్లామీకి చెందిన ఎంపి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ఫెడరల్, ప్రావిన్షియల్ ప్రభుత్వాలు జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. మంత్రి అబ్బాసి స్పందిస్తూ, రెండు మాసాల్లోగా ఈ విషయంపై సమగ్ర నివేదిక రూపొందించి, సెనెట్‌కు అందజేయాల్సిందిగా హెూం, సమాచార మంత్రిత్వశాఖలను ఆదేశించారు.

ఐఎస్ఎఫ్ కార్యకర్తలపై లాఠీఛార్జి

కోల్‌కతా : టిఎంసి గూండాల దాడులను నిరసిస్తూ కోల్‌కతాలో ఆందోళన చేసిన ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ (ఐఎస్ఎఫ్) కార్యకర్తలపై పశ్చిమ బెంగాల్ పోలీసులు శనివారం లాఠీఛార్జికి పాల్పడ్డారు. బాష్పవాయుగోళాలను ప్రయోగించారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలో తమ కార్యకర్తలపై టిఎంసి గూండాల దాడులను నిరసిస్తూ ఐఎస్ఎఫ్ కార్యకర్తలు శనివారం ఆందోళనకు దిగారు. 500 మందికి పైగా కార్యకర్తలు సెంట్రల్ కోల్‌కతాలోని ఎస్ప్లనేడ్ ప్రాంతంలో ఆందోళన ప్రారంభించారు. ఆందోళన విరమించాలంటూ కార్యకర్తలపై లాఠీఛార్జి చేయడంతో పాటు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ఐఎస్ఎఫ్ ఎమ్మెల్యే నౌషాద్ సిద్ధిక్‌తో సహా 16 మంది కార్యకర్తలను అరెస్టు చేశారు. లాఠీఛార్జిలో పలువురు గాయాల పాలయ్యారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలో గత 24 గంటల నుంచి తమ కార్యాలయాలపై టిఎంసి గూండాలు దాడులు చేయడమే కాకుండా, దోపిడీలు చేస్తున్నారని ఐఎస్ఎఫ్ నేతలు విమర్శించారు.

అలైదా గువేరాకు ఘన సన్మానం

కోల్‌కతా : చేగువేరా కుమార్తె డాక్టర్ అలైదా గువేరా, చేగువేరా మనుమరాలు ప్రొఫెసర్ ఎస్తిఫినా గువేరాకు శనివారం ఘనంగా సన్మానించారు. హూగ్లీ ఉత్తర్‌పర, కోల్‌కతాలోని కాలేజ్ స్ట్రీట్‌ల్లో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా ర్యాలీ నిర్వహించారు. క్యూబాకు సంఘీభావంగా ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. సన్మాన కార్యక్రమంలో సిపిఎం, ఇతర వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

కోల్‌కతాలో భారీ ర్యాలీ

మీకోసం

పాత్రల వంపుల్లో శుభ్రం చేసేందుకు క్లీనింగ్ సోప్‌తో పాటు గోరువెచ్చని నీటిని ఉపయోగించాలి.

జీవన సౌరభం

విజయం సాధించిన వ్యక్తిగానే కాదు.. విలువలు తెలిసిన వ్యక్తిగానూ జీవించాలి.

JEEVANA

చిన్న చూపు తగదు

చిత్రకూటం అడవికి రాజు సింహం. 'అడవికి రాజును. నాకు ఎదురు ఎవరూ లేరు.' అని గర్వంతో విర్రవీగిపోయేది సింహం. మిగతా జంతువుల్ని చిన్న చూపు చూసేది. మంత్రి అయిన ఏనుగు.. సింహం గర్వాన్ని చూసి చాలా విచారిస్తూ ఉండేది.

'రాజు అంటే అందరితో కలిసి పోవాలి. పక్షుల, జంతువుల బాగోగులు పట్టించుకోవాలి. వాటిని రక్షించే బాధ్యత చూడాలి. అని నిత్యం సింహానికి గుర్తుచేస్తూ ఉండేది. కానీ, సింహం ఆ మాటలు పట్టించుకునేది కాదు. దాంతో అడవిలో ఉన్న జీవులు బాధపడేవి.

సంక్రాంతి పండగ దగ్గరపడింది.

అడవిలో జరిగే పోటీ ద్వారానైనా రాజుకి బుద్ధి చెప్పి, గర్వాన్ని పోగొట్టాలని ఏనుగు అనుకుంది. జింక దగ్గరికి వెళ్లి 'మిత్రమా! మన రాజు గారి సంగతి నీకు తెలిసిందే కదా! రేపు జరిగే పరుగు పందెం పోటీలో రాజు గారిని ఓడించాలి' అంది.

ఆ మాటలు వినగానే జింకకు 'నేనా...!' అని భయపడింది.

'అవును నువ్వే మిత్రమా! సింహం కన్నా వేగంగా పరుగెత్తే శక్తి నీలోనే ఉంది. భయపడకు మనకోసం నువ్వు ఈ సాహసం చేయక తప్పదు. మేమంతా ఉన్నాం.' అన్నది ఏనుగు.

సంక్రాంతి రానే వచ్చింది. 'పరుగు పందెంలో నాతో పోటీపడి గెలిచేవారు ఎవరైనా ఉన్నారా?' అని సింహం గర్జిస్తూ అన్నది. జింక ధైర్యం చేసి 'నేను ఉన్నాను రాజా' అని ముందుకు వచ్చింది. 'మహారాజా మీరు ఓడిపోతే మా డిమాండ్లు తీర్చాలి' అన్నది.

'ముందు గెలువు. తర్వాత ఆలోచిస్తాను' గర్వంగా మాట్లాడింది సింహం. పరుగు పందెం మొదలైంది. జింక వేగంగా పరుగెత్తి లక్ష్యాన్ని ముందుగా చేరుకున్నది. గర్వభంగంతో సింహం తలదించుకుంది. పొగరుతో ఇన్ని రోజులు చిన్నచూపు చూసిన జీవులను క్షమించమని కోరింది. ఆ రోజు నుంచి అడవిలోని జంతువుల బాగోగులు చూస్తూ అందరితో కలివిడిగా ఉంటూ పరిపాలన చేసింది సింహం.

- ముక్కాముల జానకీరామ్
63053 93291

నేను గీసిన బొమ్మ

- జె. రుచిత,
8వ తరగతి,
రాయిలాపూర్,
మెదక్ జిల్లా.



లెక్క తేల్చండి

చిన్నారులూ... ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని నెంబర్లు గా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా మీరు జవాబు రాబట్టండి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కాగితంతో అద్భుత కళాఖండాలు..

మన కంటికి సాధారణంగా కనిపించే కాగితం కొంతమంది సృజనకారులకు అద్భుత కళాఖండంగా కనిపిస్తుంది. అలా కాగితాలతో రకరకాల ఆకృతులు తయారుచేసే వారు చాలామందే ఉంటారు. వారిలో ఒకరే మేడా రజని. అయితే ఆమె తన కళకు సృజనను జోడించారు. ఎంతో ఓర్పు, శ్రద్ధతో ఆమె తయారు చేసిన 'పేపర్ క్విల్లింగ్' కళాఖండాలు చాలా ప్రత్యేకం. బాల్యం నుండి అబ్బిన అభిరుచికి మరింత మెరుగులద్ది ఎన్నో అద్భుత కళాఖండాలు సృష్టిస్తున్న ఆమె విజయవాడ అయ్యప్పనగర్‌లో నివాసముంటున్నారు. పదో తరగతికే చదువుకు స్వస్తి చెప్పినా ఎంతోమంది మహిళలకు, విద్యార్థులకు తన కళలో శిక్షణ ఇచ్చారు. ఇప్పుడు మరొక అడుగు ముందుకు వేసి రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల టీచర్లకు కూడా ఆర్ట్ పాఠాలు చెప్పే స్థాయికి ఎదిగారు.

మేడా రజని స్వస్థలం మచిలీపట్నం గిలకలదిండి గ్రామం. తండ్రి మత్స్యకారుడు. తల్లి గృహిణి. ఐదుగురు సంతానంలో ఆఖరిబిడ్డ, ముగ్గురు ఆడపిల్లల్లో ఒకరు రజని. చదువులో ఎప్పుడూ చురుకుగా ఉండే ఆమెకు చిత్తు కాగితాలతో కళాఖండాలు చేయడం చిన్నప్పటి నుంచి అమితమైన ఆసక్తి. పువ్వులు, జంతువులు, రకరకాల ప్రతిమలు ఎంతో అందంగా తీర్చిదిద్దుతూ టీచర్లు, బంధువుల ప్రశంసలు పొందేవారు.

ఆ ఊళ్లో పదో తరగతి అవ్వగానే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేసేవారు. రజనికి కూడా అలాగే పెళ్లి చేశారు. 16వ ఏట మేడా సతీష్‌ను వివాహం చేసుకుని విజయవాడకు వచ్చింది. ఆమెలో దాగున్న కళను భర్త సతీష్ గుర్తించి, ఎంతో ప్రోత్సహించారు. 'నేను ఈ స్థాయికి వచ్చానంటే ఆయన మద్దతు ఎంతో ఉంది. ఫ్యాబ్రికేటర్‌గా పనిచేసే ఆయనకు బొమ్మలు గీయడం అంటే చాలా ఇష్టం. నా పెళ్లయ్యేసరికి మా ఇంటి గోడలనిండా ఆయన వేసిన ఎన్నో చిత్రపటాలుండేవి. ఆ ఆసక్తితోనే నన్నూ ప్రోత్సహించారు. నా కళకు మరింత సృజన అద్ది ముందుకు నడిపించారు. కత్తిరించిన కాగితాలను రోల్స్ మాదిరి చుట్టి పేపర్ క్విల్లింగ్ కళాకృతులు



తయారు చేయడానికి చాలా చిన్న చిన్న ఉపకరణాలు కావాలి. అయితే గతంలో అలాంటి ఆకృతులు తయారుచేసిన వారు లేకపోవడం వల్ల ఆ పనిముట్లు షాపుల్లో ఉండేవికావు. దీంతో సతీష్ వాటిని స్వయంగా తయరుచేసి ఇచ్చేవారు' అంటూ భర్త ఇచ్చిన ప్రోత్సాహం గురించి చెబుతున్నప్పుడు ఆమె మాటల్లో ఎంతో సంతోషం ధ్వనించింది.

ఆర్ట్ టీచర్‌గా..

మొదట్లో ఇంట్లో వాళ్లకు, బంధువులకు బహుమతుల రూపంలో 'పేపర్ క్విల్లింగ్స్' కళాకృతులు ఇచ్చేవారు. 'ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న స్వయంసంవృద్ధి కార్యక్రమాలకు హాజరైన మా ఆడపడుచు కోర్సు పూర్తయిన తరువాత ఆ డైరెక్టరుకు ఏదైనా బహుమతి చేసివ్వాలని నన్ను అడిగింది. నేనొక కళారూపం చేసి ఇచ్చాను. అది చూసిన డైరెక్టర్ అప్పటికప్పుడు నన్ను పిలిపించి నా కళను మెచ్చుకున్నారు. ఆ తరువాత ఆ సంస్థ తరపున ఎక్కడ, ఏ కార్యక్రమం చేసినా 'పేపర్ క్విల్లింగ్' శిక్షణా తరగతులు నిర్వహిస్తూ నన్ను టీచర్‌గా నియమించారు. అలా

ఎంతోమంది విద్యార్థులకు, మహిళలకు తర్ఫీదునిచ్చాను. ఆ తరువాత స్వయంగా 'సింధు డిజైన్స్' పేరుతో ఓ కుటీర పరిశ్రమ స్థాపించాను. పేపర్ బ్యాగులు, కాగితపు పూలతో చేసిన ఫ్లవర్‌వాజ్‌లు, బొకేలు, పూల జడలు చేస్తూనే పేపర్‌క్విల్లింగ్ ఆర్ట్‌ను ఫ్రేముల రూపంలో విక్రయిస్తున్నాం. మైనంతో కొవ్వొత్తులు కూడా తయారుచేయిస్తున్నాను. ఎంతోమంది మహిళలకు ఉపాధినిస్తూ నేను కూడా ఆదాయం పొందుతున్నాను. పెద్ద పెద్ద ఆర్డర్లు వచ్చిన ప్రతిసారీ మేమంతా కలసిపనిచేస్తున్నాం.

భర్తతో రజనీ

మరోమెట్టు ఎక్కించిన 'స్ఫూర్తి'..

బంధువుల షాపులో నేను తయారుచేసిన పేపర్ క్విల్లింగ్ ఆర్ట్‌ను చూసిన 'స్ఫూర్తి క్రియేషన్స్' ఆర్ట్ స్కూల్ వారు నా కళను మరింత విస్తృతపరిచేందుకు దోహదపడ్డారు. 2013 నుండి 2021 వరకు ఆ సంస్థలో క్రియేటివ్ టీచర్‌గా ఎంతోమంది పిల్లలకు పేపర్ క్విల్లింగ్‌లో మెళకువలు నేర్పాను' అంటున్న రజని విజయవాడ, హైద్రాబాద్, చెన్నై, మధురై నగరాల్లో ఎన్నో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వర్క్స్ ప్రదర్శనలు ఇచ్చారు. నాబార్డు, మెప్మా, హ్యాండిక్రాఫ్ట్, విఎంసి ప్రోత్సాహంతో ప్రత్యేక స్టాల్స్ నిర్వహించారు. 2021లో కాత్రేనికోనకి చెందిన క్రియేటివ్ హార్ట్స్-ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అకాడెమీ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఆమె పంపిన పేపర్ క్విల్లింగ్‌కి అత్యుత్తమ పురస్కారమైన 'గోల్డెన్ బ్రష్ అవార్డు' లభించింది. ఇంకా విజయవాడ ఆర్ట్ సొసైటీ సభ్యురాలిగా సంస్థ నిర్వహించే ప్రదర్శనల్లో పాల్గొంటూ అనేక ప్రశంసా పత్రాలను పొందారు.

చదువు కొనసాగిస్తూ.. బోధిస్తూ..

దూరవిద్య ద్వారా ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ అభ్యసిస్తున్న రజనీ నేషనల్ అకాడెమీ ద్వారా 'ఆర్ఎస్ఇటిఐ' సర్టిఫై అయ్యి ప్రత్యేక శిక్షణా తరగతులు తీసుకుంటున్నారు. ఏలూరు, గుంటూరు, మచిలీపట్నం, తిరుపతి, అనకాపల్లి, రాజమండ్రి నగరాల్లో నిర్వహించే కార్యక్రమాలకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఏడాది నుండి ప్రముఖ మల్టీ మీడియా అండ్ ఎలక్ట్రానిక్ పబ్లిషర్స్ 'ఆస్టాజెన్' సంస్థలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్‌గా నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులకు వీడియో పాఠాలను రూపొందించి ఆయా తరగతులు టీచర్లకు మార్గనిర్దేశకాలు ఇస్తున్నారు. ఓ సాధారణ గృహిణిలో దాగున్న కళను గుర్తించి ప్రోత్సహిస్తే ఎన్ని అద్భుతాలు సృష్టిస్తారో అనడానికి రజనీ జీవితం గొప్ప నిదర్శనం.

- జ్యోతిర్మయి

టాప్ వన్‌లో ఎన్‌టిఆర్



అమెరికా వార్తా సంస్థ ఎన్‌టిఆర్‌కు టాప్-10లో బెస్ట్ యాక్టర్స్ ప్రిడిక్షన్ లిస్ట్‌లో అగ్రస్థానాన్ని ఇచ్చింది. యూఎస్‌ఎ టుడే అనే న్యూస్ డైలీ ప్రకటించిన తాజా జాబితాలో ఎన్టీఆర్‌కు అగ్రస్థానం దక్కడం విశేషం. 'ఈ జాబితాను పరిగణించండి' అంటూ అకాడమీ ఓటర్లకు సూచించింది యూఎస్‌ఎ టుడే. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాని యాక్షన్-ప్యాక్డ్ మ్యూజికల్ అడ్వెంచర్‌గా పేర్కొన్న యూఎస్‌ఎ టుడే.. ఈ సినిమాను ఇద్దరు ఇండియన్ మెగాస్టార్స్ ఆడియన్స్-ఫ్రెండ్లీ పవర్‌హౌస్‌గా మార్చారని కొనియాడింది.

ఈ సినిమాలో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ స్నేహితులుగా నటించారని.. ఇద్దరూ అద్భుతంగా ఫైట్లు, డాన్సులు చేశారని.. అయితే, ఇద్దరిలో ఒక్కరిని మాత్రమే తీసుకోవాలి కాబట్టి క్రూర జంతువులకు నాయకత్వం వహించడమే కాకుండా మోటార్ సైకిల్‌ను అవలీలగా ఎత్తికుదేసిన ఎన్టీఆర్‌ను తాము నామినేట్ చేస్తున్నట్టు పేర్కొంది. ఇటీవల అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ మీడియా సంస్థ 'వెరైటీ' టాప్-10 బెస్ట్ యాక్టర్స్ జాబితాలో ఎన్టీఆర్‌కు 10వ స్థానం ఇచ్చిన సంగతి తెలిసిందే.

యుఎస్‌ఎ టుడే టాప్-10 బెస్ట్ యాక్టర్స్ జాబితా

1. ఎన్.టి.రామారావు జూనియర్ (ఆర్‌ఆర్‌ఆర్)
2. టామ్ క్రూజ్ (టాప్ గన్ : మావెరిక్)
3. పాల్ డానో (ద బ్యాట్‌మేన్)
4. మియా గోత్ (పెర్ల్)
5. నైనా హాస్ (టార్)
6. జియో క్రావిట్జ్ (కిమి)
7. లాషనా లించ్ (ద ఉమెన్ కింగ్, మటిల్డా ద మ్యూజికల్)
8. పాల్ మెస్కల్ (ఆఫ్టర్‌సన్)
9. కకే పామర్ (నోప్)
10. జెరెమీ పోప్ (ద ఇన్‌స్పెక్షన్)

కాంతార సీక్వెల్ కాదు..

'కాంతార'కు పార్ట్-2 రానున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ వ్యవస్థాపకుడు విజయ్ స్పష్టం చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. 'కాంతార' కొనసాగింపుపై స్పందించారు. 'కాంతార-2'కు ప్రణాళికలు సిద్ధం చేశాం. రిషబ్‌శెట్టి ఇప్పటికే సినిమాకు సంబంధించిన పనులు మొదలుపెట్టారు. కర్ణాటకలోని పలు తీర ప్రాంతాల్లో పర్యటిస్తూ కథకు సంబంధించి రీసెర్చ్ చేస్తున్నారు. జూన్‌లో షూట్ మొదలయ్యే అవకాశం ఉంది. సినిమాలోని కొన్ని సీన్స్ వర్షాకాలం నేపథ్యంలో ఉండనున్నాయి. అందుకే ఆ నెల నుంచి చిత్రీకరణ మొదలు పెట్టాలనుకుంటున్నాం. పాన్ ఇండియా స్థాయిలో వచ్చే ఏడాది వేసవి కానుకగా ఏప్రిల్ లేదా మేలో దీన్ని విడుదల చేయనున్నాం. అయితే ఇది 'కాంతార'కు సీక్వెల్ కాదు ప్రీక్వెల్' అని వివరించారు.

తిరుపతికి 'భారతీయుడు -2'

కమల్‌హాసన్, శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న 'భారతీయుడు 2' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాజల్ అగర్వాల్, రకుల్‌ప్రీత్ సింగ్ కథానాయికలుగా నటిస్తున్నారు. సిద్ధార్థ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలోని కీలక సన్నివేశాలను ఈ రోజు నుండి తిరుపతి పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించనున్నారు. ఈ చిత్ర చిత్రీకరణ తుది దశకు చేరుకుందని సమాచారం. అనిరుధ్ రవిచంద్రన్ ఈ చిత్రానికి స్వరాలు సమకూర్చుతున్నారు. .

'అమిగోస్' ఫస్ట్ సింగిల్

కళ్యాణ్‌రామ్ త్రిపాత్రాభినయం చేస్తున్న సినిమా 'అమిగోస్'. 'బింబిసార' తర్వాత కళ్యాణ్‌రామ్ చేసే ఈ సినిమాపై ప్రేక్షకులు అంచనాలు పెంచుకున్నారు. దానికి తోడుగా ఇటీవలే రిలీజైన టీజర్ అంచనాలను రెట్టింపు చేసింది. రాజేంద్ర రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతూ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. చిత్రం ఫిబ్రవరి 17న ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో మేకర్స్ వరుస అప్‌డేట్‌లు ప్రకటిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'యెక యెక' అంటూ సాగే ఈ పాట అభిమానులను ఆకట్టుకుంటుంది. ఒకేలా ఉన్న ముగ్గురు వ్యక్తుల మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ పాటలో తెలియజేశారు. జిబ్రాన్ సంగీతం అందించిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా.. అనురాగ్ కులకర్ణి ఆలపించాడు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో మలయాళ బ్యూటీ అశికా రంగనాథ్ నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ మూడు విభిన్న స్వభావాలు కలిగిన పాత్రల్లో నటించాడు.

టీమిండియా అవలీలగా..

- న్యూజిలాండ్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపు
- సిరీస్ 2-0తో కైవసం

రాయ్‌పూర్: షాహిద్ వీర్ నారాయణ్‌సింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో శనివారం జరిగిన రెండో వన్డేలో టీమిండియా 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 109 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 20.1 ఓవర్లలో 2వికెట్లు కోల్పోయి ఛేదించింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు 15పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. పేసర్లు షమీ, సిరాజ్‌కు తోడు ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్ వికెట్లు తీయడంతో ఆ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. న్యూజిలాండ్‌ను షమీ తొలి ఓవర్‌లోనే దెబ్బకొట్టాడు. ఐదో బంతికి ఫిన్ అలెన్(0ను బౌల్డ్ చేశాడు. ఓపెనర్ కాన్వే(7), డారెల్ మిచెల్ (1), నికోలస్(2), ఫిన్ అలెన్(0) విఫలమయ్యారు. ఒకదశలో ఆ జట్టు 50 పరుగుల లోపే ఆలౌట్ అవుతుందనిపించింది. 11 ఓవర్లకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిని కివీస్ బ్రేస్‌వెల్, ఫిలిప్స్ ఆదుకున్నారు. వీళ్లిద్దరూ ఆరో వికెట్‌కు 41పరుగలు సాధించారు. ఫిలిప్స్, శాంటర్న్(27)తో కలిసి 47 రన్స్ జోడించాడు. చివర్లో వాషింగ్టన్ సుందర్ వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసి కివీస్‌ను దెబ్బకొట్టాడు. ఫెర్గూసన్ (1), గ్లెన్ ఫిలిప్స్(36)ను ఔట్ చేశాడు. దాంతో కివీస్ 108పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో షమీకి మూడు, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు, సిరాజ్, కుల్దీప్ తలా ఒక వికెట్ తీశారు.

స్వల్ప లక్ష్య ఛేదనలో ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ భారత్‌కు శుభారంభం ఇచ్చారు. ఓపెనర్ రోహిత్ శర్మ(51) అర్ధసెంచరీకి తోడు శుభ్‌మన్ గిల్(40నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించాడు. అర్థ సెంచరీతో చెలరేగిన రోహిత్, కివీస్ మీద ఒత్తిడి పెంచాడు 7 ఫోర్లు, 2 సిక్సర్లతో రాణించాడు. రోహిత్-గిల్ కలిసి తొలి వికెట్‌కు 72పరుగులు జతచేశారు. షిప్లే బౌలింగ్‌లో రోహిత్ శర్మ ఎల్బీగా వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన కోహ్లి రెండు ఫోర్లు కొట్టి బంతిని డిఫెండ్ చేయబోయి సాంట్నర్ బౌలింగ్‌లో స్టంపౌట్ కావడంతో భారత్ రెండో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత గిల్, ఇషాన్ కిషాన్ మరో వికెట్ పడకుండా ఆడి జట్టును గెలిపించారు. మూడు వికెట్లు తీసి కివీస్ కట్టడిచేసిన మహమ్మద్ షమీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. దీంతో భారత్ మూడు వన్డేల సిరీస్‌ను 2-0తో సొంతం చేసింది. అలాగే టీమిండియా స్వదేశంలో వరుసగా ఏడో సిరీస్ గెలిచింది. నామమాత్రమైన మూడో వన్డే జనవరి 24న ఇండోర్‌లో జరగనుంది.

స్కోర్‌బోర్డు..

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: అలెన్ (బి)షమీ 0, కాన్వే (సి అండ్ బి)హార్దిక్ 7, నికోల్స్ (సి)శుభ్‌మన్ (బి)సిరాజ్ 2, మిచెల్ (సి అండ్ బి) షమీ 1, లాథమ్ (సి)శుభ్‌మన్ (బి)శార్దూల్ 1, ఫిలిప్స్ (సి)సూర్యకుమార్ (బి)సుందర్ 36, బ్రాస్‌వెల్ (సి)ఇషాన్ (బి)షమీ 22, సాంట్నర్ (బి)హార్దిక్ 27, షిప్లే (నాటౌట్) 2, ఫెర్గుసన్ (సి)సూర్యకుమార్ (బి)సుందర్ 1, టిక్నెర్ (ఎల్‌బి)కుల్దీప్ 2, అదనం 7. (34.3ఓవర్లలో ఆలౌట్) 108పరుగులు. **వికెట్ల పతనం:** 1/0, 2/8, 3/9, 4/15, 5/15, 6/56, 7/103, 8/103, 9/105, 10/108 **బౌలింగ్:** షమీ 6-1-18-3, సిరాజ్ 6-1-10-1, శార్దూల్ 6-1-26-1, హార్దిక్ 6-3-16-2, కుల్దీప్ 7.3-0-29-1, సుందర్ 3-1-7-2.

ఇండియా ఇన్నింగ్స్: రోహిత్ (ఎల్‌బి) షిప్లే 51, శుభ్‌మన్ (నాటౌట్) 40, కోహ్లి (స్టంప్)లాథమ్ (బి)సాంట్నర్ 11, ఇషాన్ (నాటౌట్) 8, అదనం 1. (20.1ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి) 111పరుగులు. **వికెట్ల పతనం:** 1/72, 2/98 **బౌలింగ్:** ఫెర్గుసన్ 5-0-21-0, షిప్లే 5-0-29-1, టిక్నెర్ 4-0-19-0, సాంట్నర్ 4.1-0-20-1, బ్రాస్‌వెల్ 2-0-13-0

ప్రి క్వార్టర్స్‌కు జకోవిచ్

ఆండీ ముర్రే ఔట్.. ఆస్ట్రేలియన్ ఓపెన్



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ పురుషుల సింగిల్స్ ప్రి క్వార్టర్స్‌కు చేరాడు. శనివారం జరిగిన మూడోరౌండ్ పోటీలో 4వ సీడ్, సెర్బియాకు చెందిన జకోవిచ్ 7-6(9-7), 6-3, 6-4తో 27వ సీడ్ డిమిట్రోవ్(బల్గేరియా)పై గెలిచాడు. ప్రి క్వార్టర్స్‌లో జకోవిచ్ 22వ సీడ్ డి-మినర్(ఆస్ట్రేలియా)తో తల పడనున్నాడు. మరో పోటీలో 24వ సీడ్ బిటిస్టా అగట్(స్పెయిన్) 6-1, 6-7(7-9), 6-3, 6-4తో ఆండీ ముర్రేను ఓడించాడు. రెండో రౌండ్‌లో ఐదుసెట్ల హోరాహోరీ పోరులో కొక్కినస్ (ఆస్ట్రేలియా)పై నెగ్గి మూడోరౌండ్ చేరిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ 5గంటల 14నిమిషాలసేపు సాగి ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ చరిత్రలోనే అత్యధిక సమయం సాగిన రెండో మ్యాచ్‌గా నిలిచింది. 5వ సీడ్ రుబ్లేవ్(రష్యా) 6-4, 6-2, 6-3తో ఇవాన్స్(బ్రిటన్)పై, 9వ సీడ్ రూనే (డెన్మార్క్) 6-4, 6-2, 7-6 (7-5)తో హాంబర్ట్(ఫ్రాన్స్)పై గెలిచి ప్రి క్వార్టర్స్‌కు చేరారు.

సబలెంక, జంగ్ సునాయాసంగా..

మహిళల సింగిల్స్‌లో 5వ సీడ్ సబలెంక(రష్యా), 23వ సీడ్ జంగ్ (చైనా) సునాయాసంగా ప్రి క్వార్టర్స్‌కు చేరారు. మూడోరౌండ్ పోటీలో సబలెంక 6-2, 6-3తో 26వ సీడ్ మెర్టెన్స్(జర్మనీ)పై, జంగ్ 6-3, 6-2తో వోల్నెట్స్(అమెరికా)పై గెలిచారు. ఇతర పోటీల్లో 12వ సీడ్ బెన్సిక్(స్విట్జర్లాండ్) 6-2, 7-5తో గియోర్గి(ఇటలీ)పై గెలుపొందగా.. 19వ సీడ్ అలెగ్జాండ్రోవా 3-6, 4-6తో అన్‌సీడెడ్ లిన్నెట్టె(పోలండ్) చేతిలో ఓటమిపాలైంది.

సానియా-బొప్పన్న జోడీ శుభారంభం

మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత జోడీ శుభారంభం చేసింది. సానియా మీర్జా-రోహన్ బొప్పన్న జోడీ 7-5, 6-3తో ఆస్ట్రేలియాకు చెందిన ఫోర్లిస్-సవిల్లిపై గెలిచారు.

కేంద్ర క్రీడామంత్రి హామీతో ఆందోళనను విరమించిన రెజ్లర్లు..

న్యూఢిల్లీ: కేంద్ర క్రీడామంత్రి అనురాగ్ ఠాకూర్ నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రెజ్లర్లు తమ ఆందోళనను విరమిస్తున్నట్లు ప్రకటించారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ విచారణకు సహకరిస్తానని తెలిపారని, అప్పటివరకు సమాఖ్యకు దూరంగా ఉంటానని తెలిపారని మంత్రి తెలపడంతో రెజ్లర్లు తమ నిరసనను విరమించారు. మేరీకోమ్ అధ్యక్షతన ఏడుగురు సభ్యులతో భారత ఒలింపిక్ సంఘం(ఐఓఏ) ఓ విచారణ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ రెజ్లర్లు, లైంగిక వేధింపులకు గురైన మహిళ రెజ్లర్లతో పాటు డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడ్ని విచారించనుంది. ఈ విచారణ మొత్తం మేటి బాక్సర్ మేరీ కోమ్ నేతృత్వంలో సాగనుంది. ఆ ప్యానెల్‌లో డోలా బెనర్జీ, అలకనంద అశోక్, యోగేశ్వర్ దత్, సహదేవ్ యాదవ్‌లు సభ్యులుగా ఉన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68